RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

19.04.2024 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:19 | సంచిక:272

# పబ్లిక్ ను మభ్యపెట్టిండ్రు.. ప్రజలు బొంద పెట్టిండ్రు

బీఆర్ఎస్ సర్కారు వోస్తే.,జాగ మిగిలేది కాదు..

...... టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి

....లిమాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు







సంగారెడ్డి ఏప్రిల్ 18 ప్రజ బలం ప్రతినిది: లిపటాన్ చెరు లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం పాల్గొన్న పిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధుముదిరాజ్, పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్,

బీఆర్ఎస్ సర్కారు ప్రజలను మభ్యపెట్టింద్రు కనుకనే... వారిని అసెంబ్లీ ఎన్నికలలో బొంద పెట్టినారని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఇదిగో డబుల్ బెడ్ రూమ్... అదిగో డబుల్ బెడ్ రూమ్ అంటూ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మైనంపల్లి హనుమంతరావు గత సర్కారు పాలనను కడిగి పారేశారు. పటాన్ చెరులో కాంగ్రెస్ పార్టీకి పటిష్టమైన కార్యకర్తలు ఉండడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బీసీలంతా ఏకమై ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీ సత్తా చూపించాలని మైనంపల్లి హనుమంతరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

లినీలం మధు ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గా రెడ్డి

బడుగు బలహీన వర్గాల బిడ్డ నీలం మధుని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం మనఅందరిపైనా ఉంది అని ఈ ప్రాంతంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి అందరికీ తెలుసు అని ఆయన అభిప్రాయపడ్డారు

కాంగ్రెస్ తోనే పేదలకు సంక్షేమం:



ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. అందరి దీవెనలతో ఇందిరమ్మ పోటీ చేసినటువంటి మెదక్ స్థానం నుంచి పోటీచేసె అవకాశం వచ్చిన తనకు ఈ ఎంపీ ఎన్నికలలో గెలిపిస్తే ప్రజా సేవ చేసి, రుణం తీర్చుకుంటానని అన్నారు.

మాట కు కట్టుబడి ఉండేది కాంగ్రెస్ పార్టీ...

పటాన్చెరు ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్

ప్రజలకు మాట ఇస్తే కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ అని పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గత సర్కారు హాయంలో ఉన్న ఎమ్మెల్యేలలో పటాన్చెరు ఎమ్మెల్యే ప్రధాన అవినీతిపరుడని ఆరోపించారు. ఏకంగా 300 కోట్ల రూపాయలను సర్కారు కు గండి కొట్టాడని విమర్శించారు. ప్రతి గ్రామంలో ఆయనఅవినీతికి పాల్పడ్డాడని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో నైతే ఎలాగైతే పనిచేశారో? ఈ పార్లమెంట్ ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో పీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, పార్లమెంట్ నియోజికవర్గ ఇంచార్జ్ శ్యామ్ గౌడ్, పీసీసీ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, %×చీుఖజ% జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, మైనార్టీ, ఎస్సీ బీసీ, మండల కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్, మున్సిపాలిటీ, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి 9 నామినేషన్లు

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 18:మేడ్చల్ మల్కాజిగిరి,- 7 పార్లమెంట్ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ లో భాగంగా గురువారం జిల్లాలో (8 )మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ స్థానానికి 1. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ నామినేషన్, 2. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈటల జమున నామినేషన్, 3. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పాలది పవన్ కుమార్ నామినేషన్ 4. ఇండిపెండెంట్ అభ్యర్థిగా బేగరి లోకేష్ నామినేషన్ 5. అలయెన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడే సత్యం 6. ఇండిపెంట్ అభ్యర్థిగా చిలకా చంద్రశేఖర్ నామినేషన్, 7. ఇండిపెండెంట్ అభ్యర్థిగా మలోటు శంకర్ నామినేషన్, 8. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పెసరికాయల పరీక్షిత్తు రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, వెరసి మొత్తం 9 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

## మంత్రి పొన్నంకు ఆత్మీయ సన్మానం.



కరీంనగర్ బార్ అసోసియేషన్ సభ్యులు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు గురువారం కోర్టు ఆవరణలోని మీడియేషన్ సెంటర్లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీవీ రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నికి

ముఖ్య అతిథిగా హాజరై మంత్రి పొన్నం మాట్లాడుతూ న్యాయవాదులకు ఇండ్ల స్థలాలు/కాలనీ, రెండు లక్షల ఇన్సూరెన్స్ నుండి ఐదు లక్షలు, జూనియర్ న్యాయవాదులకు స్టైపండ్ , అదేవిధంగా నగరంలో ఐదు ఎకరాల భూమి విషయాల గురించి బార్ అసోసియేషన్ ఇచ్చిన వినతి పత్రం పరిశీలిస్తానని తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గం మంత్రి పొన్నం కు పూల మొక్క, శాలువా, చిత్ర పటాన్ని ఇచ్చి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ లీగల్ సెల్ తరపున, పలువురు సీనియర్ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, మహిళ న్యాయవాదులు, న్యాయవాద గుమాస్తాలు, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరేపెల్లి మోహన్ తోపాటు పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు అదిక సంఖ్య లో పాల్గొన్నారు.

## రైతు సమస్యలే అజెండగా ప్రజల్లోకి : ఎంపీ నామ

### హైదరాబాద్ లో కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజాబలం) బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్లో పార్టీ నేతలతో కీలక సమీక్ష నిర్వహించారు. ఎంపీ అభ్యర్థులతో పాటు పార్టీ శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, జడ్పీచైర్మన్లు, పార్టీ కార్యవర్గ సభ్యులు, ముఖ్యనేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా అభ్యర్థులతో పాటు ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కు కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఎన్నికల్లో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై నేతలకు, అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా బస్సు యాత్ర రూట్మ్యాప్పైన, పార్లమెంట్ ఎన్నికల ప్రచార సరళిపై , వారితో విస్తృతంగా చర్చించారు.సరికొత్త పందా లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు నామ తెలిపారు. రైతు సమస్యలు అజెండాగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ఉదయం పూట పొలం బాట



పట్టి ఎండిన పంట పొలాలను పరిశీలించిన తర్వాత రోడ్డు షోలు నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు. పలు చోట్ల భారీ బహిరంగ సభలకుకూడా ప్లాన్ చేసినట్లు నామ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఖర్చు కోసం అభ్యర్థులకు నియమావళి ప్రకారం రూ.95 లక్షల చెక్కులను అందజేశారు ఈ సమావేశంలో పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,ఖమ్మం జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు,జిల్లాకు చెందిన మాజీ శాసన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాబలం

## 19.04.2024 శుక్రవారం


## వికసిత్ భారత్ అంటే ఇదేనేమో!

భారతదేశం బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థను దాటేసి ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందనీ, త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్లకు చేరుకొని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటుందనీ, దేశంలో కుల రాజకీయాలు చేయొద్దని, మన దేశంలో ఉన్నది రెండే రెండు వర్గాలని ఒకటి పేదలు రెండవ వారు పేదలను ఉద్ధరించే వారని పదే పదే చెబుతున్నారు. అయితే దేశంలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి. సమాజం కులాల పరంగా, మతాల పరంగా విడిపోయి దేశంలో 28 కోట్ల మంది ప్రజలు అర్ధాకలితోనూ, 21 కోట్ల మంది అనారోగ్యాలతోనూ, కోట్లాదిమంది నిరుద్యోగంతోనో ఉన్నారని అనేక ఆర్థిక నివేదికలు తెలియజేస్తున్నాయి.

మన ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం మహిళలు 80 శాతం మందికి రక్తహీనత, 30 శాతం మంది అవిద్యతో, 80 శాతం మంది స్త్రీలు ఎటువంటి నైపుణ్యాలు లేక అతి తక్కువ వేతనాలతో దేశంలో ఉన్నారు. ఇటీవలే అంతర్జాతీయ శ్రామిక సంస్థ నివేదిక ప్రకారం మన దేశంలో యువత 83 శాతం మంది ఎటువంటి ఉపాధి అవకాశాలు లేకుండా ఉన్నారు. దీన్ని బట్టి చూస్తే దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో బోధపడుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులు ఈ సదుపాయాలు ఎందుకు కల్పించలేక వాటిపై పెట్టుబడులు పెట్టలేకపోతున్నారో, తాము అధికారంలోకి వచ్చేందుకు ఉచిత పథకాలపై ఖర్చు చేస్తూ ప్రజలను ప్రలోభ పెడుతున్నారో తీసుకోవాల్సిన పరిస్థితి ఆసన్నమైనది. దేశంలో బ్రతుకుతెరువు లేక మన దేశ పౌరులు ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల మంది విదేశీ పౌరసత్వాన్ని తీసుకున్నారు. వీరందరూ ఉపాధి అవకాశాలు ఈ దేశంలో లేనందువలన వలస బాట పట్టిన వారే. ఈ వలస బాటలో మన దేశ కోటీశ్వరులు కూడా ఉన్నారు. 2013 -22 మధ్యకాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోయారు.

మనదేశంలో నూతన ఆర్థిక సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరిస్తున్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ వలన మన ఆర్థిక వ్యవస్థ స్వేచ్ఛా వాణిజ్య పోటీ మార్కెట్ నుంచి గుత్త పెట్టుబడిగా తర్వాత నేటి కార్పొరేటీకరణ వరకు ప్రభుత్వ మద్దతుతోనే కొనసాగుతూ పెట్టుబడిదారీ వ్యవస్థగా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తూ ఉన్నది. ప్రపంచీకరణ తొలి రోజుల్లో (1991) భారత్‌లో పదిమంది కూడా లేని బిలినియర్ల సంఖ్య తాజా లెక్కల ప్రకారం 200కు చేరింది. ప్రభుత్వమంటే పెట్టుబడిదారీ వ్యవహారాలను చక్కబెట్టే యంత్రంగా మిగిలిపోవడం వల్లే నేడు దేశంలో పేదరికం, నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నాయి. వెనుకబడిన కులాలు ఈ అభివృద్ధిలో పాలు పంచుకో లేనందువలన పేదరికం, నిరుద్యోగం ప్రబలమైపోతున్నది. నేడు దేశంలో ఆదాయ అసమానతలు బ్రిటిష్ వలస పాలనలో కన్నా ఎక్కువగా ఉన్నాయని అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు తెలియజేస్తున్నాయి.

దేశంలో పెరుగుతున్న జీడీపీ ఎవరి జేబుల్లోకి పోతున్నది. 2022 లో 22.6% జాతీయ ఆదాయం ఉన్నత ఆదాయ వర్గాల ఒకే ఒక్క శాతం దగ్గర ఉన్నది. 1951లో ఈ ఒక్క శాతం జనాభా దగ్గర ఉన్నది 11.5% మాత్రమే. 1980 నాటికి 6 శాతానికి తగ్గిపోయినది. ఇలా ఆదాయాలని లబ్ధి పొందిన వారెవరు. అదే విధంగా ఉన్నత ఆదాయ వర్గం 10 శాతం జనాభా చేతిలో 1951లో 36.7 శాతం కాగా 2022 నాటికి 57.7% పెరిగిపోయినది. ఇలా ఆదాయాలని దక్కించుకున్న వారు ఎవరు? ఉన్నత కులాలవారా? దీనికి భిన్నంగా 2022 లో 50 శాతం జనాభా చేతిలో జాతీయ ఆదాయం కేవలం 15 శాతం మాత్రమే ఉంది. అయితే 1951లో ఈ 50 శాతం జనాభా వాటా 20.6 గా ఉన్నది. ఇలా పేదలు నిరుపేదలుగా మారడం, మిలియనీర్లు బిలియనీర్లుగా మారడం మన దేశంలోనే జరుగుతున్నది. 2019లో మన ప్రధానమంత్రి మోడీ ప్రకారం దేశంలో రెండే రెండు కులాలు ఉన్నాయి. అవి పేదలు, రెండవది పేదలను అభివృద్ధి పరిచేవారు. అలా ఆనాడు అన్న ఆయన 2024 లో ఇప్పుడు దేశంలో నాలుగు కులాలు మాత్రమే ఉన్నాయి అవి ఒకటి స్త్రీలు, రెండు యువత, మూడు రైతులు, నాలుగు పేదలు అని అంటున్నారు.

కులాల ద్వారా కులాల వలన కులాల చేత పాలన చేసే రాజకీయం వద్దంటున్నారు. పేదలను గుర్తించండి అని వారి అభివృద్ధికి పాటుపడాలని అంటున్నారు. దేశంలో ఎక్కువగా హింసకు గురవుతున్నది మహిళలే అని తద్వారా వారు ఆరోగ్యవంతమైన మానసిక స్థితి లేక నివాస సదుపాయాలు లేక నిరసించి పోతున్నారని అభిప్రాయపడ్డారు. పేదలు, పేదరికం ఈ దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయని వీరి అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి జరుగుతుందని మన ప్రధానమంత్రి వాదన. ఆధునిక ప్రజాస్వామిక, లౌకిక మార్గాలలో భారతదేశాన్ని నిర్మించాలంటే కుల ఆధారిత హిందూ సమాజానికి, దాని సంస్కృతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం అవసరమని గ్రహించాలి. భారతదేశ సనాతన నాగరికత, సంస్కృతి కోటలు బీటలు పారందే సమ సమాజాన్ని నిర్మించలేం. పేదరికాన్ని నిర్మూలించలేం. 6400 కులాలు, ఆరు మతాలు, 1618 భాషలు, 29 రకాల పండుగలు ఉన్నటువంటి దేశంలో భిన్నత్వ కోణంలోనే కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని పేదరికం, నిరుద్యోగం, ఆదాయ అసమానతలను నిర్మూలించగలం.

## పి టీ ఆర్ పేలి నలుగురికి ప్రమాదం



గూడూరు నగర పంచాయతీలో ఏమ్మిగనూర్ రోడ్ లో వున్న 132/33ఎల సబ్ స్టేషన్ లో నిన్న రాత్రి 8 గంటల సమయంలో ప్రొటెక్షన్ ట్రాన్స్ఫార్మర్ పేలి నలుగురు గాయాల పాలయ్యారు.సబ్ స్టేషన్ లో ట్రాన్ఫర్మర్ లోడ్ ఎక్కువ కావడం వల్ల పేలింది. ఈ సంఘటనలో పని నిమిత్తం వచ్చిన బీహార్ కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి . వీరిని చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు

## వైసీపీకి భారీ షాక్

## వైసిపి ప్రధాన కార్యదర్శి టిడిపిలో చేరిక

నంద్యాలరాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీకి ఎదురు గాలులు వీస్తున్నాయని వైసీపీ నాయకులంతా వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని అలాగే ఈరోజు వైసీపీ ప్రధాన కార్యదర్శి , రాష్ట్ర బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షుడు , ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బిందెల సుదర్శన్ మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరడం జరిగింది వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఫరూక్

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీని నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందుకు ప్రజలను మభ్యపెట్టి పథకాల మీద పథకాలు హామీల మీద హామీలు కురిపించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నిటిని విస్వరించి నాయకులను కార్యకర్తలను విస్మరించిన పార్టీ ఏదైనా ఉందంటే అదొక వైసీపీ పార్టీ అన్నారు కాబట్టి వైసిపి నాయకులు తెలుసుకొని ఈరోజు టిడిపి వైపు రావడం చాలా సంతోషంగా ఉందని రాబోయే ఎలక్షన్లలో టిడిపి రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించబోతుందన్నారు అలాగే నంద్యాల పార్లమెంట్ సెగ్మెంట్ లో ఉన్న ఏడు ఎమ్మెల్యే సీట్లు , ఒక ఎంపీ సీటు భారీ మెజారిటీతో గెలవబోతున్నామన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## మీడియా మిత్రులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ధన్యవాదములు

## జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెంశ్రీరామనవమి పట్టాభిషేకం కనుల పండుగగా జరగడానికి ఉద్యోగులు, మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు అత్యంత వైభవో పేతంగా జరగడం పట్ల జిల్లా కలెక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులకు ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు కేటాయించిన విధులను సమన్వయంతో పూర్తి చేసి భక్తుల మన్ననలు పొందారని ఆమె తెలిపారు. ఉత్సవాలు దిగ్విజయంగా జరుగుటలో భక్తులు ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించారని అన్నారు. మహోత్సవ వేడుకల సమాచారం ఎప్పటి కపుడు భక్తులకు అందించిన పాత్రికేయులను కలెక్టర్ అభినందించారు.

## మా మద్దతు వైసిపి పార్టీకే

### రోజురోజుకు పెరుగుతున్న మరింత ఆదరణ

### స్పష్టం చేసిన కోడుమూరు నియోజకవర్గ ముస్లిం నాయకులు

కోడుమూరు పట్టణంలో హర్ష ముస్లిం యూత్ కార్యాలయాన్ని ప్రారంభించిన కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, , మరియు కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ .అనంతరం పలువురు ముస్లిం నాయకులు కోడుమూరు పట్టణంలో జడ్పీటిసి రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రమేష్ నాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి , మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరినారు.. వీరికి కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..

ఈ కార్యక్రమంలో చిన్న మసీద్ ముత్తవల్లి ఇక్బాల్, ఇంతీయాజ్, ఫారూఖ్, అస్లాం, ముళ్ళ ఖాబీర్, ముళ్ళ షఫీ, కటికే. మాబాష, రాజోలి. ఖాజా, వర్కర్ భాష, నబీ భాయ్, కడ్డీ ఖజవలి, సుందరాయ్య నగర్ వాసులు నబీ, చుటల్ హుస్సేన్ గార్లతో పాటు దాదాపు 200 మంది ముస్లిం మత పెద్దలు, ముస్లిం నాయకులు, యువకులు, పార్టీలోకి చేరినారు..

ఈ సందర్భంగా పార్టీలో చేరిన ముస్లిం నాయకులు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా అన్ని వర్గాల, అన్ని మతాల, అన్ని కులాల ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని అందరికీ జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాయని రానున్నది కూడా జగనన్న ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.. కోడుమూరు లో వైఎస్ఆర్సిపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు..

ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, ముస్లిం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగానాలంకారంలో శ్రీ రామచంద్రమూర్తి చిద్విలాసం

తిరుపతి, ఒంటిమిట్టశ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం ఉదయం వేణుగానాలంకారంలో స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు అభయమిచ్చారు.ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.ఉదయం 11 గంటలకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించనున్నారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేస్తారు

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుదలకు కృషి చేయాలి

## జిల్లా విద్యాశాఖాధికారి జగన్మోహన్ రెడ్డి

జగిత్యాలప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరుగుదలకు కృషి చేయాలని జగిత్యాల,జిల్లా విద్యాశాఖాధికారిజగన్మోహన్ రెడ్డి కోరారు.. 2024-25 వచ్చే విద్యా సంవత్సరం లో విద్యార్థులనమోదు శాతం పెరుగుదల కోసం జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ వెల్గొండ పాఠశాల వారు ముద్రించిన గోడ పత్రిక ను గురువారం జిల్లా విద్యాశాఖాధికారి

జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకు ప్రధానోపాధ్యాయులు అందరూ ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు.. ఈ దిశగా ముందడు వేసిన జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ వెల్గొండ ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖధికారి అభినందనందించారు.

ఉపాధ్యాయులందరు సమిష్టిగా కృషి చేసి విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తే మన ప్రభుత్వ పాఠశాలలో నమోదు గణనీయంగా పెరుగుతుందని, అలాంటి వారికి జిల్లా విద్యాశాఖ పక్షాన పూర్తి సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో పిఆర్టీయూ జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్నాధరెడ్డి, ఆనంద రావు లు, జడ్పీహెచ్ఎస్

ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు దశరథ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ నేడు

### రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీని జయప్రదం చేయండి

### బీజేపీ నేతల పిలుపు



ఖమ్మం,భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ ను పురస్కరించుకుని శుక్రవారం నాడు (ఏప్రిల్ 19న) ఖమ్మం పట్టణానికి వస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీకి అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలని పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మోడీ ని మూడో సారి ప్రధానిగా చేయాలని ఉవ్విళ్ళూరుతున్న ప్రజల ఆకాంక్షకు తగినట్లు ర్యాలీ కోసం భారీ ఏర్పాటుచేసినట్టు పార్టీ అభ్యర్థి వినోద్ రావు ఖమ్మంలో తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఉదయం నామినేషన్ ప్రక్రియ ఉంటుందని, సాయంత్రం 2.30 నుంచి జరిగే ర్యాలీలో పాల్గొందుకు రాజ్ నాథ్ ప్రత్యేక ఛాపర్ లో ఖమ్మం వస్తున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియం దగ్గర ప్రారంభమయ్యే ర్యాలీ టూ టౌన్ పోలీస్ స్టేషన్, జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ కు చేరుకుంటుందని చెప్పారు. ఇందుకోసం రెండు వేల మందితో కళాబృందాలు పాల్గొంటాయని చెప్పారు. జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ లలో రాజ్ నాథ్ సింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని వెల్లడించారు.

రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల బీజేపీ కో-ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్ మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్, కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ , భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షులు రంగా కిరణ్, తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు.

ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిన్నటి వరకూ తన పర్యటనలు పూర్తయ్యాయని, ప్రజలు బీజేపీకి విస్పష్టంగా నీరాజనం పలుకుతున్నారని వినోద్ రావు చెప్పారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ మాత్రమే అధినేతగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఆయన ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెరిగిన దేశ ప్రతిష్ట, అయిదు వందల సంవత్సరాలనుండి పరిష్కారం కానీ అయోధ్య రామమందిరం నిర్మాణం, ఇతర అన్ని విషయాలను ప్రజలందరూ పరిగణనలోకి తీసుకుని ఒక నిచ్చితాభిప్రాయానికి వచ్చారని అయన తెలిపారు. దేశం రామ రాజ్యంగా ఉండాలన్న , అభివృద్ధిలో ఇంకా ముందుకు సాగాలన్న రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గారి సారథ్యంలోని బీజేపీ కి ఓటు వేయాలని ఖమ్మం ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు.

ఈ సారి ఖమ్మంలో కమల వికాసం ఖాయమని ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ చెప్పారు. విద్యావంతుడు, స్వచ్ఛమైన చరిత్ర గలిగిన వినోద్ రావు ప్రజాదరణ రోజురోజుకూ పెరిగిందని అన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ- కాంగ్రెస్ కు ఓటువేస్తే వృధా అవుతుందని చెప్పారు. పదేళ్ల పాలనలో బీ ఆర్ ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తే, ఇచ్చిన హామీలు తప్పి ప్రజలను కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందని అయన అన్నారు.

పట్టణ నాలుగో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, వీరెల్లి లక్ష్మయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, బోళ్ల బిక్షపతితదితరులు పాల్గొన్నారు.

# బాల గేయ సాహిత్య ఆద్యులు

బాల సాహిత్యరచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడి గా భావించ బడతారు గిడుగు వెంకట సీతాపతి.1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది. సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావహారిక భాషోద్యమసారధి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంపతులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్టభద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషానుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలనచిత్రాల్లోను మరియు కొన్ని నాటకాల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలువడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు.

తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితులయ్యారు. చరిత్ర – రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాంధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహించారు. ఆయన రచనల్లో ముఖ్యమైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. '' తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కారం లభించింది. ఆయనను ఆంధ్రవిశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది. సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా – పిల్లి, రైలుబండి, ఈగా–సాలీడు మొదలైన రచనలు 1907–1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి.

ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసులో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి ''భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులై నప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాలయాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చారు. ఎందరో, కవులకు రచయితలకు మార్గ దర్శకులయ్యారు. పల్నాటి యుద్ధం(1947), భక్తి మాల(1941), రైతు బిడ్డ(1939), పంతులమ్మ(1943), మాలపిల్ల (1938) తదితర తెలుగు సినిమాలలో నటించారు. ఆయన ఏప్రిల్ 19, 1969లో హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.

## అలుపెరుగని పోరాట యోధుడు

భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది. గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 – ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు.

తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాథం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929–30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు.

విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. 1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు. ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా– లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు.

ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి యిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షులయ్యారు. 1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు.

1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాథం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలో, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గం లోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశారు. 1961లో రాజాజీ ఏర్పాటు చేసిన స్వతంత్ర పార్టీకి ఆంధ్రప్రదేశ్ శాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశారు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశారు.

# జీవపరిణామ సిద్ధాంత కర్త

డార్విన్ పేరును తలుచుకుంటే ఎవరికైనా వెనువెంటనే గుర్తుకు వచ్చేది పరిణామ సిద్ధాంతం. భూమిపై జీవజాలము ఏ విధంగా పరిణామక్రమం చెందినది అనే విషయముపై పరిశోధనలు చేసి, జీవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు ఆయన. ప్రకృతిలో జీవజాతులు వేటికవే ఏక కాలంలో రూపొందినట్లు ఎంతో కాలం నుండి నమ్ముతూ వస్తున్న ప్రజానీకానికి – అదంతా వాస్తవం కాదని ఒక మాతృక నుంచి సకల జీవరాశులు క్రమానుగతంగా పరిణామం చెందుతూ ఏర్పడతాయని, ఈ చర్య అనంతంగా కొనసాగుతూ ఉంటుందని మొట్ట మొదటి సారిగా వివరించినవాడు చార్లెస్ డార్విన్ మాత్రమే. వానరుని నుంచి నరవానరుడు, నరవానరుని నుంచి నరుడు పరిణామ పరంగా ఉద్భవించాడని తెలిపి సంచలనం రేపిన ప్రకృతి శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. చార్లెస్ రాబర్ట్ డార్విన్ (ఫిబ్రవరి 12, 1809 %–% ఏప్రిల్ 19, 1882) ఇంగ్లాండుకు చెందిన ప్రకృతివాది.డార్విన్ 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లండులోని ష్రూస్‌బరీలో జన్మించాడు. వైద్యుడైన తండ్రి అన్ని సదుపాయాలూ సమకూర్చినా చదువులో రాణించలేదు. ఆయనను మంద బుద్ధిగా ఉపాధ్యాయులు భావించేవారు. ఆయన చిన్ననాటి నుండి కీటకాలను, ఖనిజాలను సేకరిస్తూ రసాయనిక శాస్త్రంలో పరిశోధనలు చేస్తూ ఉండేవాడు. 16 యేండ్ల వయస్సులో వైద్య విద్యను చదవటం కోసం ఆయనను ఎడిన్ బర్గ్ విశ్వ విద్యాలయంలో చేర్పించారు. కాని మత్తు మందులు లేకుండా చేస్తున్న ఆపరేషన్లను చూచి, ఆ చిత్రహింసకు ఆయన కలత చెంది వైద్య విద్యపై మనసు పెట్టి చదవలేక పోయాడు. ఏదో ఒక డిగ్రీ సంపాదించాలనే తండ్రి కోరికపై కేంబ్రిడ్జిలో తత్త్వశాస్త్ర అధ్య అధ్యయనంలో చేరినా అక్కడా అదే పరిస్థితి. అక్కడి ప్రొఫెసర్ ఓసారి అతడికి 'బీగల్' అనే ఓ నౌక కెప్టెన్ కు పరిచయం చేశాడు.

వివిధ దేశాల్లో, దీవుల్లో ఉండే జీవుల పరిశీలనకు అవకాశం ఉంటుందనే ఆలోచనతో డార్విన్ తన తండ్రి వద్దంటున్నా వినకుండా ఆ ఓడ ఎక్కేశాడు. ఆ నౌకాయానంలో డార్విన్ అనేక ప్రాంతాల్లో మొక్కలు, రాళ్లు, శిలాజాలు, కీటకాలు, జంతువులను పరిశీలించి చాలా నమూనాలను సేకరించి ఇంటికి పంపుతూ వచ్చాడు. ఆ పరిశీలనల ఆధారంగానే జీవజాతుల పరిణామ క్రమంపై పుస్తకం రాశాడు. 150 సంవత్సరాల క్రితం రాసిన ఈ గ్రంథం ఇప్పటికీ ప్రామాణికంగా నిలిచి ఉంది. జీవుల్ని ఏదో అతీత శక్తి ఏకకాలంలో సృష్టించ.లేదని, అవి వివిధ దశల్లో స్వాభావిక ఎంపిక ద్వారా పరిణామం చెందాయని డార్విన్ సిద్ధాంతం చెబుతుంది. ఇది ఇప్పటి మైక్రో బయాలజీ, జెనిటిక్స్, మాలిక్యులర్ బయాలజీలను సంఘటిత పరచడంలోనూ, డీఎన్ఏ పరీక్షల్లోనూ ప్రముఖ పాత్ర వహిస్తోంది. చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం భూమి మీది జీవుల పరిణామ క్రమాన్ని తెలియజేస్తుంది. ఆధునిక జీవ శాస్త్రంలో "డార్వినిజం" చాలా మార్పు తెచ్చింది. మూఢ నమ్మకాలను విభేదించడంలో కూడా డార్వినిజం కీలక పాత్ర పోషించింది. మనిషి ఒక రకమైన కోతి జాతి నుంచి పరిణామం చెందుకుంటూ వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదన్న సిద్ధాంతాన్ని తెర మీదకు తెచ్చింది. ఇప్పుడు కూడా సృష్టివాదం పేరుతో డార్వినిజాన్ని వ్యతిరేకించే వాళ్ళు ఉన్నారు.

డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం మార్క్సిస్ట్ చారిత్రక భౌతికవాద రచనలకి కూడా ఊపిరి పోసింది. మలేషియా నుంచి రసెల్ వాలేస్ (1823– 1913) అనే వ్యక్తి పంపిన సిద్ధాంత వ్యాసం డార్విన్ వ్యాసం ఒకే విధంగా ఉన్నాయి. డార్విన్ 1844లో తన రచనను, వాలేస్ పంపిన వ్యాసాన్ని లియన్ సొసైటీ జర్నల్‌కు అందచేశాడు. 1858 జూలై 15న శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఇరువురి వ్యాసాలు పరిశీలించారు. 1844లో డార్విన్ మొదలు పెట్టగా, వాలేస్ 1858లో రాశాడు. కనుక డార్విన్ ముందు రాసినట్టు నిర్ధారించారు. ప్రస్తుతం ప్రపంచంలో కనబడుతున్న రకరకాల ప్రాణులు మొదటి నుంచీ లేవనేది ఈ సిద్ధాంతం యొక్క ప్రధానమైన వాదన. కుక్కలూ, నక్కలూ, తోడేళ్ళూ ఒక జాతివనీ, పిల్లులూ, చిరత పులులూ, పెద్ద పులులూ, సింహాలూ మరొక జాతికి చెందినవనీ, గుర్రాలూ, గాడిదలూ, జీబ్రాలూ ఒకలాంటివే. గతంలో వీటికి తలొక "పూర్వీకుడూ" ఉండి ఉండాలి. ఇంకా వెనక్కెళితే ఈ "ఆదిమ" శునకానికీ, మార్జాలానికీ, అశ్వానికీ జన్మనిచ్చిన మరేదో మృగం ఉండి ఉంటుంది. ఇంకా ప్రాచీన యుగంలో ఈ క్షీరదాలకీ, తక్కిన చేపలూ, తాబేళ్ళూ, జలచరాలూ, పక్షులూ అన్నిటి ఆవిర్భావానికీ దారితీసిన ప్రాణి ఏదో ఉండే ఉంటుంది. వీటిలో కొన్ని శాకాహారులుగా, మరికొన్ని మాంసాహారులుగా రూపొందడానికి భౌతిక ప్రేరణలూ, పర్యావరణ పరిస్థితులే కారణాలు అయి ఉంటాయి. ఇన్నిరకాల ప్రాణులు "వాటంతట అవే" ఎలా ఉద్భవిస్తాయని వీరి వాదన సాగిపోతుంది. ఉదాహరణకు ఆఫ్రికాలో పుట్టుకొచ్చిన మానవ జాతి క్రమంగా ఉత్తర దిశగానూ, తక్కిన ప్రాంతాలకీ విస్తరించిందని శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. ఉష్ణోగ్రత దృష్ట్యా తొలి మానవులు నల్లని రంగులో ఉండి ఉంటారని అనుకోవచ్చు. ఉత్తరాన ఎండపొడ తక్కువగా పడే ప్రాంతాలకు వెళ్ళినవారి చర్మం తెల్లగా మారక తప్పలేదు. పూర్తిగా నల్లరంగులో ఉన్న ఒక మానవ సమూహం తెల్లగా మారి పోవడానికి 20 వేల సంవత్సరాలు సరిపోతాయని అంచనా. తక్కిన జంతువుల సంగతి ఎలా ఉన్నా, ఒక్క మనిషి జాతినే తీసుకుంటే, చర్మం రంగూ, ముఖ కవళికలూ అన్నీ మెల్ల మెల్లగా మారడానికి జీవపరిణామ ప్రక్రియలే కారణమని రుజువు అవుతోంది. సరిగ్గా ఆ సమయంలోనే ఆల్ఫ్రెడ్ రస్సెల్ వాలెస్ అనే మరో శాస్త్రవేత్త కూడా డార్విన్ చెప్పిన సిద్ధాంతాన్నే వెలువరించాడు. డార్విన్ కు ఉత్తరం కూడా రాసాడు. 1858 లో వీరిద్దరూ సంయుక్తంగా ఒక పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. కూడా! 1859 లో ప్రపంచ ప్రసిద్ధి పొందిన "ది ఆరిజన్ ఆఫ్ స్పీసిస్ ఆఫ్ నేచురల్ సెలక్షన్" పుస్తకాన్ని చార్లెస్ డార్విన్ వెలువరించాడు. ఈ పుస్తకం విడుదలైన రోజునే అన్ని ప్రతులూ అమ్ముడు పోయి సరికొత్త రికార్డును సృష్టించింది. పరిణామ సిద్ధాంతం జీవజాతుల మధ్య సంఘర్షణ ఉంటుంది. సజాతి సంఘర్షణ, విజాతి సంఘర్షణ, ప్రకృతిలో సంఘర్షణ.

ఈ సంఘర్షణలో నెగ్గినవే ప్రకృతి ఎన్నిక చేసిన సార్థకమ జీవులు. ఇవే మనుగడను సాగిస్తాయి. ఈ జీవులలోని వైవిద్యాలే తరాలు మారుతూ పోగా కొత్త జాతుల ఉత్పన్నానికి మూలాధారాలు అవుతాయి. ఇది సంక్షిప్తంగా డార్విన్ పరిణామ వాదం. అయితే సృష్టి సిద్ధాంత వాదులు ఈయన వాదనను సమర్థించరు. అయితే బైబిల్ లో చెప్పినట్లు ఏడు రోజుల లోనే సమస్త సృష్టి, సకల జీవ జలాలు రూపొందించ బడినాయని చెబితే మాత్రం నమ్మడం కష్టం. చార్లెస్ డార్విన్ స్వంత దేశమైన బ్రిటన్ లో డార్వినిజం ఎన్నో ప్రశంశలు అందుకుంది. డార్వినిజం ప్రపంచంలో ఎంతో మంది భౌతిక శాస్త్రవేత్తలని, జీవ శాస్త్రవేత్తలని ప్రభావితం చేసి అధునిక భౌతిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎన్నో మలుపులు తిప్పింది. అయితేకొన్ని క్రైస్తవ, ఇస్లామిక్ దేశాలలో డార్వినిజం చాలా వివాదాస్పద మయ్యింది. సృష్టి వాదాన్ని వ్యతిరేకించడం దైవ ద్రోహం అని మతవాదుల వాదన. కొన్ని ఇస్లామిక్ దేశాలలో ఈ సిద్ధాంతాన్ని నిషేదించారు. ఈ సిద్ధాంతం తప్పని, జీవ పరిణామక్రమం జరగలేదని వాదించే వారు కూడా ఉన్నారు. ఈయన 74 యేండ్ల వయస్సులో మృతి చెందాడు. సర్ ఐజాక్ న్యూటన్ సమాధి దగ్గరే ఆయన కూడా సమాధి చేయ బడింది. డార్విన్ లేకపోయినా ఆయన ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్దాంతం ఎప్పటికీ నిలిచే ఉంటుంది.

## ప్రొద్దుటూరులో యువకుల మధ్య ఘర్షణ

ప్రొద్దుటూరులో యువకుల మధ్య ఘర్షణ చెలరేగింది. సురేష్ (సైమోన్)..సందీప్ లపై మణి అనే వ్యక్తి కత్తితో దాడి జరిపాడు. ఈశ్వర్ రెడ్డి నగర్ కు చెందిన సురేష్.. సందీప్ లపై మణి కత్తితో దాడి చేసాడు.

అక్రమ సంబంధమే కారణం స్థానికులు అంటున్నారు. బాధితులిద్దరూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## జనసేనకు బొంతు రాజీనామా

కోనసీమ జిల్లాలో జనసేనకు మరో షాక్ రాజోలు జనసేన పార్టీకి బొంతూ రాజేశ్వరరావు రాజీనామా చేశారు. కొత్త రాజేశ్వరరావుతో పాటు జనసేన సర్పంచ్ ఆకర్ శ్రీనివాస్ మరియు ముఖ్య నాయకులు రాజీనామా చేశారు.

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని దీంతో జనసేన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బొంతు రాజేశ్వరరావు ప్రకటించారు. రాజోలు నియోజకవర్గం నుంచి జనసేన టికెట్ బొంతరాజేశ్వరరావు ఆశించారు. అయితే టికెట్ దేవా వరప్రసాద్ కి రావడంతో ఆయన నిరాశ చెందారు.

## ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యల పరిష్కరిస్తా విజయసాయిరెడ్డి

నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి నెల్లూరు నగరంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో ప్రజా దర్బారు నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నెల్లూరు నగర ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. సంక్షేమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా ముందుకు సాగుతుందో అభివృద్ధిలో మరొక అడుగు ముందుకేస్తామన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా ఖలీల్ అహ్మద్ కు ఎంపీ అభ్యర్థిగా తనకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి నారా భువనేశ్వరి



విజయవాడ, ఏప్రిల్ 18 నారా భువనేశ్వరి అంటే.. ఎన్టీఆర్ కుమార్తె కంటే చంద్రబాబునాయుడు సతీమణిగానే ఎక్కువ పరిచయం. దశాబ్దాల పాటు అందరికీ తెలిసినప్పటికీ ఆమె బహిరంగంగా మాట్లాడింది చాలా తక్కువ. చంద్రబాబు రాజకీయాల్లో ఉంటే... భువనేశ్వరి హెరిటేజ్ కంపెనీని వృద్ధిలోకి తీసుకు వచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బాధ్యతలు చూసుకున్నారు.

అంతే కానీ ఎప్పుడూ రాజకీయాల జోలికి రాలేదు. కానీ చంద్రబాబునాయుడ్ని స్కిల్ కేసులో అరెస్ట్ చేసిన తర్వాత ఆమె తెర ముందుకు వచ్చారు. చంద్రబాబు అరెస్టు కారణంగా మనస్థాపానికి గురైన మరణించిన కుటుంబాలను పరామర్శించి .. ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర వ్యాప్త టూర్ నిర్వహించారు. నిజం గెలవాలి పేరుతో నిర్వహించిన యాత్ర ఆమెలో రాజకీయ కోణాన్ని ఆవిష్కరించింది. ఎన్టీఆర్ కుమార్తె , చంద్రబాబునాయుడు సతీమణి అయినప్పటికీ రాజకీయాల జోలికి ఎప్పుడూ రాలేదు. కనీసం పార్టీ కోసం ప్రచారం కూడా ఎప్పుడూ చేయలేదు. చివరికి చంద్రబాబు ప్రాతినిధ్యం వహించే కుప్పం నియోజకవర్గంలోనూ ఆమె పర్యటించి రాజకీయం చేసిన సందర్భాలు తక్కువే. పూర్తిగా వ్యాపార వ్యవహారాలకే పరిమితమయ్యారు. భవిష్యత్ లో కూడా ఆమె రాజకీయాల్లోకి వస్తారని ఎవరూ అనుకోలేదు. నారా లోకేష్ ఎదురు దెబ్బలు తిన్నప్పటికీ.. తనను తాను ప్రూవ్ చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక భువనేశ్వరి రాజకీయాల్లోకి రానానుకున్నారు. కానీ చంద్రబాబు అరెస్ట్ ఒక్క సారిగా రాజకీయ పరిణామాల్ని మార్చేసింది. ఆమె ప్రజల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడే నిజం గెలవాలి యాత్రను ప్రారంభించారు. మొదట చిత్తూరు జిల్లాలో తర్వాత ఉత్తరాంధ్రలో పర్యటించారు. ఉత్తరాంధ్రలో పర్యటన ప్రారంభించినప్పుడే చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడంతో యాత్ర తాత్కలికంగా నిలిపివేశారు. కాస్త విరామం తర్వాత అన్ని జిల్లాలు పర్యటించారు. ఆమె చేసింది రాజకీయ పర్యటనలు కాదు..కానీ అక్కడి ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగాలు సంపూర్ణ అవగాహనతో .. స్పష్టతతో ఉండటం అందర్నీ ఆశ్చర్యపరిచింది. రాజకీయాలపై ఇంత అవగాహన ఉండి .. ఎన్టీఆర్ కుమార్తెగా ఉండి.. ప్రత్యక్ష రాజకీయాల్లో జోక్యం చేసుకోకపోవడం ఏమిటని అనుకున్నారు. ఇంట్లో అందరూ రాజకీయాలు చేయడం ఎందుకని ఆమె రాజకీయాల జోలికి రాలేదమో కానీ.. ఇప్పుడు నారా బ్రహ్మణి హెరిటేజ్ బాధ్యతల్ని పూర్తి స్థాయిలో తీసుకున్నారు. ఆ సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు. ఇప్పుడు భువనేశ్వరి కూడా కాస్త తీరికగా ఉన్నారు. ఇలాంటి సమయంలో చంద్రబాబు అరెస్టు రాజకీయంగా తన ప్రభావాన్ని చూపించాడనికి ఉపయోగపడింది. రాష్ట్ర వ్యాప్త పర్యటన తర్వాత నారా భువనేశ్వరి కూడా ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నారు. నిజం గెలవాలి యాత్రతో వచ్చిన కాన్ఫిడెన్స్ తో .. మరో యాత్ర చేసేందుకు నారా భువనేశ్వరి సిద్ధమవుతున్నారు. మహిళల్ని ఆకట్టుకునే అవకాశాలు ఉండటంతో తెలుదేశం పార్టీ నాయకత్వం కూడా నారా భువనేశ్వరిని ఎన్నికల ప్రచారం దిశగా ప్రోత్సహిస్తున్నారు. త్వరలో చంద్రబాబు, లోకేష్‌లతో పాటు నారా భువనేశ్వరి కూడా రాజకీయ ప్రచార సభల్లో ప్రత్యేకంగా పాల్గొనే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీకి ఇలా ప్రచారం చేసే నేతలు ఎక్కువగా ఉన్నట్లు అవుతుంది. క్రౌడ్ పుల్లర్స్ గా ఇప్పటికే చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ వంటి వారు ఉన్నారు. ఇప్పుడు భువనేశ్వరి కూడా వస్తే మహిళా కోటాలో మహిళా ఓటర్లను ఆకట్టుకునే అవకాశం కూడా ఉంటుంది. నేరుగా ఎన్టీఆర్ కుమార్తె లేదా చంద్రబాబునాయుడు సతీమణి హోదాలో రాజకీయాల్లోకి వస్తే అంత ఇంపాక్ట్ ఉండదు. ప్రజల్లో తనదైన ముద్ర వేసిన తర్వాత రాజకీయ ఆరంగేట్రం చేస్తే.. ఆ ఎఫెక్ట్ బాగా ఉంటుంది. ఇప్పటికిప్పుడు రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన లేకపోయినా.. భవిష్యత్ లో ఎప్పుడు ఎలాంటి అవసరం వస్తుందో చెప్పలేం. భువనేశ్వరికి కూడా రాజకీయంగా ప్రజల్ని ఆకట్టుకునే ప్రసంగ శైలి.. ఉందని స్పష్టమైన తర్వాత ఆమె సేవల్ని టీడీపీ వినియోగించుకోకుండా ఉండదు. ప్రజాప్రతినిధిగా ఎన్టీఆర్ బిడ్డగా ప్రజల మన్ననల్ని ఆమె పొందుతారని టీడీపీ నేతలు కూడా భావిస్తున్నారు. భువనేశ్వరి సోదరి పురందేశ్వరి ఇప్పుడు ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా కీలకమైన స్థానంలో ఉన్నారు. ప్రతిభావంతురాలైన రాజకీయ నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.

# తోట త్రిమూర్తులు మార్పు తప్పదా

కాకినాడ, ఏప్రిల్ 18 సరిగ్గా నామినేషన్ల ఘట్టం ప్రారంభమయ్యే సమయానికి వైసీపీకి అనేక సమస్యలు చుట్టు ముదుతున్నాయి. అందులో ఒకటి మండపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంశం. దళితుల శిరోముండనం కేసులో వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట అభ్యర్థి తోట త్రిమూర్తులను దోషిగా న్యాయస్థానం తేల్చింది. శిక్ష కూడా విధించింది. అయితే ఆయన జైలుకు వెళ్లకుండా తాత్కలికంగా బెయిల్ లభించింది. శిక్షపై స్టే మాత్రం లభించలేదు. హైకోర్టులో అప్పీల్ చేసుకోవాల్సి ఉంది. సున్నితమైన దళితుల శిరోముండనం కేసులో శిక్ష పడటంతో ఆయనను అభ్యర్థిగా కొనసాగించాలా వద్ద అన్న అంశంపై వైసీపీ అధినేత చర్చిస్తున్నారు.తోట త్రిమూర్తులు అభ్యర్థిత్వాన్ని మార్చి అక్కడ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ను నిలబెడితే ఎలా ఉంటుందని పరిశీలిస్తున్నారు. గత ఎన్నికల్లో సుభాష్ చంద్రబోస్ పోటీ చేశారు. ఒక వేళ తోట త్రిమూర్తుల్ని కంటిన్యూ చేయిస్తే దళిత ఓట్లపై ఎఫెక్ట్ పడుతుందని భావిస్తున్నారట. ఈ వ్యవహారంపై టీడీపీ నుంచి విమర్శలు తీవ్రమయ్యాయి. తోటను పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు కొన్ని దళిత సంఘాలు కూడా ఆగ్రహంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తరపున షర్మిల
దళితుల ఓట్లనే టార్గెట్ చేశారు. వైసీపీకి చెందిన పలువురు దళిత నేతల్ని పార్టీలో చేర్చుకుని టిక్కెట్లు ఇచ్చారు.వైఎస్ఆర్‌సీపికి దళితులు ప్రధాన మద్దతుదారులుగా ఉన్నారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన అనేక పరిణామాలు దళితుల్ని దూరం చేశాయన్న అభిప్రాయం ఉంది. ఈ క్రమంలో శిరోముండనం కేసులో దోషి తేలిన వ్యక్తినీ సమర్థిస్తూ టిక్కెట్ ఇస్తే మొదటికే మోసం వస్తుందని ఆ పార్టీలో చర్చ జరుగుతోంది. ఇప్పటికే దళితుడైన తన మాజీ డ్రైవర్ ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబుకు వైసీపీలో ప్రాధాన్యం లభిస్తోంది. సస్పెండ్ చేసినట్లుగా ప్రకటన చేశారు కానీ.. ఆయన పార్టీ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. రంపచోడవరం, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో గెలుపు బాధ్యతలు తీసుకున్నారు. ఆయనకు ప్రాధాన్యంపై ఇప్పటికే దళితుల్లో అసంతృరప్తి ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో తోట త్రిమూర్తుల్ని కూడా ప్రోత్సహిస్తే ఇంకా ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంని చెబుతున్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి ఒక సారి టిక్కెట్ ప్రకటించిన తర్వాత వెనక్కి తగ్గరని.. అభ్యర్థి మార్చరని.. తోట త్రిమూర్తులు వర్గం నమ్మకంతో ఉంది. తామే పోటీ చేస్తున్నామని త్రిమూర్తులు కుమారుడు సోషల్ మీడియాలో ప్రకటించారు.

# సర్వే ల్లో కూటమికే...

విజయవాడ, ఏప్రిల్ 18 ఎన్నికలకు ముందు సర్వేలు రావడం సహజం. పేరున్న సంస్థలతో పాటు కొన్ని ప్రయివేటు సంస్థలు కూడా సర్వేలు చేస్తుంటాయి. ప్రజల మూడ్ తెలుసుకోవడంతో పాటు ఆ నియోజకవర్గంలో ఓటర్లలో ఎక్కువ మంది ఎటువైపు మొగ్గ చూపుతారో ఒక అంచనాకు వస్తారు? ఏపీ ఎన్నికలను తీసుకుంటే ఏ సర్వే సంస్థ ఐదు కోట్ల మంది ఓటర్ల అభిప్రాయాలను సేకరించదు. అది ఎంత మాత్రం సాధ్యం కాదు కూడా. అందుకే ప్రతి సర్వే సంస్థ శాంపిల్ సర్వేలను మాత్రమే నిర్వహిస్తాయి. అంటే నియోజకవర్గానికి వందో.. వెయ్యో.. ఇలా.. ముందుగా నిర్ణయించుకుని ఆ ప్రాంతాలలో సర్వే చేయడం సర్వే సంస్థలు చేస్తుంటాయి. ప్రతి ఒక్కరి అభిప్రాయాన్ని... అలాగే ప్రతి గ్రామంలో సర్వే చేయడం అనేదికూడా ఏ సంస్థకు సాధ్యం కాదు. కొన్ని నియోజకవర్గాల్లో ఎంచుకున్న గ్రామాలకే సర్వే సంస్థ ప్రతినిధులు వెళ్లి సర్వేలు చేస్తుంటాయి. ఇటీవల కాలంలో ఫోన్ల ద్వారా కూడా సర్వే సంస్థలు ప్రజల మూడ్ ను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే ఈసర్వే ఫలితాలు పెద్దగా వాస్తవ ఫలితాలకు దగ్గరగా ఉండే అవకాశం లేదు. ఎందుకంటే మెజారిటీ ప్రజాభిప్రాయాన్ని ఏ సంస్థ సేకరించలేదన్నది అందరికీ తెలిసిందే. కేవలం ప్రజల మూడ్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకుని గతంలో వచ్చిన ఓట్లు.. ఈసారి వివిధ కారణాలతో పెరగనున్న ఓట్లు.. లేకుంటే తగ్గనున్న ఓట్లు అంటూ లెక్కలు వేసి సర్వే ఫలితాలు వెల్లడిస్తాయి.సార్వత్రిక ఎన్నికల ఫీవర్ పతాక స్థాయికి చేరుకుంది. పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాలకు సంబంధించి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ప్రముఖ మీడియా సంస్థలు, సర్వే ఏజెన్సీలు ప్రజానాడి పడుతున్నాయి. అందులో భాగంగా ఏపీలో మెజారిటీ లోక్సభ స్థానాలు ఏ పార్టీ దక్కించుకుంటుంది? దానినిబట్టి ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రాబోతుంది? అన్నది సర్వే సంస్థలు తేల్చి చెబుతున్నాయి. ప్రస్తుతం కూటమి వెర్సెస్ వైసీపీ అన్న పరిస్థితి ఉంది. మధ్యలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి సైతం ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తుంది. దీంతో ఏపీలో గట్టి ఫైట్ నెలకొంది. ఈ తరుణంలో సర్వే సంస్థలు ఇస్తున్న ఫలితాలు కూడా ఆసక్తికరంగా ఉన్నాయితాజాగా ఏబీపీ సీ ఓ టర్ సర్వే ఫలితాలను ప్రకటించింది. మొత్తం 25 లోక్ సభ స్థానాలకు గాను ఏపీలో ఎన్డీఏ కూటమి 20 స్థానాలను కైవసం చేసుకుంటుందని సర్వేలో తేలింది. వైసిపి ఐదు స్థానాలకి పరిమితం కానుందని సర్వేలో తేలింది. ఎన్డీఏ కూటమికి 47% ఓట్లు, వైసీపీకి 40 శాతం ఓట్లు, కాంగ్రెస్కు రెండు శాతం ఓట్లు, ఇతరులకు 11 శాతం ఓట్లు వస్తాయని తేలింది. అయితే ఈ ఒక్క సర్వే కాదు.. దాదాపు 10 సర్వే సంస్థలు కూడా ఏపీలో కూటమి ప్రభుత్వమే వస్తుందని తేల్చి చెప్పాయి.ఇండియా టుడే సర్వేలో కూటమికి 17 సీట్లు, వైసీపీకి ఎనిమిది సీట్లు వస్తాయని తేలింది. సీఎన్ఎన్ న్యూస్ సర్వేలో కూటమికి 18 సీట్లు, వైసిపికి ఏడు సీట్లు, ఇండియా టీవీ సర్వేలో కూటమికి 17, వైసీపీకి ఎనిమిది సీట్లు దక్కుతాయని తేలింది. న్యూస్ ఎక్స్ సర్వేలో కూటమికి 18, వైసిపికి ఏడు, జన్మత్ పోల్స్ సర్వేలో కూటమికి 17 , వైసీపీకి 18, స్కూల్ ఆఫ్ పాలిటెక్ సర్వేలో కూటమికి 23, వైసీపీకి రెండు, పీపుల్స్ సర్వేలో కూటమికి 23, వైసిపికి రెండు, పయనీర్ పో ల్ సర్వేలో కూటమికి 18, వైసిపికి ఏడు, ఇండియా న్యూస్ సర్వేలో కూటమికి 18, వైసిపికి ఏడు, జీ న్యూస్ సర్వేలో కూటమికి 17, వైసీపీకి ఎనిమిది లోక్సభ స్థానాలు దాక్కపోతున్నాయని తేలింది. అంటే దాదాపు 11 సర్వేలు కూటమిదే విజయం అని తేల్చి చెప్పడం విశేషం.

# పక్కా ప్లాన్ తో టీడీపీ

విజయవాడ, ఏప్రిల్ 18 "ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలి.. గత ఐదేళ్లు అధికారానికి దూరంగా ఉంటేనే పార్టీ పరిస్థితి చాలా దారుణంగా మారింది. కీలకమైన నేతలు కండువాలు మార్చారు. అధికార పార్టీ నుంచి ఒత్తిళ్లు పెరిగిపోయాయి. ఈ క్రమంలో కేడర్ ను కాపాడుకోవాలంటే.. అధికారంలోకి రావాల్సిందే. లేకుంటే పార్టీ పరిస్థితి అగమ్య గోచరమవుతుంది." గత ఏడాది ఇదే సమయానికి హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్లో టిడిపి నాయకులు నిర్వహించిన సమీక్షలో వ్యక్తం చేసిన అభిప్రాయం. పార్టీని సామాజిక మాధ్యమాలలో విస్తృతం చేయాలని అప్పట్లో నిర్ణయించారు. దానికి తగ్గట్టుగానే తెలుగుదేశం పార్టీ డిజిటల్ విభాగాలను ఈ ఎన్నికల వరకు బలోపేతం చేసినట్టు ఆ పార్టీ నాయకులు అంటున్నారు. ఎన్నికల్లో అధికార వైసిపికి అనుకూలంగా ఐప్యాక్ పనిచేస్తుండగా.. టిడిపికి రాబిన్ సింగ్ సేవలు అందిస్తున్నారు. అతడి సేవలు మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీ, ఇతర అనుబంధ సంఘాల నాయకులు వారి దిశలో వారు పనిచేస్తున్నారు.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రత్యేకంగా డిజిటల్ డ్రైవ్ నిర్వహిస్తోంది.. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా 1.5 లక్షల వాట్సప్ గ్రూప్ లు క్రియేట్ చేసింది. దానికి తగ్గట్టుగానే మీమ్స్ పేజీలు రూపొందించింది. నాలుగు టిడిపి అనుకూల చానల్స్ లో ప్రసారమయ్యే వార్తల కంటెంట్ కూడా ఈ వాట్సాప్ గ్రూప్ లలో సర్కులేట్ చేస్తోంది. మీమ్స్ గ్రూపులలోనూ అకౌంటెంట్ వాడుకుంటున్నది. ఓ టెక్నికల్ ఎక్స్పర్ట్ చెప్పిన దాని ప్రకారం తెలుగుదేశం పార్టీకి 1,48,313 క్రియాశీల వాట్సాప్ గ్రూపులు ఉన్నాయి. ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ గ్రూపులు ఇందుకు అదనం. సుమారు 500 పేజీలు టిడిపి కోసం పనిచేస్తున్నాయి. ఇక "మన టిడిపి" యాప్ లో ఏకంగా 2.5 లక్షల మంది యూజర్లు ఉన్నారు. పార్టీ చేసిన సూచనల ప్రకారం ఇందులో కంటెంట్ రూపొందిస్తారు. టిడిపిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలంటే ఎలాంటి పనులు చేయాలో నిర్దేశిస్తారు. దాని ప్రకారం ఇక్కడ కంటెంట్.. ఇతర వీడియోలు.. మీమ్స్ తయారవుతాయి. వైసీపీకి వ్యతిరేకంగా, చంద్రబాబు, లోకేష్ కు అనుకూలంగా ఇక్కడ కంటెంట్ రూపొందిస్తారు. పాత్రికేయులు, ప్రభావశీల వ్యక్తులు ఇందులో పనిచేస్తుంటారు. ఇక మీమ్స్, ట్రోల్స్ ను రూపొందించే బృందం వేరే ఉంటుంది. ప్రస్తుతం ఎన్నికల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కథనాలను జోరుగా రూపొందిస్తున్నారు. వైసీపీకి సంబంధించిన అవకతవకలను, ప్రభుత్వ విధానాలను భూతద్దంలో చూపించి మరి ప్రజల ముందు మరో కోణాన్ని ప్రదర్శిస్తున్నారు."ఐ టీడీపీ" విభాగంలో డిజిటల్ వలంటీర్లు ఉంటారు. వీరు అప్లికేషన్ టీం గా ఏర్పడి వలంటీర్లను నియమించుకున్నారు. వారు పార్టీ అభివృద్ధి కోసం ఒక క్యాలెండర్ నియమించుకొని దానికి తగ్గట్టుగా పనిచేస్తుంటారు. ఇందులో కీలకంగా పనిచేసిన వారికి ప్రత్యేక ప్రశంసలు లభిస్తాయి. అలా ప్రశంసలు అందుకున్న వారికి చంద్రబాబు, లోకేష్ నుంచి అభినందనలు దక్కుతాయి. పార్టీ పదవుల్లో సముచిత ప్రాధాన్యం లభిస్తుంది. ఇక "ఐ టిడిపి" విభాగం జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేపట్టిన వ్యతిరేక కార్యక్రమాలు ఇటీవల విజయవంతమయ్యాయని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అంతేకాదు "ఐ టిడిపి" విభాగం చేస్తున్న డిజిటల్ డ్రైవ్ లో జగన్ వ్యతిరేక ప్రచారం మాత్రమే కాకుండా.. 2014 నుంచి 2019 వరకు టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన పథకాలు.. అభివృద్ధిపై కూడా పాజిటివ్ కథనాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.

ఇటీవల ఏపీలో పింఛన్ల పంపిణీ నిలిచిపోయిన నేపథ్యంలో.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐటీడీపీ కొన్ని వందల కొద్ది కథనాలను ప్రసారం చేసింది. వందల కొద్ది వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇక అనుబంధ గ్రూపుల్లో ట్రోల్స్, మీమ్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. జగన్మోహన్ రెడ్డి కి ఐ ప్యాక్ పనిచేస్తున్న నేపథ్యంలో.. టిడిపికి "ఐ టిడిపి"విశేషమైన సేవలు అందిస్తోంది. అయితే ఇవన్నీ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయా? లేదా? అనే ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభిస్తుంది.

# జనసేనాని ఎందుకిలా...

విజయవాడ, ఏప్రిల్ 18, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు జనసైనికుల నుంచి సూటి ఎదురవుతున్న ప్రశ్న ఇది. ఒకవైపు తాను జూన్ 4వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తానని, ముఖ్యమంత్రిగా తొలిసంతకాన్ని వాలంటీర్ల వ్యవస్థను తిరిగి పునరుద్ధరించే ఫైలుపై పెడతానని వైసీపీ అధినేత జగన్ చెబుతున్నారు. అదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తాను జూన్ 4వ తేదీన నాలుగువేల రూపాయల పింఛను పై సంతకం చేస్తానని, వాటిని ఇంటి వద్దకు అందించేలా చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. కానీ అదే సమయంలో జనసైనికులు ఆశించినట్లు .. తొలి సంతకం మాట పవన్ నోటి నుంచి వినిపించకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారు. కేవలం బీఫారాలపై తొలి సంతకాలకే పరిమితయ్యేటట్లు కనిపిస్తుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి ఆంధ్రప్రదేశ్ లో కూటమి ఏర్పడిన తర్వాత జనసేన పార్టీ అరవైకి పాగా స్థానాలను తీసుకుంటుందని భావించారు. అదే సమయంలో తనకంటూ ఒక వ్యూహమందని కూడా పవన్ చెబుతూ వస్తుండటంతో సీట్ల విషయంలో పవన్ తగ్గడని అందరూ భావించారు. ఫిఫ్టీ ఫిఫ్టీ గా ముఖ్యమంత్రి పదవిని అయినా పంచుకుంటారని పార్టీ నేతల నుంచి అభిమానుల వరకూ ఆశించారు. టీడీపీ అధినేత చంద్రబాబు తన అవసరానికి పొత్తు కుదుర్చుకోవడంతో జనసేనాని ఈసారి గట్టిగానే సీట్లను కోరతారని అనుకున్నారు. కానీ ఏమయిందో ఏమో.. తెలియదు కానీ.. మొదట 24.. ఆ తర్వాత 21.. స్థానాలకు జనసేన పోటీ చేసే స్థానాలు పడిపోయాయిఆ స్థానాల్లో కూడా అసలు సిసలైన జనసేన నేతలకు సీట్లు దక్కలేదు. టీడీపీ, వైసీపీ నుంచి వచ్చిన వారికే సీట్లు కేటాయించడంతో జనసైనికుల్లో ఒకరకమైన నిర్లిప్తత ఏర్పడింది. దీనికా మనం ఇంత కష్టపడేది? అన్న తరహాలో వారి మనోభావాలున్నాయి. తాము గత కొన్నేళ్లుగా కష్టపడి నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసినా చివరకు తమకు సీటు రాకపోవడంతో అనేక మంది నేతలు రాజీనామా బాట పడుతున్నారు. అసలే ఉన్నది కొద్దిమంది నేతలు. ఆ నేతలు కూడా పార్టీని వీడిపోయే పరిస్థితి నెలకొంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, కైకలూరు, అవనిగడ్డ జనసేన నేతలు రాజీనామా బాట పట్టారు. తాము పార్టీ కోసం ఎందుకు ఇన్నాళ్లు కష్టపడ్డామని, గుర్తింపులేని చోట ఉండటమెందుకని వారు ప్రశ్నిస్తున్నారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నేత పోతిన మహేష్ అయితే ఏకంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పైనే విమర్శలు చేశారు. తాను ఆస్తులు అమ్ముకుని జెండాను నియోజకవర్గంలో నిలబెడితే చివరకు తనను నమ్మించి మోసం చేశారంటూ ఆయన ఫైర్ అయ్యారు. చంద్రబాబు, బీజేపీ నేతలకు పట్టని రాష్ట్రాభివృద్ధి ఒక్క పవన్ కల్యాణ్ కే పట్టిందా? అని ప్రశ్నిస్తున్నారు. త్యాగాలు వాళ్లు చేయకుండా జనసేన నేతలనే చేయాలని చెప్పడం ఎంతవరకూ సబబని ఆయన నిలదీస్తున్నారు. ఇలా చాలా నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ కు జనసైనికుల నుంచి ప్రశ్నలే ఎదురవుతున్నాయి. మరి కొందరు నేతలు పార్టీని వదలి వెళుతున్నారు. ఈ ప్రశ్నలకు ఆయన నుంచి సమాధానం రాకపోయినా.. ఎన్నికలకు ముందే గాజు గ్లాసులో టీ ఒలికిపోయిందన్న కామెంట్స్ నెట్టింట వినబడుతున్నాయి.

# రెండు పార్టీలకు మింగుడు పడని స్థానాలు

కాకినాడ, ఏప్రిల్ 18, ఆంధ్రప్రదేశ్ లో కొన్ని నియోజకవర్గాలు కొన్ని పార్టీలకు పెట్టని కోటలు. అక్కడ ప్రత్యర్థులు గెలిచిన దాఖలాలు లేవు. ఎప్పుడు ఎంత బలంగా గాలి వీచినా సరే అక్కడ మాత్రం గెలుపు గుర్రం ఎక్కలేదు. అభ్యర్థులను మార్చినా.. అనేక అభివృద్ధి పనులు చేసినా.. సంక్షేమ పథకాలను అందించినా సరే ఆ నియోజజకవర్గాలు మాత్రం పార్టీలకు మాత్రం దక్కడం లేదు. అక్కడ గెలవాలని చేస్తున్న ప్రయత్నాలు దశాబ్దాల తరబడి బెడిసికొడుతున్నాయే తప్పించి ఇంత వరకూ అక్కడ తమ గుర్తు గెలిచిన దాఖలాలు లేవు. దీంతో అధికార వైసీపీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు ఆ నియోజకవర్గాల్లో గెలవాలని చూస్తున్నాయి. అన్ని రకాలుగా ప్రయత్నాలు చే?స్తున్నాయి. మరి ఈసారైనా వీటిలో ఒక్కటైనా దక్కుతుందా? అన్నది మాత్రం? ంశ్రీబఆంధ్రప్రదేశ్ లో కొన్ని నియోజకవర్గాలు టీడీపీకి మింగుడుపడటం లేదు. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి అక్కడ జెండా ఎగిరిన పాపాన పోలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, విభజన తర్వాత కూడా అక్కడ గెలుపు సాధించలేకపోవడానికి గల కారణాలను ఎంతగా వెతికినా కనిపించడం లేదు. టీడీపీకి పూతలపట్టు, రంపచోడవరం, రాజాం, శ్రీశైలం, నెల్లూరు రూరల్, పులివెందుల నియోజకవర్గాలున్నాయి. ఇక తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాత ఒకే ఒక్కసారి గెలిచింది.. అంటే పార్టీ ఏర్పడిన తొలినాళ్లలో గెలిచిన విజయవాడ పశ్చిమ, కోడుమూరు నియోజకవర్గాలున్నాయి. ఇప్పుడు విజయవాడ వెస్ట్ లో బీజేపీ పోటీ చేస్తుంది కాబట్టి ఈ ఎన్నికల్లోనూ టీడీపీ గెలిచే అవకాశం లేదు. రాజాం నియోజకవర్గంలో అభ్యర్థులను మార్చినా ఫలితం లేదు. ఈసారి నెల్లూరు టౌన్ లో గెలుస్తామన్న ధీమాతో ఉంది. యర్రగొండపాలెంలోనూ అభ్యర్థులను తరచూ మారుస్తూ ప్రయోగాలు చేస్తున్నా ప్రయోజం నిల్. ఇక వైసీపీకి కూడా అంతే. వైసీపీ ఏర్పడిన తర్వాత పూర్తి స్థాయిలో పోటీ చేసింది రెండు ఎన్నికల్లో మాత్రమే. 2014, 2019 ఎన్నికల్లో మాత్రమే వైసీపీ 175 నియోజకవర్గాల్లో పోటీ చేసింది. ఈ దశాబ్దకాలంలో వైసీపీ వైపు చూడని నియోజకవర్గాలు కూడా చాలానే ఉన్నాయి. జగన్ ప్రభంజనం గత ఎన్నికల్లో ఎంత వీచినా సరే.. మొన్నటి ఎన్నికల్లోనూ ఇక్కడ గెలవలేకపోవడంతో అక్కడ టీడీపీ పట్టు ఎలా ఉందో ఇకచెప్పాల్సిన పనిలేదు. ఎంత గింజుకున్నా అక్కడ ఫ్యాన్ గాలి వీయడం లేదు. అందుకు కారణాలపై ఎంతగా శోధించినా పార్టీ అగ్రనాయకత్వానికి అంతు చిక్కడం లేదు. ఎందుకని ఇక్కడి ప్రజలు తమ పార్టీని ఆదరించలేదని సర్వేలు చేయిస్తున్నప్పటికీ సరైన జవాబు మాత్రం వారికి దొరకడం లేదు. అలా వైసీపీకి చిక్కని అనేక నియోజకవర్గాలు రాష్ట్రంలో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు.టెక్కలిలో ఇంత వరకూ వైసీపీ అడుగుపెట్టలేదు. అలాగే హిందూపురంలోనూ ఫ్యాన్ గాలి వీయలేదు. కుప్పం సంగతి సరే సరి. అక్కడ వైసీపీ ఇంతవరకూ గెలవలేదు. ప్రకాశం జిల్లా చీరాల నియోజకవర్గంలోనూ అంతే. ఇంత వరకూ అక్కడ వైసీపీ గాలి వీయలేదు. పర్చూరు నియోజకవర్గంలోనూ వైసీపీ గెలవలేకపోయింది. గన్నవరం నియోజకవర్గం కూడా వైసీపీకి అచ్చిరాలేదు. ఇచ్ఛాపురం, పెద్దాపురం, పాలకొల్లు, ఉండి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం, కొండపి, రేపెల్లె, విజయవాడ తూర్పు నియోకవర్గాల్లోనూ వైసీపీ ఎంత మందిని మార్చినా ఇంత వరకూ గెలుపుబాట పట్టలేదు. వీటితో పాటు విశాఖ నగరంలోని విశాఖ ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ లలో కూడా వైసీపీకి విజయం దక్కలేదు. మండపేట, రాజమండ్రిలలో కూడా జగన్ పార్టీ జయకేతనం ఎగురవేయలేదు. ఇలా ఉంది ఈ రెండు పార్టీలట్రాక్ రికార్డు. మరి ఈ సారైనా రెండు పార్టీలు తమ చరిత్రను తిరగరాస్తాయా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## కల్వర్టును ఢీకొన్న ప్రైవేటు బస్సు..ఇద్దరు మృతి

కర్నూలు ఓర్వకల్లు మండలం పూడిచెర్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున శ్రీ కార్తీక్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కల్వర్టు ను బలంగా ఢీకొనింది.ప్రమాదంలో బస్సు డ్రైవర్ శ్రీనివాసులు, ప్రయాణికుడు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉనట్లు సమాచారం.రాత్రి తిరుపతి నుండి హైదరాబాద్ కు వెళ్తుండగా ఘటన జరిగింది. తెల్లవారుజామున కావడంతో డ్రైవర్ నిద్ర మత్తులో ఉందట కలవటం ఢీకొన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.డివైడర్ ఢీకొన్న బస్సును క్రేన్ సహాయంతో నన్నూరు టోల్ ప్లాజా సిబ్బంది పక్కకు తీశారు.క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఓర్వకలు ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

# టెంపుల్ సిటీలో... ఆరని మంటలు

తిరుపతి, ఏప్రిల్ 18, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. అన్ని పార్టీలు అభ్యర్థులను ఎంపిక చేసి ప్రచారంలో దూసుకుపోతున్నాయి. తిరుపతిలో మూడు పార్టీల్లో మనుషులు కలిసినా మనసులు కలవని పరిస్థితి నెలకొంది. అధినేతలు ఆదేశించినా నేతల మధ్య దూరం తగ్గకపోవడంతో ప్రచారం ప్రారంభం కాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికీ ఆత్మీయ సమావేశాలకే కూటమి పరిమితం అయ్యింది.తిరుపతిలో కూటమి రాజకీయం కాక రేపుతోంది. పొత్తుల పంచాయితీ ఇంకా కొనసాగుతూనే ఉంది. తిరుపతి అసెంబ్లీ, పార్లమెంట్ రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు సైకిల్ పార్టీకి అవకాశం దక్కకపోవడం ఇబ్బందిగా మారింది. పార్టీ ఆవిర్భావం నుంచి తిరుపతి సెంటిమెంట్‌గా భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి ఈ ఎన్నికల్లో సింబల్ లేకపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనే తొలిసారి టీడీపీ గుర్తు ఈవీఎంల్లో కరువైంది.తిరుపతి అసెంబ్లీ పొత్తులో భాగంగా జనసేనకు, తిరుపతి పార్లమెంట్ టికెట్ బీజేపీకి కేటాయించడంతో టీడీపీ స్థానిక నాయకత్వం డీలాపడింది. కూటమి అభ్యర్థిగా తిరుపతి అసెంబ్లీకి జనసేన నుంచి ఆరణి శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా బీజేపీ నుంచి వరప్రసాద్ పోటీ చేస్తుండటంతో టీడీపీ స్థానిక నేతల నుంచి సహాయ నిరాకరణ ఎదురవుతోంది. దీంతో మూడు పార్టీల జెండాలతో ప్రచారం ప్రారంభం కాలేకపోతోంది. ఒకవైపు వైసీపీ దూకుడుగానే ప్రచారం చేస్తుండగా కూటమి అభ్యర్థులు మాత్రం ఇంకా ఆత్మీయ సమావేశాలు అలకలు తీర్చే పనిలోనే ఉన్న పరిస్థితి నెలకొంది. ప్రచారానికి దూరంగానే ఉన్న జనసేన, బీజేపీ అభ్యర్థులు టీడీపీతో పాటు సొంత పార్టీలోని అసమ్మతి నేతల్ని దారికి తెచ్చుకోలేక పోతున్నారు. వైసీపీ అభ్యర్థులు చేస్తున్న దూకుడు ప్రచారానికి కళ్లెం వేయలేకపోతున్నారు. టిడిపి, జనసేనలో ఉన్న అసమ్మతి నేతల ఇళ్లకు వెళ్లి బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు.సమావేశాలు, అలకలు తీర్చే పనిలోనే నిమగ్నమైన కూటమి అభ్యర్థులు ఎన్నికల కదనరంగంలో దిగని పరిస్థితి నెలకొంది. జనసేన అభ్యర్థి ఆరని శ్రీనివాసులుకు తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్ సహకరించకపోగా టీడీపీ తిరుపతి ఇంచార్జ్ సుగుణమ్మ, ఇతర నేతల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. తిరుపతి టీడీపీలోని 12 మంది క్లస్టర్ ఇంచార్జులు, టీడీపీ టికెట్‌ను ఆశించిన ఆశావాహులు జేబి శ్రీనివాస్, ఊకా విజయ్ కుమార్ మొదటి నుంచి ప్రచారంలో దూరంగానే ఉన్నారు. ఈ మధ్యనే శ్రీకాళహస్తి పర్యటనలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్వయంగా జోక్యం చేసుకుని జనసేన అభ్యర్థి అరణి శ్రీనివాసులుకు సహకరించాలని ఆదేశించారు. అయినా చేతులు కలపని పరిస్థితి నెలకొంది. తిరుపతి టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ మినహా ఎవరూ ఆరని శ్రీనివాసులు వైపు చూడని పరిస్థితి ఏర్పడింది.మరోవైపు ఆరని శ్రీనివాసులుకు సొంత పార్టీలోనూ పూర్తి సహకారం అందడం లేదు. జనసేనలోని కొద్దిమంది మాత్రమే శ్రీనివాసుల వెంట నడుస్తున్న పరిస్థితి నెలకొంది. తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరని శ్రీనివాసులుకు సహకరించేది లేదని జనసేన హైకమాండ్‌కు తేల్చి చెప్పేశారట. ఇక, బీజేపీలోనూ ప్రచారం ఊపందుకోవడం లేదు. తిరుపతి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి వరప్రసాద్ కూడా చంద్రబాబు ప్రజాగళంలో, తిరుపతిలో బీజేపీ నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో మినహా ఎక్కడా కనిపించని పరిస్థితి నెలకొంది. ప్రచారంలోనూ ఎక్కడా కనిపించ పోవడంతో వైసీపీ దూకుడు ప్రచారానికి దీటుగా కూటమి అభ్యర్థులు జనం ముందుకు రాలేకపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో అటు టీడీపీ ఇటు జనసేన కేడర్ లో స్తబ్దత నెలకొంది.

# తెలంగాణ కాంగ్రెస్ లో మాదిగల పోరుబాట

హైదరాబాద్, ఏప్రిల్ 18, తెలంగాణ అధికార కాంగ్రెస్‌లో మాదిగల లొల్లి ముదురుతోంది. పార్లమెంటు ఎన్నికల వేళ ఆ పార్టీకి ఇది కొత్త తలనొప్పి తయారైంది. టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు అన్యాయం చేసిందని సొంత పార్టీ నేతలే గళమెత్తడం ఆ పార్టీ కల్లోలం రేపుతోంది. ఇప్పటికే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ ఈ విషయంలో కాంగ్రెస్ తీరును ఎండగడుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీలోనే సీట్ల కేటాయింపుపై నిరసనకు సిద్ధమవుతుండం గమనార్హం.తెలంగాణలో ఎస్సీ సామాజిక వర్గంలో 70 శాతం మాదిగలే ఉన్నారు. ఇక ప్రస్తుతం పార్లమెంటు స్థానాల్లో 3 ఎస్సీలకు రిజర్వు చేయగా, మూడు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం ఒక్క మాదిగకు కూడా టికెట్ ఇవ్వలేదు. దీంతో తెలంగాణలోని మాదిగలతోపాటు కాంగ్రెస్ పార్టీలోని మాదిగ నేతలు కూడా అధిష్టానం తీరుపై రగిలిపోతున్నారు.లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటి వరకు 14 స్థానాలకు టికెట్లు ఖరారు చేసింది. ఇందులో నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ ఎస్సీ రిజర్వు నియోజర్గాలు. ఈ మూడు స్థానాల్లో మల్లు రవి(మాల), గడ్డం వంశీకృష్ణ(మాల), కడియం కావ్య(బైండ్ల)కు కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ కేటాయిచింది. మూడు స్థానాలను ఒకే సామాజికవర్గానికి కేటాయించడంపై మాదిగలు మండిపడుతున్నారు. పోరాటానికి సిద్ధమవుతున్నారు.ఇక తెలంగాణలోని మూడు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల్లో బీజేపీ మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చింది. రెండు స్థానాల్లో మాదిగలను, ఒక స్థానంలో మాల ఉప కులమైన నేతకాని వర్గానికి కేటాయించింది. నాగర్‌కర్నూల్ అభ్యర్థిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన పోతుగంటి భరత్‌ను ఎంపిక చేసింది. వరంగల్ సీటును కూడా మాదిగ సామాజికవర్గానికే చెందిన అరూరి రమేశ్‌కే కేటాయించింది. ఇక పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా నేతకాని కులానికి చెందిన గోమాస శ్రీనివాస్‌ను ప్రకటించింది.ఇక తెలంగాణలో మొన్నటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కూడా లోక్‌సభ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చింది. మూడు నియోజకవర్గాల్లో రెండు మాదిగలకు కేటాయించింది. ఒకటి మాల సామాజిక వర్గానికి ఇచ్చింది. వరంగల్ టికెట్‌ను మాదిగ వర్గానికి చెందిన డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ పేరును ప్రకటించారు. నాగర్ కర్నూల్ అభ్యర్థిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను ఖరారు చేశారు. ఇక పెద్దపల్లి టికెట్‌ను మాల సామాజికవర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బీఆర్ఎస్ ఖరారు చేసింది.మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ రెండు సీట్లను మాలలకే కేటాయించింది. మూడో స్థానం మాదిగ ఉప కులమైన బైండ్ల సామాజికవర్గానికి చెందిన కడియం కావ్యకు కేటాయించారు.

ఓట్ల శాతంలో అధికంగా ఉన్న మాదిగలకు టికెట్ కేటాయించకపోవడంపై కాంగ్రెస్ పార్టీలోని మాదిగ నేతలే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాల సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కావడంతోనే మాదిగలకు అన్యాయం జరుగుతోందని ఆ పార్టీలోని మాదిగ నేతలు మండిపడుతున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపులో మాదిగలకు అన్యాయం చేయడంపై మాదిగ దండోరా, మాదిగ ప్రజాసంఘాల జేఏసీ, మాదిగ హక్కుల పోరాట సమితి, మాదిగ రాజకీయ పోరాట వేదిక సంఘాల ప్రతినిధులు పోరుబాట పట్టారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీకి చెందిన మోత్కుపల్లి నర్సింహులు మాదిగలకు జరిగిన అన్యాయంపై దీక్ష చేయాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను అంటరానివారిగా చూస్తోందని ఆరోపించారు. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాదిగ నేత మందా జగన్నాథం కాంగ్రెస్‌ను వీడారు. బీఎస్పీలో చేరి నాగర్‌కర్నూల్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు.ఎస్సీ రిజర్వేషన్ నియోజకవర్గాల్లో మాదిగలకు టికెట్లు ఇవ్వకపోవడంపై మాదిగలు పోరుబాట పట్టడంతో దాని ప్రభావం ఆ మూడు నియోజకవర్గాలకే కాకుండా తెలంగాణలోని మిగతా 14 నియోజవర్గాల్లో ఉంటుందని విశ్లేషకులు, కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఇప్పటికే మంద కృష్ణ మాదిగ బీజేపీకి మద్దతు ప్రకటించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు టికెట్ కేటాయించకపోవడంతో మాదిగల ఓట్లు బీజేపీకి పోలరైజ్ అవుతాయని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే అన్ని నియోజకవర్గాల్లో గెలుపోటములు నిర్ణయించే స్థాయిలో మాదిగలు ఉన్నందున కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పడుతుందని పేర్కొంటున్నారు. మరి దీనిపై కాంగ్రెస్ అధిష్టానం మాదిగలకు ఎలా నచ్చజెబుతుందో చూడాలి.

# రేవంత్ కు క్రేజ్...

హైదరాబాద్, ఏప్రిల్ 18 తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని సాధించి పెట్టిన రేవంత్ రెడ్డి దేశవ్యాప్తంగా ప్రముఖ నేత అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయనతో ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేయించుకునేందుకు షెడ్యూల్ ఖరారు చేస్తోంది. తాజాగా రెండు రోజుల పాటు కేరళలో ప్రచారం చేసేందుకు వెళు న్నారు. అక్కడి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దుతుగా ప్రచారం చేయనున్నారు. సీఎం రేవంత్రెడ్డికి దేశవ్యాప్తంగా క్రేజ్ పెరుగుతోంది. ప్రత్యర్థులపై కౌంటర్లు, తనదైన శైలిలో సెటైర్లు ఇస్తున్న తీరు ఇతర రాష్ట్రాల ప్రజలనూ ఆకట్టుకుంటోంది. ఈ క్రమంలోనే సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే తర్వాత రేవంత్ను కూడా ప్రచారానికి రావాలని సుమారు ఏడు రాష్ట్రాల పీసీసీలు, పలువురు కాంగ్రెస్ ఎంపీ క్యాండిడేట్లు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కేరళలో కాంగ్రెస్ నిర్వహించే ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రాష్ట్రంలోనూ కాంగ్రెస్అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో క్యాంపెయినింగ్కు రేవంతే రావాలని పట్టుబడుతున్నారు. కనీసం ఒక్క బహిరంగ సభలోనైనా పాల్గొనాలని కోరుతున్నారు. అప్పుడే తమ గెలుపు ఈజీ అనే ఆలోచనలో అభ్యర్థులున్నారు. దీంతో వచ్చే నెల 11 వరకు రాష్ట్రంలో 50 సభలు,15 రోడ్ షోలకు సీఎం రేవంత్ సిద్ధమయ్యారు.. ఈ నెల 19వ తేదీన మహబూబ్ నగర్, మహబూబాద్ లో జరిగే బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. తెలంగాణలో నాలుగో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 18వ తేదీ నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. తెలంగాణలో ప్రచారంతో పాటు తమిళనాడుతో పాటు మొదటి మూడుదశల్లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లోనూ ప్రచారం చేయనున్నారు. తెలంగాణలో ఎన్నికలు ముగిసిన తర్వాత ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేయనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నతర్వాత రేవంత్ రెడ్డికి పొరుగు రాష్ట్రాల్లోనూ భారీగా ఇమేజ్ పెరిగిపోయింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టక ముందే రేవంత్ కు తెలుగువారిలో మంచి ఆదరణ ఉన్నందున.. కర్ణాటకలో ప్రాచరం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ రేవంత్ ప్రచారం చేయనున్నారు. ఇక ఏపీలో రేవంత్ రెడ్డి తెర వెనుక అయినా కీలకంగా వ్యవహిరంచి షర్మిలకు మద్దతుగా నిలవాల్సి ఉంది. ఇప్పటికే వైజాగ్ లో నిర్వహించిన బహిరంగసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కర్ణాటకలో తొలి విడత ఎన్నికల పోలింగ్ ముగియగానే.. అక్కడి నేతలతో కలిసి ఏపీకి సీఎం రేవంత్ వస్తారని అంటున్నారు. నాలుగైదు సభలకు ఆయన హాజరుకావచ్చన్నది పార్టీ వర్గాలు చెబుతున్న మాట. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయబోతున్నారు. రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో ప్రముఖ నేతగా మారారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ తెలుగువారు ఎక్కువగా ఉన్న చోట రేవంత్ రెడ్డితో ప్రచారం చేయించుకునే అవకాశం ఉంది. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో రేవంత్ స్థాయి అంతకంతకూ పెరుగుతున్న పరిణామాన్ని సూచిస్తోంది. ఇప్పటికే రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితునిగా పేరు పడిన రేవంత్ రెడ్డి.. లోక్ సభ ఎన్నికల్లో పార్టీకి పదికిపైగా సీట్లు సాధించి పెడితే.. ఆయన పలుకుబడి హైకమాండ్ వద్ద మరింతగా పెరుగుతుంది. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల ప్రచార ర్యాలీలు, సభల్లో పాల్గొనేందుకు రావాలని సీఎం రేవంత్కు ఇప్పటికే ఏపీ, కర్నాటక, మహారాష్ట్ర, కేరళ పీసీసీల నుంచి ఆహ్వానాలు అందాయి. ఈ మేరకు ఆయన షెడ్యూల్ కూడా ఖరారైంది. తాజాగా, తమిళనాడుతోపాటు గుజరాత్, బిహార్ పీసీసీల చీఫ్ల నుంచి కూడా ఇన్విటేషన్ వచ్చినట్టు సీఎంవో ధ్రువీకరించింది. ఆయా రాష్ట్రాల పీసీసీలతో పాటు తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ఏరియాల్లో పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులు కూడా ప్రచారానికి రావాలని రేవంత్ను రిక్వెస్ట్ చేస్తున్నట్టు తెలిసింది.

# తాడిపత్రి నీదా... నాదా...

అనంతపురం, ఏప్రిల్ 18,త ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గంలో సంచలనం నమోదయింది. దశాబ్దాలుగా ఏలిన జేసీ కుటుంబానికి కంచుకోటను కేతిరెడ్డి పెద్దారెడ్డి బద్దలు కొట్టగలిగారు. అప్పట్లో జగన్ వేవ్ తో అందరూ ఓటమిపాలయినట్లుగానే తాము ఓడిపోయామని జేసీ బ్రదర్స్ సర్ది చెప్పుకున్నారు. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి గెలిచి ఇక్కడ పట్టు తమకు సడలలేదని నిరూపించారు. అందుకే ఈసారి తాడిపత్రి నియోజకవర్గంలో ఎన్నిక మాత్రం మామూలుగా లేదు. మొన్నటి వరకూ పెద్దారెడ్డి అసలు సరిపోదని భావించిన ప్రజలు గెలిపించారు. రెండోసారి ఆయనకు ఛాన్స్ ఇస్తారా? లేక జేసీ అస్మిత్ రెడ్డిని ఆశీర్వదిస్తారా? అన్నది మాత్రం పెద్ద ప్రశ్నగానే ఉంది. రాయలసీమలో వైసీపీ బలంగా ఉంది. అందులో ఏమాత్రం సందేహం లేదు. అదే సమయంలో జేసీ కుటుంబానికి కూడా పట్టున్న తాడిపత్రిలో మాత్రం గెలుపోటములను అంచనా వేయలేని పరిస్థితి. 2019 ఎన్నికలకు ముందు వరకూ అది జేసీ బ్రదర్స్ అడ్డా. కానీ ఆ పేరును పెద్దారెడ్డి చెరిపేశారు. జేసీ సోదరులకు ఇక్కడ ఏమీ లేదని నిరూపించారు. ఐదేళ్లలో తనను తాను నాయకుడిగా నిరూపించుకునే ప్రయత్నం చేశాడు పెద్దారెడ్డి. నియోజకవర్గాన్ని వదలకుండా.. అక్కడే అంటిపెట్టుకుని ఉన్న పెద్దారెడ్డి తనను మరొకసారి ఆశీర్వదించాలని కోరుతున్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందాలంటే తనను గెలిపించాలని ఆయన ఇంటింటికీ తిరుగుతున్నారు. మరోవైపు గత ఎన్నికల్లో ఓటమి బాధతో కసితో ఉన్న జేసీ ఫ్యామిలీ ఈసారి కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడైన అస్మిత్ రెడ్డిని బరిలోకి దించింది. గత ఎన్నికల్లో ఓటమి పాలయిన సానుభూతితో పాటు జేసీ బ్రదర్స్ కుటుంబానికి ఉన్న పట్టు కూడా తన గెలుపునకు ఉపయోగపడుతుందని అస్మిత్ రెడ్డి భావిస్తున్నారు. పెద్దారెడ్డితో పోలిస్తే తాను యువకుడిని కావడంతో తాను గెలిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పుకుంటూ ఇల్లిల్లూ తిరుగుతున్నారు. జేసీ కుటుంబానికి ఈ ఎన్నికల్లో ఒకే సీటు రావడం... అదీ తాడిపత్రి కావడంతో అందరూ తాడిపత్రిపైనే ఫోకస్ పెట్టారు. తలా ఒక దిక్కుకు వెళ్లి ప్రచారాన్ని చేస్తున్నారు. ఇక ఆర్థికంగా కూడా ఇటు వైసీపీ, అటు టీడీపీ నేతలు బలమైన వారు కావడంతో డబ్బులు తాడిపత్రి నియోజకవర్గంలో బాగానే ఖర్చవుతున్నాయంటున్నారు. జేసీకుటుంబం ఈసారి అస్మిత్ రెడ్డి గెలుపును ప్రెస్టీజియస్ గా తీసుకోగా, పెద్దారెడ్డి తనను ఖచ్చితంగా ప్రజలు దగ్గరకు తీసుకుంటారన్న గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇద్దరూ ఆర్థికంగా, సామాజికంగా బలమైన వారే. బలం, బలగం కూడా ఇద్దరికీ సమానంగానే ఉంది. కానీ ప్రజల నాడి మాత్రం ఎవరికీ అర్థం కావడం లేదు. జేసీ కుటుంబం ఈసారి గెలిచి కోల్పోయిన ప్రతిష్టను తిరిగి నిలబెట్టుకోవాలని చూస్తుండగా, కేతిరెడ్డి పెద్దారెడ్డి సయితం గెలిచి తొడకొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. మరి జనం ఎవరికి జేజేలు కొడతారన్నది చూడాల్సి ఉంది.

# ఏళ్లలో 1000 శాతం పెరిగిన బిలీయనర్లు

భారతదేశం బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థను దాటేసి ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందనీ, త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్లకు చేరుకొని ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటుందనీ, దేశంలో కుల రాజకీయాలు చేయొద్దని, మన దేశంలో ఉన్నది రెండే రెండు వర్గాలని ఒకటి పేదలు రెండవ వారు పేదలను ఉద్ధరించే వారని పదే పదే చెబుతున్నారు. దేశంలో పెరుగుతున్న జీడీపీ ఎవరి జేబుల్లోకి పోతున్నది. 2022 లో 22.6% జాతీయ ఆదాయం ఉన్నత ఆదాయ వర్గాల ఒకే ఒక్క శాతం దగ్గర ఉన్నది. 1951లో ఈ ఒక్క శాతం జనాభా దగ్గర ఉన్నది 11.5% మాత్రమే. 1980 నాటికి 6 శాతానికి తగ్గిపోయినది. ఇలా ఆదాయాలని లబ్ధి పొందిన వారెవరు. అదే విధంగా ఉన్నత ఆదాయ వర్గం 10 శాతం జనాభా చేతిలో 1951లో 36.7 శాతం కాగా 2022 నాటికి 57.7% పెరిగిపోయినది. ఇలా ఆదాయాలని దక్కించుకున్న వారు ఎవరు? ఉన్నత కులాలవారా? దీనికి భిన్నంగా 2022 లో 50 శాతం జనాభా చేతిలో జాతీయ ఆదాయం కేవలం 15 శాతం మాత్రమే ఉంది. అయితే 1951లో ఈ 50 శాతం జనాభా వాటా 20.6 గా ఉన్నది. ఇలా పేదలు నిరుపేదలుగా మారడం, మిలియనీర్లు బిలియనీర్లుగా మారడం మన దేశంలోనే జరుగుతున్నది.అయితే దేశంలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి.

సమాజం కులాల పరంగా, మతాల పరంగా విడిపోయి దేశంలో 28 కోట్ల మంది ప్రజలు అర్ధాకలితోనూ, 21 కోట్ల మంది అనారోగ్యాలతోనూ, కోట్లాదిమంది నిరుద్యోగంతోనో ఉన్నారని అనేక ఆర్థిక నివేదికలు తెలియజేస్తున్నాయి. ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం మహిళలు 80 శాతం మందికి రక్తహీనత, 30 శాతం మంది అవిద్యతో, 80 శాతం మంది స్త్రీలు ఎటువంటి నైపుణ్యాలు లేక అతి తక్కువ వేతనాలతో దేశంలో ఉన్నారు. ఇటీవలే అంతర్జాతీయ శ్రామిక సంస్థ నివేదిక ప్రకారం మన దేశంలో యువత 83 శాతం మంది ఎటువంటి ఉపాధి అవకాశాలు లేకుండా ఉన్నారు. దీన్ని బట్టి చూస్తే దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో బోధపడుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులు ఈ సదుపాయాలు ఎందుకు కల్పించలేక వాటిపై పెట్టుబడులు పెట్టలేకపోతున్నారో, తాము అధికారంలోకి వచ్చేందుకు ఉచిత పథకాలపై ఖర్చు చేస్తూ ప్రజలను ప్రలోభ పెడుతున్నారో తీసుకోవాల్సిన పరిస్థితి ఆసన్నమైనది. దేశంలో బ్రతుకుతెరువు లేక మన దేశ పౌరులు ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల మంది విదేశీ పౌరసత్వాన్ని తీసుకున్నారు. వీరందరూ ఉపాధి అవకాశాలు ఈ దేశంలో లేనందువలన వలస బాట పట్టిన వారే. ఈ వలస బాటలో మన దేశ కోటీశ్వరులు కూడా ఉన్నారు. 2013 –22 మధ్యకాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోయారు.మనదేశంలో నూతన ఆర్థిక సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరిస్తున్నారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ వలన మన ఆర్థిక వ్యవస్థ స్వేచ్ఛా వాణిజ్య పోటీ మార్కెట్ నుంచి గుత్త పెట్టుబడిగా తర్వాత నేటి కార్పొరేటీకరణ వరకు ప్రభుత్వ మద్దతుతోనే కొనసాగుతూ పెట్టుబడిదారీ వ్యవస్థగా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తూ ఉన్నది. ప్రపంచీకరణ తొలి రోజుల్లో భారత్‌లో పదిమంది కూడా లేని బిలినియర్ల సంఖ్య తాజా లెక్కల ప్రకారం 200కు చేరింది. ప్రభుత్వమంటే పెట్టుబడిదారీ వ్యవహారాలను చక్కబెట్టే యంత్రంగా మిగిలిపోవడం వల్లే నేడు దేశంలో పేదరికం, నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నాయి. వెనుకబడిన కులాలు ఈ అభివృద్ధిలో పాలు పంచుకో లేనందువలన పేదరికం, నిరుద్యోగం ప్రబలమైపోతున్నది. నేడు దేశంలో ఆదాయ అసమానతలు బ్రిటిష్ వలస పాలనలో కన్నా ఎక్కువగా ఉన్నాయని అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు తెలియజేస్తున్నాయి.2019లో మన ప్రధానమంత్రి మోడీ ప్రకారం దేశంలో రెండే రెండు కులాలు ఉన్నాయి. అవి పేదలు, రెండవది పేదలను అభివృద్ధి పరిచేవారు. అలా ఆనాడు అన్న ఆయన 2024 లో ఇప్పుడు దేశంలో నాలుగు కులాలు మాత్రమే ఉన్నాయి అవి ఒకటి స్త్రీలు, రెండు యువత, మూడు రైతులు, నాలుగు పేదలు అని అంటున్నారు. కులాల ద్వారా కులాల వలన కులాల చేత పాలన చేసే రాజకీయం వద్దంటున్నారు. పేదలను గుర్తించండి అని వారి అభివృద్ధికి పాటుపడాలని అంటున్నారు. దేశంలో ఎక్కువగా హింసకు గురవుతున్నది మహిళలే అని తద్వారా వారు ఆరోగ్యవంతమైన మానసిక స్థితి లేక నివాస సదుపాయాలు లేక నిరసించి పోతున్నారని అభిప్రాయపడ్డారు. పేదలు, పేదరికం ఈ దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయని వీరి అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి జరుగుతుందని మన ప్రధానమంత్రి వాదన.. 6400 కులాలు, ఆరు మతాలు, 1618 భాషలు, 29 రకాల పండుగలు ఉన్నటువంటి దేశంలో భిన్నత్వ కోణంలోనే కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని పేదరికం, నిరుద్యోగం, ఆదాయ అసమానతలను నిర్మూలించగలం.

# ప్రచారంలో కనిపించని లోకేష్

విజయవాడ, ఏప్రిల్ 18, నారా లోకేష్ పెద్దగా ఎక్కడ కనిపించడం లేదు. కూటమి తరుపున చంద్రబాబుతో పాటు పవన్ ప్రచారం చేస్తున్నారు. మధ్యలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు హోదాలో పురందేశ్వరి హాజరవుతున్నారు. కానీ లోకేష్ మాత్రం హాజరు కావడం లేదు. దీని వెనుక వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ లోకేష్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటే.. ఆయనను ప్రమోట్ చేసేందుకే చంద్రబాబు ప్రయోగిస్తున్నారని ప్రత్యర్థులు ఆరోపించే అవకాశం ఉంది. కూటమి మధ్య సీట్ల సర్దుబాటు ముందు.. ఓ టీవీ ఇంటర్వ్యూలో లోకేష్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే చంద్రబాబే సీఎం అని తేల్చారు. ఇది పెద్ద దుమారానికి దారితీసింది. కాపు సామాజిక వర్గంలో ప్రభావం చూపింది. లోకేష్ ను టార్గెట్ చేసుకుంటూ కూటమి విచ్ఛిన్నానికి ప్రయత్నం జరిగింది. అటువంటి పరిస్థితి తలెత్తకూడదని చంద్రబాబు భావించారు. అందుకే లోకేష్ ను మంగళగిరి కి పరిమితం చేశారన్న ప్రచారం జరుగుతోంది.గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి లోకేష్ పోటీ చేశారు. మంత్రిగా ఉంటూ మంగళగిరిని ఎంచుకున్నారు. అసలు టిడిపి ఆవిర్భావం తర్వాత ఆ పార్టీ ఆ నియోజకవర్గంలో గెలిచింది చాలా తక్కువ. అటువంటి రిస్క్ నియోజకవర్గాన్ని ఎంచుకున్న లోకేష్ మూల్యం చెల్లించుకున్నారు. అయితే పోయిన చోటే వెతుక్కోవాలని భావించారు. గత ఐదేళ్లుగా మంగళగిరిని సొంత నియోజకవర్గంగా భావించి పర్యటనలు చేస్తున్నారు. అయితే లోకేష్ ను మరోసారి మంగళగిరిలో ఓడించాలని జగన్ కృత నిశ్చయంతో ఉన్నారు. రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. అందుకే జగన్ కు ఛాన్స్ ఇవ్వకూడదని లోకేష్ భావిస్తున్నారు. మంగళగిరిలో గెలిచి జగన్ కు సవాల్ విసిరాలని చూస్తున్నారు.అయితే లోకేష్ మంగళగిరి పై పట్టు సాధిస్తూనే.. రాష్ట్రస్థాయిలో పార్టీని సమన్వయ పరుస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 141 అసెంబ్లీ సీట్లలో టిడిపి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా 31 సీట్లు కోల్పోవడంతో.. చాలామంది నేతలుత్యాగాలు చేయాల్సి వచ్చింది. ఎక్కడికక్కడే అసంతృప్తులు బయటపడుతున్నాయి. చాలామంది ఇండిపెండెంట్ గా పోటీ చేయడానికి సిద్ధపడుతున్నారు. ఈ తరుణంలో లోకేష్ విజయవాడ కేంద్రంగా ప్రత్యేక బృందాలను నియమించారు. వారు అసంతృప్తులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నారు. లోకేష్ తో మాట్లాడిస్తున్నారు. ప్రస్తుతం లోకేష్ తరఫున ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మంగళగిరి నియోజకవర్గంలో సమన్వయం చేస్తున్నారు. అటు మంగళగిరి నియోజకవర్గానికి అందుబాటులో ఉంటూనే.. ఎన్నికల వ్యూహాల్లో లోకేష్ తలమునకలై ఉన్నారు. అందుకే లోకేష్ ఎక్కడ బయటకు కనిపించడం లేదని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికైతే లోకేష్ తో ఇబ్బందులు వస్తాయని తెలిసి చంద్రబాబు ప్రచార సభలకు తీసుకెళ్లడం లేదని మాత్రం తెలుస్తోంది

## కన్నారావుతో సహా ఐదుగురి మీద కేసు

రంగారెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దగ్గరి బంధువు కన్నారావు తో సహ ఐదుగురిపై కేసు నమోదు అయింది. ? గెస్టౌస్లో నిర్బంధించి, కొట్టి 60 లక్షలనగదు, 97 తులాల బంగారం దోపిడీ చేసినట్లు పిర్యాదు. బిందు మాధవి అలియాస్ నందిని చౌదరి అనే మహిళతో కలిసి చేసిన అరాచకం ఇది. న్యాయం కోసం కన్నరావు వద్దకు సాఫ్ట్ వేర్ ఉద్యోగి విజయ వర్ధన్ రావు వెళ్లాడు. అతడి వద్ద నగలు..నగదు ఉన్నాయ్ అని తెల్సుకుని నందిని చౌదరి స్కెచ్ వెసింది కన్నారావు, శ్యామ్ ప్రసాద్ లతో కలిసి పక్కా ప్లాన్ వూసింది టాస్క్ ఫోర్స్ అధికారి భుజంగ రావు . ఏసిపి కట్టా సాంబయ్య తమకు క్లోజ్ అంటూ బెదిరింపులకు దిగారు. బాధితుడి ఫిర్యాదుతో బంజారాహిల్స్ పోలీసులు కన్నారావుతో సహా ఐదుగురిపై కేసు నమోదు చేసారు.

## రామనవమి ఊరేగింపులో విద్యుత్ షాక్ ,ఒకరు మృతిపది మందికి గాయాలు

పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లి మండలం రామిరెడ్డి పల్లె లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో స్వామి వారిని ఊరేగిస్తుండగా విద్యుత్ షాక్ తగిలి విషాదం నెలకొంది. గురువారం ఉదయం తెల్లవారుజామున సంఘటన జరిగినది. చంద్రశేఖర్ రెడ్డి అనే వ్యక్తి మృతి చెందాడు. మరో 10 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. కొంత మంది ని మెరుగైనచికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు

# తమిళనాడులోనే రాహుల్ కి మద్దతు...

# దేశవ్యాప్తంగ మోడీనే కోరుకుంటున్న జనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 2024 లోక్‌సభ ఎన్నికల తేదీ ప్రకటించగానే ఈసారి ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? ఎవరు ఓడిపోతారు అనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇంతలో డెయిలీ హంట్ ఒక సర్వే నిర్వహించింది. ఓ వైపు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుంటే, మరోవైపు ఏ పార్టీ అధికారంలోకి రావాలి, తాము ఎన్నికునే అభ్యర్థి ఎవరు అన్న దానిపై జనం కూడా లెక్కలేసుకుంటున్నారు. ప్రజల నాడిని తెలుసుకునేందుకు ప్రయత్నించింది. ఇందుకోసం 11 భాషా ప్రాతిపదికన దాదాపు 77 లక్షల మందిని ఇంటర్వ్యూ చేశారు. వీరందరినీ వివిధ రకాల ప్రశ్నలు అడిగారు. దాని ఆధారంగా ఒక నివేదికను రూపొందించారు.రాష్ట్రాల వారీగా గణాంకాలను పరిశీలిస్తే ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, గుజరాత్, బీహార్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కేరళ, హర్యానా వంటి చాలా రాష్ట్రాలు నరేంద్ర మోదీని ప్రధానిగా కోరుకుంటున్నాయి. అదే సమయంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని తమిళనాడు ప్రజలు కోరుకుంటున్నారు. ఆయనను 44.1 శాతం మంది ప్రజలు ఎన్నుకున్నారు. 43.2 శాతం మంది ప్రజలు నరేంద్ర మోదీతో ఏకీభవిస్తున్నారుదేశంలో మళ్లీ నరేంద్ర మోదీ ప్రభుత్వమే ఏర్పడుతుందని సర్వేలో 64 శాతం మంది విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సర్వే ప్రకారం దేశ తదుపరి ప్రధానమంత్రి పదవికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. 64 శాతం మంది ప్రజలు ప్రధాని పదవికి ప్రధాని మోదీని ఇష్టపడగా, 21.8 శాతం మంది కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీకి ప్రాధాన్యత ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు 4.3 శాతం, పశ్చిమ బెంగాల్‌కు చెందిన మమతా బెనర్జీకి 1.3 శాతం, ఇతరులకు 8 శాతం ఓట్లు వచ్చాయి. 64 శాతం మంది ప్రజలు దేశంలో మరోసారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడుతుందని నమ్మకంగా ఉన్నారని, బీజేపీ గెలుస్తుందని చెప్పారు . ఈసారి కూడా దేశంలోని చాలా ప్రాంతాల్లో బీజేపీ వ్యతిరేకతను తుడిచిపెట్టేస్తుంది. కర్ణాటకలో 72 శాతం మంది ప్రజలు 2024లో ఎన్డీయే గెలుస్తుందని సర్వేలో తేలింది. కేవలం 20 శాతం మంది మాత్రమే భారత కూటమిని విజయపథంలో నడిపించారు. అలాగే మహారాష్ట్రలో 58 శాతం మంది బీజేపీకి అనుకూలంగా, 33 శాతం మంది భారత కూటమికి అనుకూలంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడులో ఈ సంఖ్య 50-50గా ఉంది. రెండు కూటములకు 45 శాతం ఓట్లు వస్తాయి. తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో 65 శాతానికి పైగా ఎన్‌డీఏకు అనుకూలంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, 25 శాతానికి పైగా భారత కూటమికి అనుకూలంగా ఉన్నారు. ఒడిశాలో బీజేపీ గెలుస్తుందని అన్నారు. సర్వేలో, ఒడిశాలో అత్యధికంగా 74 శాతం మంది ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో భారత కూటమి విజయం సాధిస్తుందని రాష్ట్రంలో కేవలం 10 శాతం మంది మాత్రమే విశ్వసిస్తున్నారు. ఈ సర్వేలో బీజేపీకి ఢిల్లీ ప్రజల స్పందన అంతగా లేదు. ఢిల్లీలో మొత్తం 7 సీట్లు గెలుస్తామని చెబుతున్న బీజేపీకి 68 శాతం మంది మాత్రమే సానుకూల అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, 23 శాతం మంది బీజేపీకి వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యూత్ ఫస్ట్ చాయిస్ పీఎం మోదీ సర్వే ప్రకారం 45 ఏళ్లు పైబడిన వారిలో 73 శాతం మంది నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాని కుర్చీలో కూర్చోవాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో 18 ఏళ్ల లోపు వారిలో 70 శాతం మంది మోదీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. మనం ఉద్యోగుల గురించి మాట్లాడితే, 71 శాతం మంది నరేంద్ర మోదీని కోరుకుంటున్నారు. అయితే 72 శాతం మంది రిటైర్డ్ వ్యక్తులు మోదీని మళ్లీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారు. ఆర్థికాభివృద్ధిలో మోదీ ప్రభుత్వం ఎంత ప్రభావవంతంగా ఉంది? అన్న విషయంలో.. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక ప్రగతి మెరుగ్గా ఉందని డెయిలీహంట్ సర్వేలో 60 శాతం మంది అంగీకరించారు. మోదీ ప్రభుత్వం దేశ ఆర్థిక వ్యవస్థను చక్కగా నిర్వహించిందని 53 శాతం మంది అభిప్రాయపడ్డారు. అయితే, 21 శాతం మంది తాము మరింత మెరుగ్గా చేయగలిగామని చెప్పారు. ఇందులో కొత్తేమీ లేదని కొందరు అంటున్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో దేశ ఆర్థిక ప్రగతిపై 60 శాతం మంది ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. అదే సమయంలో 22 శాతం మంది ప్రజలు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. డైలీహంట్ ప్రాంతాల వారీగా సర్వే కూడా నిర్వహించింది. ఇందులో మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల దేశంలోని ఏ ప్రాంతం ప్రభావితమైందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. ప్రతిస్పందనగా, 64 శాతం ఉత్తర భారతీయులు సంతోషంగా ఉన్నారు. తూర్పు, పశ్చిమ భారతదేశంలో కూడా దాదాపు 63 శాతం మంది సంతోషం వ్యక్తం చేశారు. అయితే, దక్షిణ భారతీయులు తక్కువ సంతృప్తితో ఉన్నారు కేవలం 55 శాతం మంది మాత్రమే అనుకూలత వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రధాని మోదీ ఆర్థిక విధానాలపై 64 శాతం మంది విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు. రిటైరైన వారిలో 63 శాతం, ఉద్యోగులు 61 శాతం, వ్యాపారులు 55 శాతం, గృహిణుల్లో 54 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డైలీహంట్ నిర్వహించిన వయసుల వారీగా నిర్వహించిన సర్వేలో 18 ఏళ్లలోపు వారిలో 67 శాతం మంది మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు బాగున్నాయని చెప్పారు. అదేవిధంగా 45 ఏళ్లు పైబడిన వారిలో 65 శాతం మంది కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయసున్న వారిలో 57 శాతం మంది మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు బాగున్నాయని వివరించారు. విదేశాంగ విధాన విషయాల్లో మోదీ ప్రభుత్వ పనితీరు ఎలా ఉంది? గత కొన్ని సంవత్సరాలుగా గ్లోబల్ సవాళ్లు పెరిగాయి. కరోనా మహమ్మారి కాకుండా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో సహా అనేక ప్రధాన ప్రపంచ సవాళ్లు ఉద్భవించాయి. వీటన్నింటి నడుమ నరేంద్ర మోదీ ప్రభుత్వ గ్లోబల్ పాలసీపై జరిపిన సర్వే ద్వారా విదేశాంగ విధానంలో ప్రభుత్వం ఎంతవరకు విజయం సాధించిందో తెలుసుకునే ప్రయత్నం జరిగింది. మోదీ ప్రభుత్వం చాలా బాగుందని 64 శాతం మంది అభివర్ణించగా, 14.5 శాతం మంది విదేశాంగ విధానం బాగుండేదని అభిప్రాయపడ్డారు. దాదాపు 11 శాతం మంది ఈ అంశంపై తటస్థంగా ఉన్నారు. వృత్తి ప్రాతిపదికన మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానంతో ఏ తరగతికి కోపం ఎక్కువ, ఏ తరగతి సంతోషంగా ఉంది ? అన్న విషయానికి వస్తే, 60 శాతానికి పైగా ఉద్యోగుల, వ్యాపారులు, విద్యార్థులు, పదవీ విరమణ పొందిన వర్గాలు మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానం పట్ల సంతృప్తి చెందారు. అయినప్పటికీ గృహిణులు ఈ విషయంలో కొంచెం అసంతృప్తి చెందారు. ఈ వర్గంలో దాదాపు 58 శాతం మంది మాత్రమే ప్రభుత్వ విదేశాంగ విధానం మంచిదని భావిస్తున్నారు. సర్వే ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారో తెలుసుకునే ప్రయత్నం కూడా చేశారు. సర్వేలో దాదాపు 54 శాతం మంది ప్రజలు మోదీ ప్రభుత్వం పట్ల చాలా సంతోషంగా ఉండగా, దాదాపు 25 శాతం మంది ప్రభుత్వం పట్ల సంతోషంగా లేరు. ఈ అంశంపై 15 మందికి పైగా తటస్థంగా ఉన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న

## -నేడు ఆయన వర్ధంతి



గౌతు లచ్చన్న భారతదేశంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళాడు. ప్రకాశం పంతులు, బెజవాడ గొపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు. చిన్న రాష్ట్రాలు కావాలన్నాడు. తెలంగాణా కొరకు మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపాడు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడాడు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో పనిచేశాడు. సర్దార్ గౌతు లచ్చన్న ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్ధానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు 8 వ సంతానంగా పుట్టాడు. లచ్చన్న తాత, తండ్రులు గౌడ కులవృత్తే వారికి కూడుబెట్టేది. ఈతచెట్లను కోత వేసి కల్లు నుత్పత్తి చేయడం, అమ్మడం చుట్టు ప్రక్క గ్రామాల్లో గల కల్లు దుకాణాలకు కల్లు సరఫరా చేయడం వారి వృత్తి. మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చాడు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపాడు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశాడు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. వివిధ పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చాడు. మన దేశంలో సర్దార్లంటే ఇద్దరే. ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయి, మరొకరిది రాష్ట్ర స్థాయి. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమిందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా మంచి మనిషీ ప్రజాహృదయాలలో ఆయన స్థానం చెక్కు చెదరనిది. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్ను మూశాడు.

## బస్టాండ్ లో నిలువు దోపిడి

కరీంనగర్, ఏప్రిల్ 18తెలంగాణలో హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్దది కరీంనగర్ బస్టాండ్ అని తెలిసిందే. మరి అలాంటి కరీంనగర్ బస్టాండ్లో ప్రయాణికుల నుంచి వ్యాపారస్తుల నిలువు దోపిడి సాగుతుందా...? అంటే అవునని వినిపిస్తోంది. కరీంనగర్ బస్టాండ్ మీదుగా రోజూ కొన్ని వందల బస్సులు వెళుతూ ఉంటాయి. నిత్యం వేలాదిమంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్లేవారు ప్రేమ్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకుంటారు. బస్సుల కోసం వేచి చూసే ఆ ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండులో కొనే నీళ్ల నుంచి ఆహార పదార్థాల వరకూ వారిని నిలువు దోపిడీ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మార్పీ కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ ప్రయాణికులను మోసం చేస్తున్నారు. నాసిరకమైన తినుబండారాలను విక్రయిస్తూ ప్రయాణికుల ఆరోగ్యంతో సైతం ఆడుకుంటున్నారని ఆరోపణలున్నాయి. ఇదేంటి అని ప్రశ్నిస్తే నాకు తెలియదు, ఓనర్‌ను అడగాలని షాపుల్లోని వారు చెబుతున్నారు. కరీంనగర్ బస్టాండ్ లోని దుకాణాల్లో అధిక వసూళ్లు, నాసిరకమైన అమ్మకాలపై ఏబీపీ దేశం స్పెషల్ స్టోరీ...కరీంనగర్ బస్టాండ్ లో మొత్తం 40 వరకు దుకాణాలు ఉండగా ప్రతిరోజూ సుమారు వందల బస్సులు వేల ట్రిప్పులు వేస్తుంటాయి. నిత్యం రెండు లక్షలకు పైగా ప్రయాణికులు ప్రయాణం సాగిస్తుంటారు. ఈ బస్టాండ్ లోని దుకాణాలలో వాటర్ బాటిల్స్, సమోసాలు, మిర్చీలు, చిప్స్, బిస్కెట్ ప్యాకెట్లు ఇతర తిను బండారాలు సహా కూల్ డ్రింక్స్ విక్రయిస్తుంటారు. అసలే వేసవికాలం కావడంతో బస్సుల కోసం వేచి చూసే ప్రయాణికులు లైట్ స్నాక్స్ తీసుకుందామని తిను బండారాలు కొన్నా, దాహంగా ఉందని కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్ కొన్నా.. అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మరోవైపు నాసిరకమైన ఉత్పత్తులను విక్రయిస్తూనే ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కొరిక్యల గ్రామానికి చెందిన ఓ ప్రయాణికుడు సిద్ధిపేటకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో దాహం వేసి కరీంనగర్లోని బస్టాండ్ లో కూల్ డ్రింక్ తీసుకున్నాడు. కానీ ఎమ్మార్పీ కంటే పది రూపాయలు ఎక్కువ తీసుకుంటున్నారు. అదేంటి అని అడిగితే ఇక్కడ ఇలాగే విక్రయిస్తామని దుకాణదారుడు అన్నారని ప్రయాణికుడు తెలిపారు.

మరో ప్రయాణికుడు కరీంనగర్ నుంచి హైదరాబాదుకు వెళ్లే తన స్నేహితులను బస్సు ఎక్కించేందుకు వచ్చాడు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో బస్టాండ్ లోని ఓ షాపు వద్దకు వెళ్లి మూడు కూల్ డ్రింక్స్ తీసుకోగా ఒక్కో దానిపై పది రూపాయలు ఎక్కువ తీసుకున్నారని తెలిపారు.

## భారతదేశ తొలి అంతరిక్ష ఉపగ్రహం ఆర్యభట్ట


## -సోవియట్ భూభాగం నుంచి ప్రయోగించింది ఈరోజే

ఆర్యభట్ట భారతదేశం తయారుచేసిన మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం. ప్రాచీన భారత ఖగోళశాస్త్రవేత్త, గణితశాస్త్రజ్ఞుడు, జ్యోతిష్కుడూ అయిన ఆర్యభట్ట జ్ఞాపకార్థం ఈ ఉపగ్రహానికి ఆర్యభట్ట అని నామకరణం చేసారు.

1975 సంవత్సరం నాటికి భారతదేశానికి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టే సాంకేతిక విజ్ఞానం అందుబాటులో లేదు. అందువలన అప్పటికి భారతదేశానికి మిత్రదేశమైన సోవియట్ యూనియన్ సహకారంతో వారి దేశంలోని అతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించారు. అంతరిక్ష విజ్ఞానంలో పరిణతి, అభివృద్ధి సాంధించటం కోసం, ఆర్యభట్ట ఉపగ్రహాన్ని భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) తయారు చేసింది. ఆర్యభట్ట ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ లోని కాపుస్తిన్న్ యార్ లోని అంతరిక్ష వాహన ప్రయోగ కేంద్రం నుండి కాస్మోస్-3యం అనే ఉపగ్రహ వాహక రాకెట్ సహాయంతో 1975 ఏప్రిల్ 19 న విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టారు.

ఈ ఉపగ్రహ ప్రయోగం నిమిత్తమై ఇండియా, సోవియట్ యూనియన్ మధ్య యు ఆర్ రావు సారథ్యంలో 1972 లో అంగీకారం కుదిరింది. ఉపగ్రహం ప్రయోగించినందుకు ప్రతి ఫలంగా సోవియట్ యూనియన్ భారత రేవుల నుండి, ఓడల నుండి లాచింగ్ వాహనాల జాడలు పట్టుటకు (ట్రాకింగు) వారికి భారతదేశం అనుమతి ఇచ్చింది.

96.46 నిమిషాల ప్రదక్షిణ కాలం పట్టు కక్ష్యలో, 611 కిలోమీటర్ల అపోజీ (భూమినుండి ఎక్కువదూరం), 568 కిలోమీటర్ల పెరిజీ (భూమినుండి దగ్గరిదూరం) ఎత్తులో, 50.6 డిగ్రీల ఏటవాలులో ఉండే కక్ష్యలో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. ఈ ఉపగ్రహ ప్రయోగ ఉద్దేశం ఎక్సు కిరణాల అధ్యయనం , భౌతిక, రసాయనిక విధానాధ్యయనం, సూర్య



సంబంధిత విజ్ఞాన అధ్యాయనం. ఈ ఉపగ్రహం 1.5 మీటర్ల వ్యాసంతో, 26 పార్శ్వాలు కలిగి ఉంటుంది. ఉపగ్రహపు పైని, క్రింది భాగాలు మినహాయించి అన్ని పార్శ్వాల మీద సౌర ఫలకాలు అమర్చారు. ప్రయోగించిన నాలుగు రోజుల తరువాత, 60 ప్రదక్షణలు పూర్తయిన తరువాత, ఉపగ్రహంలో విద్యుదుత్పత్తిలో లోపం వలన, ఇది పనిచెయ్యడం మానివేసింది. సోవియట్ యూనియన్ మీడియా వార్తల ప్రకారం ఈ ఉపగ్రహం అటు తరువాత కూడా కొంతకాలం వరకు పనిచేసి సమాచారాన్ని పంపినట్లు తెలుస్తున్నది. ఈ ఉపగ్రహం తిరిగి 1992 ఫిబ్రవరి 11 న భూవాతావరణంలో ప్రవేశించింది.

17 టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పర్యటన

కర్నూలు

కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 19 తేదీన ప్రజాగళం పేరుతో పర్యటించనున్నారు. అందులో భాగంగా టిడిపి అభ్యర్థి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలోజాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చౌదరి, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి సోమశిట్టి వెంకటేశ్వర్లు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తదితర జిల్లా నాయకులు హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు.

టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్క రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ 19వ తేదీ ఆలూరు నియోజకవర్గం లో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారు అయిందని, ప్రతి టిడిపి కార్యకర్త దాదాపు 50 వేల మందిని పాల్గొనేలా చూడాలని కోరారు. నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం యాత్రను జయప్రదం చేయాలని కోరారు, హెలీపాడ్ స్థలం నుంచి బయలుదేరి ఆలూరు అంబేద్కర్ సర్కిల్లో బహిరంగ సభలో నారా చంద్రబాబు నాయుడు మాట్లాడతారన్నారు.. ఆలూరు నియోజకవర్గం ప్రజలందరూ ప్రజాగళం యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## అభ్యర్థుల మార్పు

హైదరాబాద్, ఏప్రిల్ 18తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసుకుని ప్రచార రంగంలో తలమునకలయ్యాయి. కానీ పలు స్థానాల్లోఅభ్యర్థుల మార్పుపై జోరుగా ప్రచారం సాగుతోంది. అందరికంటే ముందే క్యాండిడేట్స్‌ను ఖరారు చేసిన బీజేపీ కూడా కొన్ని స్థానాల్లో అభ్యర్థులపై పునరాలోచన చేస్తోందట. ఇంతకీ అంతలా అభ్యర్థిని మార్చే యోచన ఎందుకొచ్చింది..? ఏ స్థానాల్లో అభ్యర్థులు ఫిట్ అవడం లేదు..?డబుల్ డిజిట్ టార్గెట్‌తో ముందుకెళ్తోంది కమలదళం. సుదీర్ఘ కసరత్తు తర్వాత బలమైన అభ్యర్థులతో జాబితాలు విడుదల చేసింది. అయితే ఇందులో రెండు మూడు చోట్ల అభ్యర్థులను మార్చాలంటూ పార్టీలో డిమాండ్ వినిపిస్తోంది. ప్రకటించిన అభ్యర్థుల తీరుతో కూడా మార్పు అనివార్యమయ్యేలా ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. పెద్దపల్లి క్యాండేట్‌పై పార్టీ హైకమాండ్ పునరాలోచనలో ఉన్నట్లు చెబుతున్నారు. అంతేకాదు ఖమ్మం, నల్గొండ లోక్ సభ అభ్యర్థులను కూడా మారుస్తారంటూ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజాదరణ ఉన్నవారు, బలమైన నాయకులను ఎన్నికల బరిలోకి దించాలని ఈసారి వ్యూహాత్మకంగా వ్యవహరించింది కమలంపార్టీ. కొన్ని స్థానాల్లో వేరే పార్టీ నేతలను చేర్చుకుని మరీ పదిహేడు సీట్లకు అభ్యర్థులను ఖరారు చేసింది. పెద్దపల్లిలో కూడా కాస్త స్ట్రాంగ్ లీడర్ కావాలని కాంగ్రెస్ నుంచి గోమాస శ్రీనివాస్‌ని చేర్చుకుని టికెట్ ఇచ్చింది. ఆయన ఇప్పటిదాకా ఆయన పెద్దగా ప్రచారం చేసినట్లు కానీ, పార్టీ శ్రేణులను కలిసిన దాఖలాలు కానీ లేవు.


# బీఎస్పీ నుంచి బరిలోకి మందా

మహబూబ్ నగర్, ఏప్రిల్ 18 మందా జగన్నాథం.. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో పరిచయం అక్కరలేని పేరు. ఏకంగా నాలుగు సార్లు ఈ స్థానం నుంచి ఎంపీగా గెలిచి రికార్డు సృష్టించారు. పార్టీలు ఏవైనా గెలుపు తనదే అన్న రీతిలో నాడు రాజకీయాలు చేసేవాడు. కానీ రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత గులాబీ పార్టీ నుంచి పోటి చేసి ఓటమి పాలయ్యారు. అంతే పరిస్థితులు మొత్తం మారిపోయి. టికెట్ కోసం పార్టీలు మారినా కనీసం ఏ ఒక్క పార్టీ కనికరించలేదు. 1996లో తొలిసారి తెలుగుదేశం పార్టీ నుంచి నాగర్ కర్నూల్ ఎంపీగా మందా జగన్నాథం పార్లమెంటులో అడుగుపెట్టారు. అనంతరం 1999 నుంచి వరుసగా మూడు సార్లు విజయం సాధించి తిరుగులేని నేతగా ఎదిగారు. మొత్తం మూడు సార్లు టీడీపీ నుంచి గెలుపొందితే, 2009లో మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు మందా జగన్నాథం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన ఎంపీ ఎన్నికల్లో నాటి టీఆర్ఎస్ అభ్యర్థిగా మాత్రం మందా ఓడిపోవడం ఆయన పొలిటికల్ కెరీర్‌కు కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇక, 2019లో మాత్రం మందా జగన్నాథంను కాదనీ పోతుగంటి రాములుకు గులాబీ బాస్ కేసీఆర్ టికెట్ కేటాయించారు. దీంతో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. అయితే మధ్యలో ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా కేసీఆర్ అవకాశం కల్పించినప్పటికీ, అసంతఈప్తిని మాత్రం వీడలేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నుంచి కుమారుడికి లేదా తనకు టికెట్ కేటాయించాలని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. అయితే ఇద్దరికి కాకుండా విజేయుడుకు గులాబీ బాస్ బీ ఫామ్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఎంపీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ టికెట్ ఆశించారు. పార్టీ అధిష్టానం మల్లు రవికి టికెట్ ప్రకటనతో ఆయన మరోమారు ఆలోచనలో పడిపోయారు. ఏది ఏమైనా ఈసారి ఎంపీ ఎన్నికల బరిలో నిలవాలని నిర్ణయించకున్నారు. బీఎస్పీ తరఫున ఎన్నికల క్షేత్రంలో నిలవాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో బీఎస్పీ అధినేత్రి మాయవతి అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లో పార్టీ నుంచి టికెట్ తెచ్చుకుని తిరిగి సొంత నియోజకవర్గానికి వస్తారని ఆయన అనుచరులు చెబుతున్నారు. పార్టీలు టికెట్ ఇవ్వకపోయిన డెబ్బై ఏళ్ల వయసులో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు మందా జగన్నాథం. అయితే బీఎస్పీ తరఫున బరిలో దిగితే మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థిగా కొనసాగుతున్న ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కు నష్టం జరుగుతుందని నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. మందా పోటీతో ఓట్లు చీలే అవకాశం ఉంటుందని అన్ని పార్టీల క్యాడర్ చర్చించుకుంటుంది. అలా జరిగితే ఎవరూ విజేతగా నిలుస్తారోనని టెన్షన్ కనిపిస్తోంది

# కేటీఆర్ కు ఫ్రస్టేషన్....

హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రతిపక్షం అంటే హుందాగా ఉండాలి. ప్రభుత్వం చేసే తప్పుల్ని ఎత్తిచూపాలి, అవసరమైతే సలహాలు ఇవ్వాలి. అదే పనిగా బురద జల్లే ప్రయత్నం చేస్తే అసలుకే ఎసరు తప్పదు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నాయి పార్టీలు. గెలుపే లక్ష్యంగా ఎవరికి వారు వ్యూహాల్లో ఉన్నారు నేతలు. అయితే, మాజీ మంత్రి కేటీఆర్ తీరు మాత్రం చర్చనీయాంశంగా మారింది. ఈమధ్య ఏ కార్యక్రమంలో పాల్గొన్నా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. తాజాగా ఆదిలాబాద్ పర్యటనకు వెళ్లిన ఆయన అదే పంథాను కొనసాగించారు. కాంగ్రెస్ ఓ విష సర్పం అంటూ రెచ్చిపోయారు. కేసుల భయంతో సీఎం త్వరలోనే బీజేపీలో చేరతారని జోస్యం చెప్పారు. అంతేకాదు, ఆయనతోపాటు 25-30 మంది ఎమ్మెల్యేలను తీసుకుపోతారని అన్నారు. ఎంపీ ఎన్నికల తర్వాత ఇది జరుగుతుందని చెప్పారు. కేటీఆర్ వ్యాఖ్యలు విన్న కాంగ్రెస్ నేతలు ఈ ఏడాది ఇదే అతిపెద్ద జోక్ అంటూ సెటైర్లు వేస్తున్నారు. ఇంతకుముందు కూడా రాహుల్ గాంధీకి ఎన్నికల ఖర్చు కోసం రూ. 2,500 కోట్లు పంపండం కోసం బిల్డర్లు, రియల్టర్లను సీఎం బెదిరించి ఆ సొమ్ము వసూలు చేసి అధిష్టానానికి పంపారని అన్నారని, అది నిజం అనే భ్రమలో బీఆర్ఎస్ వాళ్ళు ప్రచారం చేసేలోపే, మళ్ళీ బీజేపీలోకి రేవంత్ రెడ్డి అని మాట్లాడుతున్నారని సెటైర్లు వేస్తున్నారు. ఒకదానికి ఒకటి పొంతన లేకుండా ఉన్న కేటీఆర్ మాటలు ఆయన తెలివి తక్కువ తనాన్ని బయటపెడుతున్నాయని ఎద్దేవ చేస్తున్నారు. అంతేకాదు, తెలంగాణ వాళ్ళ కన్నా ఆంధ్రా వాళ్లే నయం అంటున్న కేటీఆర్, అసలు తెలివి ఉండే మాట్లాడుతున్నారా? అంటూ చురకలంటిస్తున్నారు హస్తం నేతలు. కవిత అరెస్ట్, పార్టీలో వలసలు, ఫోన్ ట్యాపింగ్ కేసు ఇలా అన్ని వరుసగా జరుగుతుండడం కేటీఆర్ ఫ్రస్టేషన్ పీక్స్‌కు చేరినట్టుగా అనిపిస్తోందని అంటున్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ఎదుట ఆత్మహత్య యత్నం చేసిన గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు




వనపర్తి గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్రాతి గణేష్ గౌడ్ గురువారం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసాడు. పదిపది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో యెన్నో కష్టాలు పడి, యెంతో కోల్పోయి , యెన్నో కేసులు అనుభవించి కాంగ్రెస్ పార్టీ ని కాపాడుకుంటూ వచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని పార్టీ లో చేరి , టికెట్ తెచ్చుకుని పార్టీ గుర్తు మీద గెలిచి , మళ్లీఅధికారంలో కూర్చున్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులని మాకు ఏలాంటి సమాచారం లేకుండా చేర్చుకుంటున్నారు. , కాంగ్రెస్ పార్టీ లో ప్యారషూట్ వాళ్లకు రాజ్యంగా మారింది అని అయన ఆరోపించారు. అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు చివరికు ఆత్మహత్యనే దిక్కు అని అన్నారు, కాంగ్రెస్ పార్టీకి పని చేసిన నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే మెగారెడ్డి ఇంటిని ముట్టడించి ఆవేదన వ్యక్తమ్ చేసారు. ఎమ్మెల్యే ముందు ఒంటి మీద పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించారు

## నల్గొండలో ప్రమాదం..
## సినీనటుడు రఘుబాబు కారు ఢీకొని బీఆర్ఎస్ నాయకుడి దుర్మరణం

నల్గోండసినీనటుడు రఘుబాబు కారు ఢీకొనడంతో బీఆర్ఎస్ నాయకుడు సందినేని జనార్ధన్రావు దుర్మరణం చెందారు. నార్కట్పల్లి -అద్దంకి రహదారిపై నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బీఆర్ఎస్ నల్గొండ పట్టణ కార్యదర్శి సందినేని జనార్దనరావు(48) అక్కడి శ్రీనగర్ కాలనీలో ఉంటున్నారు. బుధవారం సాయంత్రం జనార్దనరావు వాకింగ్ కోసం సమీప లెప్రసీ కాలనీలో ఉన్న తన వ్యవసాయ క్షేత్రానికి బైక్పై బయలుదేరారు. వ్యవసాయ క్షేత్రం వద్ద యూటర్న్ తీసుకుంటున్న తరుణంలో హైదరాబాద్ నుంచి గుంటూరుకు కారును స్వయంగా నడుపుతూ వెళ్తున్న రఘుబాబు..వెనక నుంచి బైక్ను ఢీకొన్నారు. దీంతో, జనార్ధన్రావు ఎగిరి డివైడర్ పై పడ్డారు. తల, ఛాతి భాగంలో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. జనార్ధన్రావు భార్య నాగమణి ఫిర్యాదు మేరకు రఘుబాబును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. అనంతరం పూచీకత్తుపై షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసినట్టు చెప్పారు.

# రేవంత్ బూట్లు తుడుస్తున్న కోమటిరెడ్డి సోదరులు

నల్గోండ కోమటిరెడ్డి బ్రదర్స్ మీద నిప్పులు చెరిగారు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి. పదవులు కాపాడుకోవడానికి అన్న, మంత్రి పదవి కోసం తమ్ముడు కలిసి రేవంత్ బూట్లు తుడుస్తున్నారంటూ దుయ్యబట్టారు. కోమటిరెడ్డి బ్రదర్స్ నల్లగొండ జిల్లాకు పట్టిన శని.. రాజకీయాలను వ్యాపారమయం చేశారు.. వాళ్ళకు విలువలు లేవన్నారు. కేసీఆర్ అనుభవం ముందు వీరంతా లిల్లి పుట్స్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు జీవితకాలం వెతికినా.. కేసీఆర్ కు వెంట్రుక పీకలేరన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్ బిజెపి లోకి వెళ్ళడం ఖాయమని వారి సొంత పార్టీ ఎంఎల్ఏ లు చెప్తున్నారన్నారు. నేను ప్రజా సమస్యల మీద పోరాటం చేసి జైలుకు వెళ్తే.. కోమటిరెడ్డి బ్రదర్స్ దొంగల్లా జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ను చూసి కోవెల్స్ సైతం సిగ్గు పడతాడని గోబిల్స్ రికార్డును బ్రేక్ చేసిన ఘనత వీరికే దక్కిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు.

## రహదారిని దిగ్బంధించిన మావోయిస్టులు

దంతేవాడ ఛత్తీస్ గడ్ రాష్ట్రం దంతెవాడలో చిందనార్-తుమ్రిగుండ రహదారిని మావోయిస్టులు దిగ్బంధించారు. ఛింద్నార్ క్యాంపు నుంచి పహుర్నార్ చౌక్, ఛోటే కర్కా, చెర్పాల్, తుమ్రిగుండ వరకు పలు చోట్ల మావోయిస్టులు రాళ్లు, బ్యానర్ పోస్టర్లు వేసారు. రోడ్డును దిగ్బంధించారు. రోడ్డుపై రాళ్లు, నేమ్ ప్లేట్లతో దిగ్బంధం చేసారు. బర్సూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, చిద్నార్ సిఆర్పిఎఫ్ భద్రతా బలగాల బృందం రోడ్డును పునరుద్ధరించే పనిలో నిమగ్నం అయ్యారు.

# సండే..నాన్ వెజ్ లవర్స్ కు షాక్..

హైదరాబాద్, ఏప్రిల్ 18 ఆదివారం వచ్చిందంటే ఇళ్లలో నాన్ వెజ్ వంటల ఘుమఘుమలాడుతుంటాయి. ఇక హైదరాబాద్ లో అయితే ఆదివారం చికెన్, మటన్ షాపుల ముందు రద్దీ కనిపిస్తుంది. వారం అంతా డ్యూటీలు, ఇతర పనులతో బిజీ బిజీగా ఉండే నగర వాసులు ఆదివారం... ఓ ముక్క, అలవాటుంటే సాయంత్రం ఓ చుక్క వేసుకుంటారు. దీంతో ముఖ్యంగా ఆదివారం నాన్ వెజ్ విక్రయాలు అధికంగా ఉంటాయి. కానీ హైదరాబాద్ వాసులకు ఓ చిన్న బ్యాడ్ న్యూస్... ఏంటంటే వచ్చే ఆదివారం(ఏప్రిల్ 21)న సిటీలో నాన్ వెజ్ దొరకదు. చికెన్, మటన్, ఇతర నాన్ వెజ్ విక్రయాలు ఉండవు.

కారణంగా ఏంటంటే...మహావీర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని కబేళాలతో పాటు అన్ని మాంసం దుకాణాలను వచ్చే ఆదివారం మూసివేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ ఉత్తర్వులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలతో ఆదివారం మాంసం దుకాణాలు మూతపడనున్నాయి. జైనులకు మహావీర్ జయంతి చాలా ముఖ్యమైన పండుగ. జైనులు జరుపుకునే పండుగలలో మహావీర్ జయంతి చాలా ముఖ్యమైనది. అహింసను ప్రబోధించిన జైన మత ప్రచారకుడు, వర్ధమాన మహావీరుడి జయంతిని ప్రతిసంవత్సరము చైత్ర మాసంలో ఘనంగా జరుపుకుంటారు. 36వ ఏట సన్యాసాన్ని స్వీకరించిన వర్ధమానుడు.. 12 ఏళ్ళ పాటు తపస్సు చేసి మహావీరుడుగా జైనమత ప్రచారకుడయ్యారు. అప్పటికే జైన మతానికి 23 మంది తీర్ధంకరులుగా ఉన్నప్పటికీ మహావీరుడు బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఆ మతానికి సంబంధించిన వివరాలు వెలుగు చూసినట్లుగా చెబుతారు. 32 ఏళ్ళ పాటు అహింసా ధర్మంతో మత ప్రచారం జరిపిన మహావీరుడు 72వ ఏట మరణించారు. జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని కబేళాలతో పాటు మాంసం దుకాణాలను మూసివేయాలని ఆదేశించినట్లు జీహెచ్ఎంసీ రొనాల్డ్ రాస్ తెలిపారు.

హైదరాబాద్ సిటీలో మాంసానికి ఉన్న డిమాండ్ మరే నగరంలోనూ ఉండని సంగతి తెలిసిందే. పెద్ద సంఖ్యలో ఉన్న జనాభాతో పాటు వేలాది సంఖ్యలో ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు కూడా భారీ మొత్తం మాంసం కొనుగోలు చేస్తుంటాయి. ఆదివారం షాపుల మూసివేత కారణంగా వీరికి కాస్త నష్టం ఎక్కువగా ఉండనుంది.

కానీ, ఈ ఉత్తర్వుల గురించి తెలిసిన వారు మాత్రం ముందు రోజే తాజా మాంసాన్ని కొనుగోలు చేసుకొని ఫ్రిడ్జ్ లో నిల్వ చేసుకొని ఆదివారాన్ని యథాతథంగా జరుపుకోనున్నారు. తిరిగి సోమవారం యథావిధిగా కబేళాలు తెరుచుకోవచ్చని కమిషనర్ చెప్పారు. హైదరాబాద్ లోనూ జైనుల సంఖ్య గణనీయంగా ఉండడంతో...మహావీర్ జయంతి నాడు నగరంలో మాంసం విక్రయాలపై ఆంక్షలు విధించింది జీహెచ్ఎంసీ. ఈ నిర్ణయానికి ప్రజలు సహకరించాలని కోరింది. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మాంసం షాపులు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని జీహెచ్ఎంసీ కమిషనర్ హెచ్చరించారు. జీహెచ్ఎంసీ సిబ్బంది ఈ ఉత్తర్వులను అమలు చేయడంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం యథావిధిగా కబేళాలు తెరుచుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# తెలంగాణలో ఫుల్..ఫుల్ గా దావత్...

వరంగల్, ఏప్రిల్ 18, లోక్ సభ ఎన్నికలకు నాలుగు వారాలే మిగిలి ఉంది. సమయం లేదు మిత్రమా ఓటింగ్ సమయం దగ్గర పడుతోంది. దీంతో అప్రమత్తమైన రాజకీయ పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో బిజీగా మారిపోయారు. ముఖ్యంగా గ్రేటర్ జిల్లాల పరిధిలోని మల్కాజ్ గిరి, సికింద్రాబాద్, చేవెళ్ల, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోని అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఒక వైపు పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ మరోవైపు వీలైనంత త్వరగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. ఉదయం ఇతర పార్టీల కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తూ, వారికి కండువా కప్పడం. మధ్యాహ్నం బూత్, గ్రామ, మండల స్థాయి కమిటీలతో ఆత్మీయ సభలు, సమావేశాలు నిర్వహించి, ఎన్నికల్లో గెలుపు కోసం సమాలోచనలు చేయడం. సాయంత్రం ఏడు తర్వాత ముఖ్య అనుచరుల నివాసాలు, గెస్ట్ హౌసులు, ఆఫీసులు, హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లు, ఫాం హౌసుల్లో గెట్ టు గెదర్ పార్టీలు ఏర్పాటు చేయడం నిత్యకృత్యమైంది. కాలనీ, అపార్ట్‌మెంట్, గేటెడ్ కమ్యూనిటీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాలు, ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులను ఆహ్వానిస్తున్నారు. వివిధ రకాల మాంసాహార వంటకాలతో పాటు ఖరీదైన మద్యం బాటిళ్లను సరఫరా చేస్తున్నారు. ఒక వైపు అభ్యర్థి గెలుపునకు ఏ విధంగా కృషి చేయాలనే అంశంపై చర్చిస్తూనే మరో వైపు 'సుక్క-ముక్క'తో ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే చోట ఎక్కువ మంది కూడితే ఎన్నికల కమిషన్‌కు అనుమానం వస్తుందని భావించి, పోలింగ్ బూత్‌ల వారీగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోలీసులకు ఏమాత్రం అనుమానం రాకుండా పుట్టిన రోజు వేడుకల బ్యానర్లను, కేకు, పుష్పగుచ్ఛాలను ఆ ప్రదేశంలో రెడీగా ఉంచుతున్నారు. ఎన్నికల్లో ప్రచారం కోసం బంధువులు, స్వగ్రామాలకు చెందిన వారిని కూడా నియోజకవర్గానికి రప్పించి, వారితో మంతనాలు జరుపుతున్నారు. స్థానికంగా స్థిరపడిన వారి బంధువుల ఓట్లు తమకే పడేలా ప్లాన్ చేస్తున్నారు. కనీసం ఏ ఒక్క రోజు కూడా పలకరించని నేతలు ఏకంగా ఇంటికి, గెస్ట్ హౌస్‌కు, హోటల్‌కు, క్యాంపు ఆఫీసుకు పిలిపించుకుని విజయం కోసం పాటు పడాల్సిందిగా వేడుకుంటున్నారు. బస్తీ లీడర్లు కూడా దీన్ని అవకాశంగా తీసుకుంటున్నారు. అభ్యర్థుల ముందు అనేక ప్రతిపాదనలను పెడుతున్నారు. సామాజిక వర్గం, హోదా, సంస్థాగతంగా ప్రజల్లో తనకు ఉన్న పలుకు బడికి ఓ రేటు నిర్ణయిస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో అభ్యర్థులు వారి డిమాండ్లను అంగీకరిస్తున్నారు. ముఖ్యంగా చేవెళ్ల, మల్కాజ్‌గిరి నియోజకవర్గాల్లోని ద్వితీయ శ్రేణి లీడర్లకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఎన్నికల్లో మద్యం పంపిణీని నియంత్రించేందుకు ఎన్నికల కమిషన్ గట్టి చర్యలే చేపట్టింది. గెట్ టు గెదర్ పార్టీలకు నేరుగా మద్యం సరఫరా చేస్తే పోలీసులు పట్టుకునే అవకాశం ఉండటంతో అభ్యర్థులు ఎవరికీ అనుమానం రాకుండా ముందే తమ అనుచరులు, బంధువులు, బినామీల పేరుతో ఉన్న వైన్స్‌లతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ మేరకు ప్రత్యేకంగా టోకెన్లను కూడా ముద్రించి ఇస్తున్నారు. అభ్యర్థి వెంట రోజంతా తిరిగిన ముఖ్య అనుచరులతో పాటు ఇతర నిర్వాహకులకు సాయంత్రం వేళ టోకెన్లు జారీ చేస్తున్నారు. వీరు ఆయా వైన్ షాపుల వద్దకు వెళ్లి కావాల్సినంత మద్యాన్ని వెంట తీసుకెళ్తున్నారు. ఆత్మీయ సభలు, సమావేశాలకు హాజరయ్యే వారికి కూడా ఇదే విధంగా పంపిణీ చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ జిల్లాలోని వైన్ షాపుల్లోని నిల్వలను ఏ రోజుకారోజు లెక్కిస్తున్నప్పటికీ వీరి లెక్కకు ఏమాత్రం కూడా చిక్కకుండా వ్యవహారం నడుస్తోంది. అంతేకాదు కాలనీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే సమావేశాలకు హాజరయిన సభ్యులను బట్టి బాటిళ్లను, బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు.

# దూరమౌతున్న కేడర్...
# నిలబెట్టుకొనేదలా...

హైదరాబాద్, వరంగల్, ఏప్రిల్ 18, బీఆర్ఎస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తామని అధిష్టానం పదేపదే చెబుతున్నా ఆ దిశగా అడుగు ముందుకు పడటం లేదు. పార్టీకి గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పూర్తిస్థాయి కమిటీలు లేవు.. జిల్లా కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించినా కేడర్‌కు శిక్షణ కార్యక్రమాలు చేపట్ట లేదు. దీంతో పార్టీ కార్యాలయాలన్నీ నిరూపయోగంగానే మారాయని పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ పార్టీ నిర్మాణంపై దృష్టిసారించలేదు. గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయలేదు. దీంతో అధికారం కోల్పోగానే గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నేతలంతా ఇతర పార్టీల్లోకి వలస వెళ్తున్నారు. దీంతో గ్రామస్థాయిలో పార్టీ ఖాళీ అవుతుంది. దీనిని నివారించేందుకు గ్రామస్థాయి నుంచి కమిటీలు, అనుబంధ కమిటీలు వేసి, శిక్షణ కార్యక్రమాలు చేపడితేనే పార్టీ బలోపేతంతో పాటు పునర్ నిర్మాణం జరిగి పార్టీ మనుగడ ఉంటుందని, లేకుంటే కష్టమేనని పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. అయితే పార్టీ అధినేత కేసీఆర్ పార్టీ పటిష్టతకు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది బీఆర్ఎస్ పార్టీని 2001లో స్థాపించారు. నాటి నుంచి 2014వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని కొనసాగించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చింది. కానీ ఏనాడూ కూడా పార్టీ కేడర్ కు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయలేదని పార్టీ నేతలే పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి వచ్చినవారు... పార్టీలో ఉన్నవారితో కలిసి గ్రామస్థాయిలో బలంగా ఉన్నామని చెప్పారు. రెండేళ్ల క్రితం పార్టీ సభ్యత్వాలు సైతం చేసి అత్యధిక సభ్యత్వాలు ఉన్నపార్టీ బీఆర్ఎస్ అని పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. కానీ పార్టీ పటిష్టతపై మాత్రం దృష్టిసారించలేదు. గ్రామశాఖ అధ్యక్షుడిని మాత్రమే నియమించి పూర్తి స్థాయి కమిటీలతో పాటు అనుబంధ కమిటీలను సైతం నియమించలేదని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ అన్ని గ్రామాల్లో కమిటీలు వేయాలని, సోషల్ మీడియా కమిటీని సైతం నియమించి యాక్టీవ్ గా పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదిశగా చర్యలు చేపట్టలేదని సమాచారం. అదే విధంగా మండల, నియోజకవర్గ కమిటీలు కూడా లేవు. అదే విధంగా జిల్లా కమిటీ అధ్యక్షులను మాత్రమే నియమించారు. పూర్తి జిల్లా కమిటీలతో పాటు అనుబంధసంఘాల కమిటీలు వేయలేదు. గతంలో వేసిన కమిటీలే ఇంకా కొనసాగుతున్నాయి. మరోవైపు గ్రామస్థాయి నుంచి పార్టీలో గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్యేకు అనుకూలంగా, మొదటి నుంచి పనిచేస్తున్న వారు మరోవర్గంగా ఉన్నారు. ఎమ్మెల్యే అనుకూలవర్గానికే గ్రామకమిటీ అధ్యక్షుడిగా నియమించడంతో మిగతావారంతా గుర్రుగా ఉండటంతో కొన్ని కమిటీలను వేయలేదని సమాచారం. ఇదే పరిస్థితి నియోజకవర్గ, జిల్లా స్థాయిలో కొనసాగుతోంది. ఆ గ్రూపులే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణమైందని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నూతన రాష్ట్ర కమిటీ కూర్పుపై కసరత్తు ప్రారంభించినప్పటికీ ఎవరికైనా కమిటీలో అవకాశం రాకపోతే వ్యతిరేకత వస్తుందని భావించి వెనక్కి తగ్గినట్లు సమాచారం. ప్రస్తుతం రాష్ట్ర కమిటీలో 67 మంది సభ్యులతో జంబో కమిటీ ఉంది. ఆ కమిటీలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు కీలక సీనియర్ నేతలకు మాత్రమే అవకాశం కల్పించారు. పార్టీ అధ్యక్షుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడితో సహా 20 మంది ప్రధాన కార్యదర్శులు, 33 మంది కార్యదర్శులు, 12 మంది సంయుక్త కార్యదర్శులున్నారు. ఆ కమిటీలో సెక్రటరీ జనరల్‌గా పనిచేసిన కేకే పార్టీ మారారు. సీనియర్ నేతలు మంద జగన్నాథం, కడియం శ్రీహరి, మధన్ రెడ్డి, పి.రాములు, బీబీపాటిల్, కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఇలా పలువురు రాష్ట్రకమిటీలో ఉండగా ప్రస్తుతం వారంతా పార్టీ మారారు. వీరి పోస్టులు ఖాళీ అయ్యాయి.

నూతనంగా కమిటీని వేస్తే తమకు చోటుదక్కుతుందని పలువురు ఆశిస్తున్నారు. కానీ ఆదిశగా చర్యలు చేపడుతారో... లేదో చూడాలి. పార్టీ కేడర్‌ను ఎప్పటికప్పుడు యాక్టీవ్ చేసేందుకు పార్టీ అధిష్టానం అన్ని జిల్లా కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలను నిర్మించింది. నియోజకవర్గాల వారీగా నేతలకు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొంది. నిర్మించిన కార్యాలయాలు నిరూపయోగంగా మారాయి. శిక్షణ మాటలకే పరిమితం అయింది. పార్టీ కేడర్‌కు మార్గనిర్దేశం చేసే నాయకుడే కరువయ్యారని, పార్టీ ఏం చేపడుతుందో అర్థం కావడం లేదని, మనోధైర్యం నింపే పార్టీ నేత కరువయ్యారని పలువురు అభిప్రాయపడుతున్నారు. పార్లమెంట్ సన్నాహక సమావేశాలు కూడా పార్టీ కార్యాలయాల్లో కాకుండా ఫంక్షన్ హాళ్లలో నిర్వహిస్తుండటం శోచనీయం.

# సినిమా



## ఆ తేదీన 'తండెల్' విడుదల..?



అక్కినేని నాగ చైతన్య ప్రస్తుతం తండెల్ అనే మూవీ లో హీరో గా నటిస్తున్న విషయం మన అందరికీ తెలిసిందే. ఈ మూవీ లో మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ వెరీ టాలెంటెడ్ మనీ సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తూ ఉండగా... టాలెంటెడ్ డైరెక్టర్ చందు మండేటి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. గతంలోనే విరి కాంబోలో సవ్యసాచి , ప్రేమమ్ అనే మూవీ లు రూపొందాయి. ఇది వీరి కాంబోలో మూడవ సినిమా. ఇకపోతే చందు మండేటి ఆఖరుగా నిఖిల్ సిద్ధార్థ్హీరో గా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా రూపొందిన "కార్తికేయ 2" అనే సినిమాకు దర్శకత్వం వహించాడు. ఈ మూవీ ఇండియా వ్యాప్తంగా సంచలన విజయాన్ని అందుకుంది. అలా "కార్తికేయ 2" లాంటి భారీ విజయం తర్వాత ఈయన దర్శకత్వం వహిస్తున్న మూవీ కావడం అందులో నాగ చైతన్యహీరో గా నటిస్తూ ఉండడంతో ఈ మూవీ పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇది ఇలా ఉంటే తాజాగా ఈ మూవీ విడుదలకు సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో ఫుల్ గా వైరల్ అవుతుంది. అసలు విషయం లోకి వెళితే ... ఈ మూవీ బృందం ఇప్పటికే ఈ సినిమా విడుదలకు సంబంధించి ఓ క్లారిటీకి వచ్చినట్లు ... అందులో భాగంగా ఈ సినిమాని ఈ సంవత్సరం డిసెంబర్ 21 వ తేదీన విడుదల చేసే ఆలోచనలో ఈ మూవీ బృందం ఉన్నట్లు అందుకు సంబంధించిన అధికారిక ప్రకటనను మరో ఒకటి , రెండు రోజుల్లో ఈ మూవీ యూనిట్ విడుదల చేయబోతున్నట్లు ఓ వార్త వైరల్ అవుతుంది. ఇకపోతే ఈ మూవీ ని గీత ఆర్ట్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాతఅల్లు అరవింద్ అత్యంత భారీ బడ్జెట్ తో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాడు. ఈ మూవీ నుండి ఇప్పటికే ఈ చిత్ర బృందం ఓ వీడియోని విడుదల చేయగా దానికి మంచి రెస్పాన్స్ జనాల నుండి లభించింది.

## అలాంటి ప్రచారాలని అస్సలు నమ్మకండి..!



ప్రస్తుతం తెలుగు సినీ పరిశ్రమలో అద్భుతమైన క్రేజ్ కలిగిన నిర్మాణ సంస్థలలో సితార ఎంటర్టైన్మెంట్ సంస్థ ఒకటి. ఈ బ్యానర్ లో సూర్య దేవర నాగ వంశీ ఇప్పటికే ఎన్నో సినిమాలను నిర్మించాడు.ప్రస్తుతం ఎన్నో మూవీ లను నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ సంవత్సరం ఈ బ్యానర్ నుండి రెండు సినిమాలు విడుదల అయ్యాయి. అందులో మొదటగా సూపర్ స్టార్ మహేష్ బాబు హీరో గా రూపొందిన గుంటూరు కారం సినిమా థియేటర్ లలో విడుదల అయ్యింది. భారీ అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర యావరేజ్ విజయాన్ని అందుకుంది.ఇకపోతే మార్చి 29 వ తేదీన ఈ బ్యానర్ నుండి టిల్లు స్క్వేర్ అనే మూవీ జనాల ముందుకు వచ్చింది. మంచి అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా బ్లాక్ బాస్టర్ టాక్ ను తెచ్చుకొని ఇప్పటికి కూడా థియేటర్ లలో విజయవంతంగా కొనసాగుతుంది. ఇప్పటికే ఈ సినిమా 125 ప్లస్ కోట్ల కలెక్షన్ లను వసూలు చేసింది. ఇంత సక్సెస్ ఫుల్ బ్యానర్ గా కొనసాగుతున్న ఈ సంస్థకు సంబంధించి కొన్ని అబద్ధపు ప్రచారాలు ఈ మధ్య బయటకు వస్తున్నాయి. వాటి గురించి తాజాగా ఈ బ్యానర్ అధినేత అయినటువంటి నాగ వంశీ తాజాగా తెలియజేశాడు. తాజాగా నాగ వంశీ ఓ ఇంటర్వ్యూ లో భాగంగా మాట్లాడుతూ ... మేం నిర్మించే మరియు డిస్ట్రిబ్యూట్ చేసే సినిమాలకు సంబంధించిన ఏవైనా విషయాలను చెప్పాలి అనుకుంటే మేము అఫీషియల్ గా వాటిని అనౌన్స్ చేస్తాం. దయచేసి వదంతుల్ని ఏ మాత్రం నమ్మకండి అని ఈయన సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. అయితే ఈ మధ్య కాలంలో ఎన్టీఆర్ హీరోగా రూపొందుతున్న దేవర సినిమా హక్కులను సీతారా ఎంటర్టైన్మెంట్ బ్యానర్ వారు దక్కించుకున్నట్లు ఓ వార్త వైరల్ అవుతుంది. దాని గురించే నాగ వంశీ ఈ విధంగా స్పందించాడు అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## చీరకట్టులో నేహా శట్టి..!



డీజే టిల్లు సినిమాతో ఫామ్ లోకి వచ్చిన నేహా శెట్టి కి ఇప్పుడున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ విశ్వక్సేన్ హీరోగా నటిస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాతో త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సిద్ధూ జొన్నలగడ్డ తో కలిసి చేసిన డీజే టిల్లు సినిమాలో వీరిద్దరి కెమిస్ట్రీ గురించి ఎంత చెప్పినా తక్కువే. అలా వీరిద్దరి కెమిస్ట్రీ బాగా పండడంతో యువత అంతా ఈ బ్యూటీ కి ఫ్యాన్స్ అయిపోయారు. ఈ సినిమా ఊహించని స్థాయిలో సక్సెస్ అవ్వడంతో ఈ ముద్దుగుమ్మకు సైతం వరుస సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది. అలా నేహా శెట్టి చివరగా నటించిన సినిమా రూల్స్ రంజన్. కిరణ్ అబ్బవరం నటించిన ఈ సినిమా సైతం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. దాంతోపాటు కార్తికేయకి జోడిగా కూడా బెదురు లంక 2012 సినిమాలో సైతం నటించిన ఈమె ఇప్పుడు విశ్వక్సేన్ కి జోడి గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో నటిస్తోంది ఈ బ్యూటీ. అయితే ఇటీవల టిల్లు స్క్వేర్ సినిమాలో సైతం కీలక పాత్రలో నటించిన ఈ ముద్దుగుమ్మ క్రేజ్ మరింత పెరిగిపోయింది. ఇక ఈ సినిమాలో స్నేహ క్యామియో రోల్ లో కనిపించింది. దీంతో మరొకసారి సోషల్ మీడియాలో ఇప్పుడు రాధిక అన్న పేరు ట్రెండింగ్ లో ఉంది. రాధిక అక్క అంటూ ఈ ముద్దుగుమ్మని పిలుస్తూ ఉంటారు ఆమె అభిమానులు. టిల్లు స్క్వేర్ చిత్రంలో కథకి ఆమె పాత్రని బాగానే లింక్ చేశారు. ఈ చిత్రం చూస్తేనే ఆమె ఎలాంటి కామియో రోల్ చేసిందో అర్థం అవుతుంది. ఇటీవల జరిగిన టిల్లు స్క్వేర్ చిత్ర సక్సెస్ మీట్ లో కూడా నేహా శెట్టి మెరిసింది. నేహా శెట్టి ఎక్కడ కనిపించినా గ్లామర్ తో హైలైట్ అవుతోంది. తాజాగా నేహా శెట్టి ఆకర్షించే చీరలో మెరిసింది. గ్రీన్ డిజైనర్ శారీలో నేహా శెట్టి ఎంతో వయ్యారంగా ఫోజులు ఇచ్చింది. నేహా శెట్టి బ్యూటిఫుల్ లుక్ కి నెటిజన్లు ఫిదా అవుతున్నారు.

## రాబిన్‌హుడ్ క్రిస్మస్ కానుకగా రిలీజ్



రాబిన్‌హుడ్ క్రిస్మస్ కానుకగా రిలీజ్వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాబిన్ హుడ్' సినిమాలో హీరో నితిన్ మునుపెన్నడూ లేని తరహా పాత్రలో అద్భుతంగా కనిపించబోతున్నారు. ఆయన గెటప్ నుండి క్యారెక్టరైజేషన్ వరకు నితిన్‌ని పూర్తిగా డిఫరెంట్ క్యారెక్టర్‌లో దర్శకుడు ప్రెజెంట్ చేస్తున్నారు. అతన్ని దొంగగా పరిచయం చేసిన టీజర్ హాస్యభరితంగా ఉండగా, బర్త్ డే గ్లిమ్స్ పూర్తి యాక్షన్ ప్యాక్డ్‌గా ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత స్థాయి నిర్మాణ, సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే, ఈ సినిమాని డిసెంబర్ 20న విడుదల చేయాలని మేకర్స్ డిసైడ్ అయ్యారు. క్రిస్మస్ సెలవులు, ఆ తర్వాత న్యూ ఇయర్ సెలవులు ఈ సినిమాకి కలిసి రానున్నాయి. కమర్షియల్ అంశాలే కాకుండా తగినంత వినోదాన్ని కలిగి ఉండే సినిమాకి ఇది సరైన విడుదలని భావిస్తున్నారు.

## విక్రమ్ నట విశ్వరూపం



విక్రమ్ నట విశ్వరూపంవిక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్'. దర్శకుడు పా రంజిత్ దర్శకత్వంలో స్టూడియో గ్రీన్, జియో స్టూడియోస్ బ్యానర్స్ పై ప్రొడ్యూసర్ కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. బుధవారం విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బర్త్ డే విషెస్ చెటబుతూ ఈ సినిమా నుంచి స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు పా. రంజిత్ మాట్లాడుతూ, 'ఈ సినిమాను చరిత్రలో జరిగిన కొన్ని యదార్థ ఘటనల నేపథ్యంతో తెరకెక్కిస్తున్నాం. ఆ అడ్వెంచర్ స్టోరీని రూపొందించడంలో హీరో విక్రమ్‌తో పాటు మూవీ టీమ్ నాకు ఎంతో సపోర్ట్ చేసింది. ప్రముఖ ప్రొడక్షన్ కంపెనీ జియో స్టూడియోస్ ఈ సినిమా కోసం స్టూడియో గ్రీన్‌తో చేతులు కలపడం సంతోషంగా ఉంది. జియో స్టూడియోస్ రాకతో మా సినిమా గ్లోబల్ ఆడియెన్స్‌కు మరింతగా రీచ్ అవుతుందని ఆశిస్తున్నాం. హీరో విక్రమ్ ఈ సినిమా కోసం ఎంతగా కష్టపడ్డారో ఈ గ్లింప్స్ మీకు చూపిస్తుంది' అని అన్నారు. ఈ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమాని త్వరలోనే అన్ని భారతీయ భాషల్లో వరల్డ్ వైడ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు.

## అల్లు అర్జున్ సినిమాలో నటించే అవకాశం వచ్చింది..



నటుడు విశాల్ తన కొత్త చిత్రం 'రత్నం' ప్రచారంలో బిజీగా ఉన్నారు. తెలుగు యూట్యూబ్ ఛానెళ్లకు వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజా సినిమా కబుర్లతోపాటు గతంలో తాను వదులుకున్న పలు అవకాశాలను గుర్తు చేసుకున్నారు. అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన 'వరుడు'లో నటించే అవకాశం వచ్చిందని, మనసు అంగీకరించకపోవడంతో దాన్ని వదులుకున్నానని తెలిపారు. విజయ్ హీరోగా దర్శకుడు లోకేశ్ కనగరాజ్ రూపొందించిన 'లియో'లోనూ ఓ కీలక పాత్రలో నటించే ఛాన్స్ వచ్చిందని, డేట్స్ సర్దుబాటుకాక పోవడంతో దాన్ని తిరస్కరించినట్లు చెప్పారు. విశాల్ 'నో' చెప్పిన ఆ క్యారెక్టర్లలో ఆర్య (వరుడు), అర్జున్ (లియో) నటించారు. ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్ జెయింట్ సంస్థతో నెలకొన్న వివాదంపై మరో ఇంటర్వ్యూలో విశాల్ స్పందించారు. ఆ సంస్థకు చెందిన ఒక వ్యక్తితో పెద్ద గొడవ జరిగిందన్నారు. "నేను నటించిన 'ఎనిమి' (2021) రిలీజ్ సమయంలో ఓ సంఘటన చోటుచేసుకుంది. అది ఉదయనిధి స్టాలిన్ దృష్టికి వెళ్లిందో లేదో నాకు తెలియదు. రెడ్ జెయింట్‌లో ఉన్న ఒక వ్యక్తితో పెద్ద గొడవ జరిగింది. ఒకరు కష్టపడి తెరకెక్కించిన చిత్రాన్ని వాయిదా వేసుకోమని అడిగే హక్కు మరొకరికి లేదు. ఎందుకంటే, సినిమా ఏ ఒక్కరి సొత్తు కాదు. 'తమిళ సినిమా నా చేతుల్లోనే ఉంది' అని చెప్పిన చాలామంది కనుమరుగయ్యారు. నా నిర్మాత కోసం నేను ముందు నిలబడ్డా. 'ఒక చిత్రాన్ని తీర్చిదిద్దడానికి రక్తాన్ని ధారపోస్తుంటే.. ఏసీ రూమ్‌లో కూర్చొనే మీరు దాన్ని వాయిదా వేయమని కోరడం న్యాయం కాదు. అసలు అలా అడిగే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? ఇండస్ట్రీని ఏమైనా లీజుకు తీసుకున్నారా?' అని ప్రశ్నించా" అని పేర్కొన్నారు.

## వరుణ్ ఫొటోపై సమంత కామెంట్..?



యాక్టింగ్ నుంచి చిన్న విరామం తీసుకుని గత కొన్ని రోజులుగా ఆరోగ్యంపై ఫోకస్ పెట్టారు నటి సమంత. ఈమేరకు ఆమె తరచూ ఇన్‌స్టా వేదికగా నెటిజన్లకు ఆరోగ్య, స్ఫూర్తిదాయక సూత్రాలు చెబుతున్న విషయం తెలిసిందే.ఇన్‌స్టాలో ఎంతో యాక్టివ్‌గా ఉండే ఆమె తాజాగా బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ ఫొటోపై ప్రత్యేకంగా స్పందించారు. లేటెస్ట్ ఫొటోషూట్‌కు సంబంధించిన ఓ ఫొటోని ఆయన షేర్ చేయగా.. 'ఎవరు ఈ టీనేజర్?' అని కామెంట్ చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. "సమంత.. అతను ఎవరో నాక్కూడా తెలియదు. కానీ, సమ్మర్‌లో రానున్న ఓ వెబ్‌సిరీస్ కోసం (సమంతను ఉద్దేశించి) ఈ అందమైన అమ్మాయితో వర్క్ చేయనున్నాడని మాత్రమే నాకు తెలుసు" అని సరదాగా బదులిచ్చారు. 'ఖుషి' తర్వాత సమంత నటిస్తోన్న ప్రాజెక్ట్ 'సిటడెల్'. బాలీవుడ్ దర్శకులు రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్నారు. సమంత (%ఖుఝిఖత్‌ష్ఖు%)కు జోడీగా నటుడు వరుణ్ ధావన్ కనిపించనున్నారు. స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ సిరీస్ కోసం వీరిద్దరూ ఎంతో శ్రమిస్తున్నారు. యాక్షన్ సీక్వెల్స్‌లకు సంబంధించి శిక్షణ తీసుకుంటున్నారు. హాలీవుడ్‌లో ప్రియాంక నటించిన 'సిటడెల్' చిత్రాన్నే రాజ్ అండ్ డీకే రీమేక్ చేస్తున్నారంటూ జరిగిన ప్రచారంపై గతంలో సామ్ స్పందించారు. అందులో నిజం లేదన్నారు. 'సిటడెల్' అన్ని దేశ భాషల్లోనూ తెరకెక్కుతోందని ఇండియన్ వెర్షన్‌లో తాము నటిస్తున్నామని అన్నారు.



# క్రీడలు



## గుజరాత్‌ను చిత్తుగా ఓడించిన ఢిల్లీ..!



ఈ రోజు రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐ పీ ఎల్) లో భాగంగా గుజరాత్ టైటాన్స్ మరియు ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో భాగంగా మొదట గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ చేసింది.ఈ జట్టు మొదట బ్యాటింగ్ చేసి కేవలం 17.3 ఓవర్లు ముగిసే సరికి కేవలం 89 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. ఇలా చాలా దారుణమైన ఆట తీరుతో అత్యంత తక్కువ స్కోరును సాధించిన ఈ జట్టు కేవలం ఢిల్లీ క్యాపిటల్స్ ముందు 90 పరుగుల టార్గెట్ ను మాత్రమే ఉంచగలిగింది. ఇక దానితో అత్యల్ప టార్గెట్ తో బ్యాటింగ్ ను మొదలు పెట్టిన ఢిల్లీ క్యాపిటల్స్ మొదటి నుండే అద్భుతమైన ఆట తీరును కనబరిచింది. అందులో భాగంగా కేవలం 8.5 ఓవర్లు ముగిసే సరికి నాలుగు వికెట్ల నష్టానికి 92 పరుగులను చేసి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక ఈ రోజు మ్యాచ్ విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ రన్ రేట్ అద్భుతంగా పెరిగింది. ఇక ఇప్పటివరకు ఢిల్లీ క్యాపిటల్ జట్టు ఆరు మ్యాచ్ లను ఆడగా 3 మ్యాచ్ లలో మాత్రమే గెలుపొంది ఆరు పాయింట్ లతో పాయింట్ల పట్టికలో ఆరవ స్థానంలో కొనసాగుతుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు ఇప్పటి వరకు ఏడు మ్యాచ్ లను ఆడి అందులో మూడింటిలో గెలుపొంది పాయింట్ల పట్టికలో ఏడవ స్థానంలో ఉంది. ఇకపోతే ఇప్పటివ రకు గుజరాత్ టైటాన్స్ జట్టు (ఐ పి ఎల్) హిస్టరీ లోనే ఎప్పుడు కూడా 100 కంటే తక్కువ పరుగులు చేయలేదు. ఈ జట్టు చేసిన అతి తక్కువ పరుగులు ఈ రోజు ఇన్నింగ్స్ వే. ఇలా ఈ రోజు ఆట తీరుతో ఈ జట్టు ఓ చెత్త రికార్డును తమ ఖాతాలో వేసుకుంది.

## నరైన్ అరుదైన రికార్డు..
## శ్రేయస్ అయ్యర్‌కు రూ.12 లక్షల జరిమానా




ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఏప్రిల్ 16న కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ చివరి బంతికి విజయం సాధించింది. జోస్ బట్లర్ (107 నాటౌట్‌బీ 60 బంతుల్లో 9ఐ4, 6ఐ6) చెలరేగడంతో రాజస్థాన్ 2 వికెట్ల తేడాతో కోల్‌కతాను ఓడించింది. సునీల్ నరైన్ (109బీ 56 బంతుల్లో 13ఐ4, 6ఐ6) విధ్వంసకర శతకంతో మొదట కోల్‌కతా 6 వికెట్లకు 223 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని సంజు సేన 8 వికెట్లు కోల్పోయి ఇన్నింగ్స్ ఆఖరు బంతిని ఛేదించి ఈ సీజన్‌లో ఆరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో సునీల్ నరైన్ చేసిన శతకం వృథా అయినా అతడు ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. ఐపీఎల్ చరిత్రలో సెంచరీ బాదడంతోపాటు హ్యాట్రిక్ వికెట్ల ఘనత అందుకున్న మూడో క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. రోహిత్ శర్మ, షేన్ వాట్సన్ మాత్రమే ఇదివరకు ఈ రికార్డు నెలకొల్పారు. ఈ విండీస్ మాంత్రికుడు 2013లో పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో డేవిడ్ హస్సీ, గుర్‌కీత్ సింగ్, అజామ్ మహమూద్‌ను వరుస బంతుల్లో ఔట్ చేసి హ్యాట్రిక్ సాధించాడు. ఐపీఎల్ ఆరంభంలో కొన్ని సీజన్ల పాటు రోహిత్ శర్మ డెక్కన్ ఛార్జర్స్ హైదరాబాద్ తరఫున ఆడాడు. 2009లో ఆ జట్టు తరఫున ముంబయిపై హ్యాట్రిక్ సాధించాడు. అభిషేక్ నాయర్, హర్భజన్ సింగ్, జేపీ డుమినిలను పెవిలియన్‌కు పంపి ఈ ఫీట్ అందుకున్నాడు. కొన్నాళ్లకు ముంబయి జట్టుకు మారిన రోహిత్ శర్మ 2012లో కోల్‌కతాపై సెంచరీ చేశాడు. ఐపీఎల్ 17 సీజన్‌లో ఇటీవల చెన్నైపై అతడు మూడంకెల స్కోరు అందుకుని రెండో సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

## ధోనితో పోటీ పడ్డ అతన్ని..
## వరల్డ్ కప్ లోకి ఎంపిక చేయాలి



ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులందరూ కూడా జూన్ నెలలో ప్రారంభం కాబోయే టి20 వరల్డ్ కప్ టోర్నీ కోసం ఎంతలా ఎదురుచూస్తూ ఉన్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.అయితే వెస్టిండీస్ యుఎస్ వేదికలలో ఈ పొట్టి ప్రపంచ కప్ జరగబోతుంది. కాగా గత ఏడాది ఇండియా వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో ఫైనల్ వరకు ఒక్క ఓటమి లేకుండా దూసుకుపోయిన టీమ్ ఇండియా.. ఫైనల్ లో మాత్రం ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయి అభిమానులను నిరాశపరిచింది. అయితే ఇక ఇప్పుడు టి20 వరల్డ్ కప్ లో మాత్రం ఇలాంటి తప్పులు చేయకుండా టైటిల్ గెలిచి విశ్వ విజేతగా నిలవాలని పట్టుదలతో ఉంది. ఈ క్రమంలోనే అత్యుత్తమ జట్టుతో బరిలోకి దిగేందుకు రెడీ అవుతుంది. కాగా ప్రస్తుతం ఇండియాలో ఐపీఎల్ జరుగుతుండగా.. ఇక ఈ టోర్నీలో బాగా రాణించిన ఆటగాళ్లకు వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ క్రమంలోనే టీమ్ ఇండియా నుంచి ఎంతోమంది యువ ఆటగాళ్లు సీనియర్లు కూడా మంచి ప్రదర్శన చేస్తున్నారు. దీంతో ప్రపంచ కప్ లో ఎవరిని జట్టులోకి ఎంపిక చేస్తారో అనే విషయంపై చర్చ జరుగుతుంది. అయితే ఇక భారత సీనియర్ ప్లేయర్ దినేష్ కార్తీక్ మరోసారి %%20వరల్డ్ కప్ లోకి వచ్చేలాగే కనిపిస్తూ ఉన్నాడు. ఎందుకంటే మొన్నటికి మొన్న ముంబై ఇండియన్స్ పై ఇక ఇటీవల సన్ రైజర్స్ పై మెరుపు ఇన్నింగ్స్ లతో ఆకట్టుకున్నాడు. అద్భుతమైన షాట్లతో ప్రేక్షకులను ఫిదా చేశాడు. బెంగళూరు టీం ఓడిపోయిన దినేష్ కార్తీక్ మాత్రం తన బ్యాటింగ్ తో ప్రేక్షకుల మనసు గెలుచుకున్నాడు.

## ఒలింపిక్స్‌లో రష్యా అథ్లెట్లు ఉంటారా?



మరో వంద రోజుల్లోనే పారిస్ ఒలింపిక్స్ ఆరంభమవుతాయి. జులై 26న ప్రారంభోత్సవ వేడుకలు జరుగుతాయి. ఒలింపిక్స్ కోసం దేశాలన్నీ సిద్ధమవుతున్న తరుణంలో రష్యా ఈ మెగా క్రీడల్లో పాల్గొనడంపై సందిగ్ధత నెలకొంది. ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా రష్యా, దాని మిత్ర దేశం బెలారస్‌పై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. టీమ్ విభాగాల్లో ఈ దేశాలు పాల్గొనకుండా ఐఓసీ నిషేధం విధించింది. ఇక వ్యక్తిగత క్రీడాంశాల్లో ఈ రెండు దేశాల అథ్లెట్లు తమ జాతీయ జెండాలను ప్రదర్శించకుండా కేవలం తటస్థ అథ్లెట్లుగానే పోటీపడాల్సి ఉంటుంది. ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన రష్యా, బెలారస్ అథ్లెట్లలో ఎవరైనా యుద్ధానికి అనుకూలంగా ఉంటే పోటీపడకుండా వాళ్లపై ఐఓసీ వేటు వేస్తుంది. ఈ క్రీడల ఆరంభోత్సవ వేడుకలకూ వీళ్లకు ప్రవేశం లేదు. ఈ ఒలింపిక్స్‌కు 36 నుంచి 54 మంది రష్యా అథ్లెట్లు అర్హత సాధిస్తారని భావిస్తున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తీసుకునే నిర్ణయంపైనే వీళ్లు పోటీలో పాల్గొనడం ఆధారపడి ఉంది. ఐఓసీ పక్షపాత ధోరణిని ప్రశ్నించిన పుతిన్.. రష్యా అథ్లెట్లు పారిస్‌కు వెళ్లాలా? వద్దా? అనే విషయంలో సూచనలు పంపించాల్సిందిగా రష్యా ఒలింపిక్ కమిటీ (ఆర్‌ఓసీ), ఆ దేశ క్రీడా మంత్రిత్వ శాఖను ఆదేశించారు. ఆర్‌ఓసీ అధ్యక్షుడు స్టానిస్లేవ్ ఏమో.. తమ నిర్ణయాలపై ఐఓసీ పునరాలోచించాలని, క్రీడల్లో రష్యాను ఒంటరి చేసే ప్రయత్నాలను మానుకోవాలన్నాడు. క్రీడా మంత్రి ఓలెగ్ మాత్రం ఒలింపిక్స్‌ను రష్యా బహిష్కరించకూడదని తెలిపారు. డోపింగ్ వేటు కారణంగా గత రెండు ఒలింపిక్స్‌లోనూ జాతీయ చిహ్నాలు లేకుండానే రష్యా అథ్లెట్లు పోటీపడ్డారు.

## పేస్‌కు గుజరాత్ దాసోహం



ఢిల్లీ పేసర్ల ధాటికి గుజరాత్ జెయింట్ జట్టు దాసోహమైంది. ముఖేష్ కుమార్, ఇషాంత్ శర్మ, స్టబ్స్ ధాటికి గుజరాత్ జట్టు కేవలం 89పరుగులకే కుప్పకూలింది. ఆ లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 8.5ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించి ఈ సీజన్‌లో మూడో విజయాన్ని సొంతం చేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు ఆరంభం నుంచే ఢిల్లీ బౌలర్లు కట్టడి చేశారు. రషీద్ ఖాన్ (31) మాత్రమే జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. కానీ అప్పటికే జట్టు మొత్తం విఫలం కావడంతో 89 పరుగుల వద్దనే గుజరాత్ ఆగిపోయింది. దీంతో 90 పరుగుల అత్యల్ప టార్గెట్‌తో బరిలోకి దిగిన ఢిల్లీ బ్యాటర్లు మధ్యలో తడబడినప్పటికీ 8.5 ఓవర్లలోనే అవలీలగానే టార్గెట్‌ను ఛేదించారు. గుజరాత్ ఇన్నింగ్స్‌లో రెండో ఓవర్‌లోనే ఓపెనర్ శుభ్‌మన్ గిల్(8) ఔటవ్వగా.. నాలుగో ఓవర్‌లో ఐదో బంతికి మరో ఓపెనర్ వృద్ధిమాన్ సాహా(2) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఐదో ఓవర్‌లో మొదటి బంతికి సాయి సుదర్శన్(12) రనౌటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన డేవిడ్ మిల్లర్(2) కూడా రిషబ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. తొమ్మిదో ఓవర్‌లో అభినవ్ మనోహర్(8), షారుక్ ఖాన్(0)ను రిషబ్ పంత్ స్టంపౌట్ చేశాడు. 12వ ఓవర్‌లో రెండో బంతికి రాహుల్ తెవాటియా (10) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. 15వ ఓవర్‌లో చివరి బంతికి మోహిత్ శర్మ (2).. సుమిత్‌కు క్యాచ్ ఇచ్చాడు. 18వ ఓవర్‌లో మొదటి బంతికే రషీద్ ఖాన్ (31) పంత్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నూర్ అహ్మద్, స్పెన్సర్ జాన్సన్ వెంటవెంటనే పెవిలియన్‌కు చేరారు. ఫలితంగా 17.3 ఓవర్ల వద్ద 89 పరుగులకే గుజరాత్ ఆలౌట్ అయ్యింది. అత్యల్ప టార్గెట్‌ను ఛేదించేందుకు క్రీజులోకి ముందుగా వచ్చిన జెక్ ఫ్రేజర్(20) దూకుడుగా ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టాడు. అతనికి పృథ్వీ షా(7) తోడయ్యాడు. కానీ జెక్ ఫ్రేజర్ దూకుడుకు స్పెన్సర్ జాన్సన్ చెక్ పెట్టాడు. ఫ్రేజర్ ఔటయిన కాసేపటికే పథ్వీ షా కూడా పెవిలియన్‌కు పంపించారు. ఆ తర్వాత కాసేపటికే గుజరాత్ బౌలర్లు అభిషేక్ పొరెల్(15), షై హోప్(19) వికెట్లను తీసి ఢిల్లీని టెన్షన్ పెట్టాలని అనుకున్నారు. కానీ రిషబ్ పంత్(16), సుమిత్ కుమార్(9) నిలకడగా ఆడుతూ టార్గెట్‌ను ఛేదించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రిషబ్ పంత్‌కు లభించింది.

## విరోచిత సెంచరీతో..
## బట్లర్ దిగ్గజాల రికార్డులు మడత పెట్టాడు..



కోల్ కతా తో మంగళవారం రాత్రి జరిగిన మ్యాచ్లో ఆరు కీలక వికెట్లు పోగొట్టుకున్నప్పటికీ.. విపరీతమైన ఒత్తిడి ఉన్నప్పటికీ.. ఆరు ఓవర్లలో 96 పరుగులు చేసి రాజస్థాన్ జట్టుకు చిరస్మరణ విజయాన్ని అందించాడు జోస్ బట్లర్.పనిలో పనిగా సెంచరీ కూడా చేసి నాట్ అవుట్ గా నిలిచాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పురస్కారం దక్కించుకున్నాడు. అక్కడితోనే బట్లర్ విజయప్రస్థానం ముగిసిపోలేదు. ఎన్నో రికార్డులను అతడు మడత పెట్టాడు. దిగ్గజాల రికార్డులు బ్రేక్ చేశాడు. భీకరమైన ఫామ్ లో ఉన్న అతడు.. ఈ సీజన్లో మరిన్ని సెంచరీలు సాధించడం ఖాయమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసాధ్యం అనుకున్న లక్ష్యాన్ని సుసాధ్యం చేసిన అతడి బ్యాటింగ్ స్టైల్ ను కొనియాడుతున్నారు. ఈ సీజన్లో ఇప్పటికే బట్లర్ సెంచరీ పూర్తి చేశాడు. మంగళవారం రాత్రి కోల్ కతా జట్టు పై ఊహించని విధంగా సెంచరీ చేసి సరికొత్త రికార్డు సృష్టించాడు. ఒంటి చేత్తో రాజస్థాన్ జట్టుకు విజయాన్ని అందించాడు. ఇక్కడితోనే బట్లర్ సెంచరీ ప్రస్థానం ఆగిపోలేదు. మంగళవారం రాత్రి బట్లర్ చేసిన కోల్ కతా పై సెంచరీ ద్వారా ఇప్పటికే గేల్ రికార్డు బద్దలు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సెంచరీలు సాధించిన రెండవ ఆటగాడిగా ఘనత లిఖించాడు. గేల్ ఐపీఎల్ లో ఆరు సెంచరీలు చేశాడు. మంగళవారం రాత్రి కోల్ కతా జట్టు పై చేసిన సెంచరీతో బట్లర్ గేల్ రికార్డు బ్రేక్ చేశాడు. బట్లర్ ఈ సీజన్లో రెండు సెంచరీలు సాధించాడు.

## ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి

### పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజాబలం) ఖమ్మం ఎన్నికల వ్యయ పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి, శంకర నంద్ మిశ్రాలు అన్నారు. గురువారం వ్యయ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించు కుని నూతన కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ %ഥ% మీడియా మానిటరింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల్లో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిఘాకు ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ టీములని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిఘా బృందాలకు సిసి కెమెరాలు, జిపిఎస్ ట్యాగ్ సిస్టం అమర్చి, కంట్రోల్ రూం లో ఏర్పాటు చెందిన స్క్రీన్ల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. సి-విజిల్, 1950 టోల్ ఫ్రీ ఫిర్యాదులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం నాటికి సి-విజిల్ ద్వారా 38 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ ద్వారా 64 ఫిర్యాదులు రాగా పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. మీడియా సర్టిఫికేషన్ %ഥ% మీడియా మానిటరింగ్ కమిటీ ద్వారా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారంపై పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రచార ఖర్చును అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా పరిగణిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు ఈ సందర్భంగా నగరపాలక కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీ రేట్ కన్నా అధికంగా వసూలు చేస్తున్న వైన్ షాపులు

### విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా


### క్వార్టర్,బీరు ఇరవై అధికం మద్యం విక్రయాలు

### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ

### ఎన్నికల సంఘం స్పందించాలి



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. మంచి తరుణం మించిన దొరకదు అన్నట్లుగా వైన్స్ నిర్వాహకులు దూకుడు పెంచారు. సిండికే ట్గా మారి ఎన్నికల కోడ్ నియమావళిని భేఖా తరు చేస్తూ అక్రమంగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. మద్యం ప్రియుల జేబు లకు చిల్లులు వేస్తూ వైన్స్ నిర్వాహకులు అంది న కాడికి దోచుకుంటున్నారు. ఈ అక్రమ మద్యం సరఫరాను అరికట్టాల్సిన ప్రోహిభిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు కళ్లు ఉండి చూడలేకపోవడంతో మద్యం మాఫియా దందా మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది నేలకొండపల్లి మండలంలో గత ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం వైన్ షాపులను మంజూరు చేసింది కొన్ని షాపుల్లో మాత్రమే కౌంటర్లు తెరిచి విక్రయాలు జరుపుతూ మిగిలి కౌంటర్లలో మద్యాన్ని బెల్ట్ షాపులకు విక్రయిస్తూ అక్రమంగా కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో క్వార్టర్, బీరు పై ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధర కంటే 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ అన్ని రకాల మద్యాన్ని బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు వైన్ షాపుల వద్దకు వచ్చే మద్యం ప్రియులకి కోరిన మద్యం ఇవ్వకుండా మొండి చెయ్యి చూపిస్తున్నారు. ఒకవేళ కోరిన మద్యం కావాలంటే బెల్ట్ షాపులను ఆశ్రయించాల్సిందే. ఈ బెల్ట్ షాపుల్లో కోరిన మద్యం కోసం అధికంగా 40 రూపాయలు చెల్లించాల్సిందే. మద్యం వ్యాపారులు,బెల్ట్ షాపు నిర్వాహకులతో కుమ్మక్కై నెలసరి మామూళ్లు వసూలు చేస్తూ ఎక్సైజ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడల ని స్థితిలో ఉన్నారని ఆయా గ్రామాల ప్రజలుఆరోపిస్తున్నారు



బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు..!

గ్రామాల్లో ఏగల్లిలో చూసిన బెల్ట్ షాపులు బార్ లను తలపించేలా దర్శన మిస్తున్నాయి గుడి,బడి,ప్రభుత్వ కార్యాలయం అనే తేడా. లేకుండా రాత్రింబవళ్ళు బెల్ట్ షాపులు జోరుగా నడుస్తున్నాయి. ఈ బెల్ట్ షాపుల్లో పాఠశాలకి వెళ్ళే మైనర్ లకి కూడా మద్యం విక్రయాలు జరుపుతున్నారు సుప్రీం కోర్టు ఉత్తర్వులను తుంగలో తొక్కి రాష్ట్రీయ రహదారి వెంబడి వైన్స్, బెల్ట్ షాపులను ఏర్పాటు చేసిన కూడా ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దమ్మాయి గూడెంలో వైన్స్ నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘించి రహదారి సమీపంలో వైన్ షాపులను నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. సామాన్యుల పై అజమాయిషీ జమాయిషీ చేసే ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులను కట్టడి చేయలేకపోవడం ఏమటనే ప్రశ్న ప్రజల్లో ఉత్పన్నమవుతుంది.

ఎక్సైజ్ శాఖ పేరుతో ప్రయివేట్ వ్యక్తుల బెదిరింపులు

మద్యం వ్యాపారుల వద్ద పనిచేస్తున్న కొందరు ప్రయివేట్ వ్యక్తులు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పేరుతో గ్రామాల్లోని పలు దుకాణాల వద్దకు వెళ్లి బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఏకంగా ఇండ్లలో దూరి సోదాలు నిర్వహిస్తున్నారు. మహిళలతో దురుసుగా ప్రవర్తిస్తూ దొరికన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని దౌర్జన్యం చేస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు చేయాల్సి న పనులను ప్రయివేట్ వ్యక్తులు చేస్తుంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటి కైనా రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్, ఎన్ని కల అధికారి స్పందించి సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుని బెల్ట్ షాపులని అరికట్టా లని పలు ప్రజా సంఘాల నాయకులు, మహిళలు కోరుతున్నారు.

## రేవంత్ చాలా తెలివివంతుడు

నల్గోండ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు మొగుడు అంటే.. రేవంత్ రెడ్డి అని కుండబద్దలు కొట్టారు . భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. కెసిఆర్ తో డబ్బులు ఖర్చు పెట్టించి కేసీఆర్ను కూడగొట్టే దమ్మున్న నాయకుడు రేవంత్ అన్నారు. ఒకే ఒరలో రెండు కత్తులు ఉండనట్లుగా.. కోమటిరెడ్డి బ్రదర్స్ ను ఒకే పార్లమెంటు బాధ్యతలు అప్పజెప్పకుండా.. ఒకరికి సికింద్రాబాద్ పార్లమెంటు బాధ్యతలు.. నాకు భువనగిరి ఇన్చార్జి ఇచ్చారని అన్నారు. రేవంత్ చాలా తెలివిగల వాడని.. తన శిష్యుడికి బోనగిరి టికెట్ ఇప్పించడమే కాకుండా.. నన్ను ఇన్చార్జిగా నియమించి.. పంతం నెగ్గించుకున్నారని ఆయన చమత్కరించారు..

## 20 మంది ఎమ్మెల్యేలు టచ్ లోఉన్నారు

హైదరాబాద్,తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై కీలక వ్యాఖ్యలు చేశారు. తనతో ఇరవై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అసవరం లేదన్నారు. అయితే మోదీ ప్రభుత్వాన్ని పడగొట్టుకుండా ఉంటారా అని ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు. ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు.బీఆర్ఎస్ కు 111 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు ప్రయత్నించారన్నారు. తాము దొరకబట్టుకున్నామని అందుకే మోదీ కక్ష కట్టారని కేసీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసేందుకు పోలీసుల్ని పంపామని .. అందుకే అమిత్ షా, మోదీ కక్ష కట్టి.. కవితను అరెస్టు చేయించారన్నారు. లిక్కర్ కేసు ఉత్తదేనని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళంలో పడుతుందని జోస్యం చెప్పారు. భవిష్యత్ మనదేనని పార్టీ నేతలకు కేసీఆర్ భరోసా ఇచ్చినట్లుగా తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. రైతు సమస్యలు అజెండాగా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలి. రైతు సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం ఉధృతం చేయాలి. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో లక్ష పోస్టుకార్డులు రాయాలి. రైతుల కల్లాల కాడికి వెళ్లి రూ. 500 బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీయాలి. ప్రభుత్వ హామీలను కాంగ్రెస్ పార్టీకి గుర్తు చేయాలి. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. దాన్ని అనుకూలంగా మలుచుకోవాలి అని కేసీఆర్ సూచించారు.బస్సు యాత్రం చేద్దాం.. జనం నుంచి మంచి స్పందన వస్తోందని కేసీఆర్ తెలిపారు. ఈ నెల 22 నుంచి రోడ్డు షోలు నిర్వహిస్తామన్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని రెండు, మూడు అసెంబ్లీ ఏరియాల్లో రోడ్‌షోలు ఉంటాయన్నారు. రోజుకు రెండు, మూడు రోడ్‌షోలు ఉంటాయన్నారు. ఉదయం సమయంలో రైతుల వద్దకు వెళ్లాలని నిర్ణయించారు. సాయంత్రం వేళ రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్స్ నిర్వహించనున్నారు. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ సెంటర్లలో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

## తండ్రి విజయం తథ్యం... కుమార్తె కైవల్య.

ఆత్మకూరునెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె కైవల్య రెడ్డి తండ్రి విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి పాదయాత్రను చేపట్టారు. ఆమె తనదైన శైలిలో యువతీ యువకులతో మాటలు కలుపుతూ తన తండ్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గంలో అందరికీ వైద్యం అందుబాటులో ఉండాలని వంద పడకల ఆసుపత్రిని నిర్వహించారని ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు కాకుండా కడప పామూరు ప్రాంతాల ప్రజలకు నేడు మెరుగైన వైద్యం అందుతుందంటే అది ఆనం రామనారాయణరెడ్డి కృషి అని అంతేగాక ఆత్మకూరు పంచాయతీని మున్సిపల్ హోదాను అలాగే ఆర్డీవో హోదాను కల్పించింది తన తండ్రిని విద్యను అందరికీ అందుబాటులోకి తేవడానికి ప్రతి మండల కేంద్రంలో ఐటిఐ గురుకుల పాఠశాలను ఆత్మకూరు పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాలలను స్థాపించారని, తన తండ్రి హయాంలోనే మున్సిపల్ కార్యాలయము, ఆర్డిఓ కార్యాలయము, ఖజానా కార్యాలయము గెస్ట్ హౌస్, స్టేడియంపి లు 90 శాతం తన తండ్రి హయాంలో పూర్తి అయితే పది సంవత్సరాల కాలంలో వాటిని ఓపెనింగ్ చేసుకోలేక పోయారంటే వీరి అభివృద్ధి ఏమనుకోవాలో ప్రజలే నిర్ణయిస్తారని వీటితోపాటు నెల్లూరు బ్యారేజీ , సంఘం బ్యారేజీ అపరపాలెం పెన్నా పై వంతెన, ఉప్పలపాడు వద్ద పెన్నా నదిపై వంతెన, బొగ్గేరుపై బ్రిడ్జి లు , ఆత్మకూరు పట్టణ ప్రజలు దాహార్తి తీర్చడానికి సోమశిల జలాశయం నుండి ఫిల్టర్ వాటర్ ను అందిస్తున్నారని ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత ఉందని ఆత్మకూరు సమగ్ర అభివృద్ధి జరగాలంటే ఒక్క ఆనంతో సాధ్యమని ప్రజలు నేరుగా పలకరిస్తున్నారని తన తండ్రి విజయం తద్యమని మెజారిటీ ఎంత వస్తదో చూడాలని తెలిపారు. తన తండ్రి విజయం కోసం తను కష్టపడుతున్నానని ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు ఏమి అవసరమో వారి పలకరింపులు అర్థమవుతుందని ఆత్మకూరు ప్రజలకు కావలసిన అభివృద్ధిని తన తండ్రి ద్వారా చేయించడానికి నేను కృషి చేస్తానని ఆత్మకూరు అభివృద్ధిలో తను భాగస్వామ్యం అవుతానని తెలిపారు. రేపు జరగనున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరులో ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి అయిన తన తండ్రికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీ చేకూర్చాలని ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

## ఐదు కోట్ల రూపాయలు విలువచేసే బంగారం వెండి నగలు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన బద్వేలు రూరల్ పోలీస్ సిఐ విక్రమ సింహా



బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపవరం మండలం బద్వేలు నెల్లూరు జాతీయ రహదారి పి పి కుంట చెక్పోస్ట్ వద్ద గురువారం ఐదు కోట్ల రూపాయల విలువచేసే బంగారం వెండి నగలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ విక్రమ సింహా తెలిపారు గురువారం ఉదయం పీ పీ కుంట చెక్ పోస్ట్ వద్దా సాధారణ ఎన్నికల సందర్భంగా వాహనముల ను తనిఖీ చేస్తుండగా సీక్వెల్ గ్లోబల్ ప్రీసియస్ లాజిస్టిక్స్ అను కంపనీ కి చెందిన బొలెరో వాహనమును నిలిపి తనిఖీ చేయగా అందులో బంగారు మరియు వెండి వస్తువులను సుమారు 29 కేజీ లను కనుగొనడం జరిగింది...సాధారణ ఎన్నికల సందర్భంగా అధిక



మొత్తం లో బంగారు మరియు వెండి ఆభరణాలను ట్రాన్స్పోర్ట్ చేస్తున్న కారణంగా ను మరియు సమర్పించిన బిల్స్ మరియు ఇతర పత్రాలు సరైనవి అవునా కాదా అని నిర్ధారించకొని తదుపరి చర్య గురించి ఆభరణాలను అన్నిటినీ ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో సీజ్ చేసి ఆదాయ పన్ను జిఎస్టి అధికారులకు స్వాధీనపరిచినట్లు సీఐ తెలిపారు తనిఖీల్లో బద్వేలు రూరల్ ఎస్సై రవికుమార్ హెడ్ కానిస్టేబుల్ యాదవ్ కానిస్టేబుల్ సిద్ధారెడ్డి వ్యవసాయ అధికారి కరీం హెచ్ సి లక్ష్మీనారాయణ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు

## నేడు నామినేషన్ వేయనున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

### పత్తికొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి భారీ ర్యాలీ

### × భారీగా తరలిరావాలని పిలుపునిచ్చిన మండల కన్వీనర్ జిట్టా నాగేష్, సచివాలయ కన్వీనర్ హనుమంతు.

తుగ్గలి పత్తికొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కంగాటి శ్రీదేవి శుక్రవారం రోజున నామినేషన్ వేయుచున్నట్లు మండల కన్వీనర్ జిట్టా నాగేష్, మండల సచివాలయాల కన్వీనర్ శభాష్ పురం హనుమంతు లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు గురువారం రోజున విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి వైయస్సార్సీపి నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి నామినేషన్ వేస్తారని వారు తెలియజేశారు.కావున పత్తికొండలో జరగబోయే నామినేషన్ కార్యక్రమానికి మండల పరిధిలోని గల వైఎస్సార్సీపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,చెరుకులపాడు నారాయణ రెడ్డి అభిమానులు,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ జిట్టా నాగేష్,మండల సచివాలయాల కన్వీనర్ శభాష్ పురం హనుమంతు లు తెలియజేశారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలి

### రాష్ట్ర సరిహద్దుల మీదుగా ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు

### రాత్రి 11 గంటల లోపు దుకాణాలు మూసివేయాలి

### బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు

### ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే హిస్టరీ షీట్లపై నిరంతరం నిఘా

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజాబలం) ఖమ్మం ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు వీలుగా జిల్లాలో మోహరించిన కేంద్ర పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా అంతరాష్ట్ర సరిహద్దులో పటిష్టమైన చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించే అన్ని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, జిల్లాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని, నగరం నుంచి వెళ్తున్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి, సంబంధిత అధికారులకు అప్పగిస్తారని తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే



తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. జిల్లాలో 15 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 %ఇ%7 గట్టి నిఘా ఉంచామని తెలిపారు. తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.రాత్రి 10:30 నుండి 11 గంటల లోపు ఖచ్చితంగా వ్యాపార, వాణిజ్య దుకాణాలు, అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, పబ్లిక్ న్యూసెన్స్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం పుట్టినరోజు పేరుతో నడి




రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి న్యూసెన్స్ చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించేవారిపై కేసులు నమోదు చేయాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు ఆదేశించామని తెలిపారు పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ రాత్రివేళలో వీధుల్లో సంచరించడం, ఇతర వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు దిగడం, ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే హిస్టరీ షీట్లపై నిరంతరం నిఘా పెట్టాలని ఆదేశించారు.

## ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

### జిల్లాలోని 1 పార్లమెంట్ నియోజకవర్గం , 7 అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ

### కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

తిరుపతి,సార్వత్రిక ఎన్నికలు -2024 ప్రక్రియలో నోటిఫికేషన్ నేడు ఏప్రిల్ 18న విడుదల చేయడం జరిగిందనీ, నామినేషన్ల స్వీకరణ నేటి నుండి ప్రారంభమైందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ప్రారంభనీ లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి కృష్ణ కాంత్ పటేల్ తో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా నామినేషన్ల పర్వం ఈరోజు నుంచి మొదలైందని ఈనెల 25వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన పబ్లిక్ నోటీస్ ఫారం - 1 ను జారీ చేశారు. నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని నియోజకవర్గాల ఆర్వోలు ఏర్పాట్లను పూర్తి చేసి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు స్థానాలకు పోటి చేసే అభ్యర్థులు కలెక్టరేట్ నందు, అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల ప్రధాన కేంద్రాల్లో నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్లను దాఖలు చేయవచ్చని తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో నలుగురిని మాత్రమే ఆర్ఓ కార్యాలయం వరకు అనుమతి ఇస్తారని, మిగిలిన వారిని 100 మీటర్ల అవతల నిలిపివేస్తారని అన్నారు. అభ్యర్థితో మొత్తం మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థులు పార్లమెంటుకు రూ.25,000, ఎస్సీ అభ్యర్థి అయితే రూ.12,500, అసెంబ్లీకి రూ.10,000 , ఎస్సీ అభ్యర్థి అయితే రూ.5000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ఎన్నికల కమిషన్ సూచించిన నియమ నిబంధనల మేరకు నామినేషన్లను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని, ప్రభుత్వ సెలవు దినములలో నామినేషన్ల స్వీకరణ ఉండదని తెలిపారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్లను 26వ తేదీ స్క్రూటీని జరుగుతుందని, 29వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు సమయం ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియ అనంతరం అభ్యర్థుల జాబితా డిక్లేర్ చేసి సి.ఈ.ఓ కార్యాలయానికి అప్రూవల్ కొరకు పంపడం జరుగుతుందని అన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుందని, ఈ నామినేషన్ ల ప్రక్రియను పూర్తిగా రికార్డు చేసేందుకు నామినేషన్లను స్వీకరించే గదిలో, అభ్యర్థులు ప్రవేశించే ద్వారాల వద్దా సిసి కెమేరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మోడల్ కోడ్ అమల్లో భాగంగా అభ్యర్థుల ఊరేగింపులను, నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమాలను సైతం వీడియో రికార్డింగ్ చేస్తారన్నారు. అభ్యర్థులు నామినేషన్ దరఖాస్తు చేసినప్పటి నుండి వారు చేసే ఖర్చును వారి వ్యక్తిగత ఖాతాకు నమోదు చేయడం జరుగుతుందని, పత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్తలను సైతం అభ్యర్థి ఖాతాలో లెక్కించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ తేదీ కి 48 గం. ముందు ప్రింట్ మీడియాలో ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు. ప్రింట్ మీడియా లో ప్రకటనలను పబ్లిషర్ పేరు చిరునామా వివరాలు ఉండాలని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, కేబుల్ టివి నందు ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలిపారు.పోటీలో ఉన్న అభ్యర్థులు తమపై క్రిమినల్ కేసులు పెండింగ్లో ఉన్నట్లయితే లేదా అభ్యర్థి దోషిగా నిర్ధారించబడిన కేసుల గురించి డిక్లరేషన్ను ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 18 నుండి 22 వరకు గడువు ఉందని వీరికి ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. దీనిపై ప్రత్యేకంగా పత్రిక ప్రకటన ఇస్తామని తెలిపారు. పోలింగ్ కు హాజరయ్యే ఓటర్లకు పోలింగ్ కేంద్రాల్లో పీడబ్ల్యూడి ఓటర్లకు, వృద్ధులకు వీల్ చైర్, త్రాగునీరు, షామియాన, మరుగుదొడ్లు తదితర కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఈ మీడియా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు .

## తిరుపతి, సత్యవేడు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాల అభ్యర్థుల ఎక్స్పెండిచర్ పర్యవేక్షణ అధికారులతో సమీక్ష

### వ్యయ పరిశీలకులు వి.జి. శేషాద్రి

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్18 సార్వత్రిక ఎన్నికలు 2024 నేపథ్యంలో ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికల బరిలో పాల్గొనే అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను సంబంధిత అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ అకౌంటింగ్ టీం లు సక్రమంగా రికార్డు నిర్వహణ చేయాలని వ్యయ పరిశీలకులు వి.జీ శేషాద్రి పేర్కొన్నారు.

గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికల బరిలో పాల్గొనే అభ్యర్థుల ఎన్నికల వ్యయాలను సంబంధిత అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీం లు సక్రమంగా రికార్డు నిర్వహించాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తాను పర్యటించి రికార్డులను పరిశీలిస్తానని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ చరణ్ రుద్రరాజు ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి నేటి వరకు ఎక్స్పెండిచర్ మరియు అకౌంటింగ్ టీములు చేపట్టిన కార్యక్రమాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గ అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీములు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు




ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రేపటి నుంచి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నందున అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. నామినేషన్లు వేసే ప్రతీ అభ్యర్థి నుంచి ఐదు చొప్పున ఫోటో కాపీలను తీసుకోవాలని తెలిపారు. ఈ ఫోటో కాపీ లలో ఎటువంటి రాజకీయ,మత ఇతరత్రా గుర్తులు, చిహ్నాలు ఉండరాదని ఆదేశించారు. రేపటి నుంచి స్టాటిక్ సర్వే లైన్స్ టీంలను, ఎక్సపండిచర్ టీం లను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ కార్డులలో పేరు, చిరునామా మార్పు కోసమై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన వారందరికీ పోస్టల్ బ్యాలెట్లు, హెూం ఓటింగ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లకు సంబంధించిన ఎపిక్ నెంబర్లు నమోదు కానీ డేటాను జిల్లాల వారీగా సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన రిపోర్టులను సమయానికి పంపాలని అన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ కి సంబంధించిన అన్ని సూచనలను బోర్డు రూపంలో ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియాలో పుకార్లు వ్యాపించకుండా నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని వీడియో సమావేశ హాలు నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నిర్మల్, బైంసా, ఉట్నూర్ ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, జీవక్ రెడ్డిలు, డిఆర్ఓ భుజంగ్ రావ్, ఈడీఎం నదీమ్, ఎన్నికల సూపర్ ఇండెంట్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్ కళాశాల ప్రవేశం కొరకు ప్రతిపాదనల స్వీకరణ

### జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 : 2024-2025 విద్య సంవత్సరానికి గాను అర్హత గల ఎస్.సి, ఎస్.టి,బీ.సి, మైనార్టీ,దివ్యాంగ ప్రతిభ కలిగిన విద్యార్థునీ, విద్యార్థులకు కార్పొరేట్ కాషారులల్లో ఇంటర్మీడియట్, ఎంసెట్ ఉచిత విద్యను అందించేందుకు జిల్లాలోని అర్హత గల ప్రవేట్ కళాశాలల, నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని, జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఉనసంచారకులు పోటు రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల ప్రవేట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్స్, తమ కళాశాల సంబంధిచత అనుమతి ధ్రువీకరణ పత్రం, సదుపాయాలు,బిల్డింగ్ ప్లాన్, అగ్రి మాపక భద్రత, గత 5 సంవత్సరాల ఉత్తీర్ణత శాతం వివరాణలు, కళాశాలలోని నిర్మించబడుతున్న,వివిధ కోర్సుల వివరాలు, అన్ని ప్రాథమిక సౌకర్యాలతో తగినంత మంచి నివాస వసతి గృహాల పత్రాలు జత పరిచి ఈ నెల 27వ తేదీలోగా ఈ-పాస్ లో దరఖాస్తు చేసుకొని,జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయం లో దరఖాస్తు ప్రతి,ధృపత్రాలు సమర్పించాలని తెలిపారు.ఆసక్తి అర్షత గల ప్రవేట్ జూనియర్ కళాశాలలు ఈ ఆకాశాన్ని సద్వియోగం చేసుకోని తెలిపారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న 3 టిప్పర్లు సీజ్




మనోహరాబాద్, ఏప్రిల్ 18 ( ప్రజాబలం న్యూస్ ) :- మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో అక్రమ మట్టి రవాణా చేస్తున్న మూడు టిప్పర్ లు సీజ్. మండలంలో బుధవారం అర్ధ రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి కొడుతున్న మూడు టిప్పర్ లను మనోహరాబాద్ శివారులో పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ మట్టి రవాణా చేసినట్లయితే చట్ట పరంగా చర్యలు తీసుకొని సీజ్ చేయడం జరుతుందని మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి

## బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు నామినేషన్ దాఖలు.

## మద్దతుగా బయలుదేరిన తూప్రాన్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు.



తూప్రాన్, ఏప్రిల్ 18 ( ప్రజాబలం న్యూస్ ) :-మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ తూప్రాన్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్ తో బిజెపి మండల నాయకత్వం బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు నామినేషన్ కు భారీగా తూప్రాన్ మున్సిపల్ నాయకులు మరియు కార్యకర్తలు మెదక్ బయల్దేరి వెళ్ళినారు. మెదక్ లోని ప్రధాన కార్యాలయంలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. బిజెపి నాయకులు కార్యకర్తలు ఆయనకు నామినేషన్ సమయంలో బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు.

## లోక్ సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

## జిల్లా పాలనాధికారి,కలెక్టర్ బదావత్ సంతోష్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 : లోక్ సభ నియోజకవర్గం ఎన్నికలలో భాగంగా ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల నుండి నామినేషన్ స్వీకరణ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగిందని జిల్లా పాలనాధికారి కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రకారం రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజవర్గ లకు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా 002 పెద్దపల్లి (ఎస్ సి) పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి) 003-బెల్లంపల్లి 004 మంచిర్యాల శాసనసభ నియోజకవర్గంలోని ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ నెల 25వ తేదీ వరకు ప్రభుత్వం సెలవులు ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయం పెద్దపల్లి లోని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ / పెద్దపల్లి సహాయక రిటర్నింగ్ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి- పెద్దపల్లి లకు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల తమ నామినేషన్ సమర్పించవచ్చని, నామినేషన్ ఫార్ములాను నిర్దేశిత పని వీళ్ళ యందు పొందవచ్చుని తెలిపాడు.ఈ నెల 26 వ తేదీ ఉదయం 11: 00 గంటల నుండి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ - పెద్దపల్లి నందు నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, అభ్యర్థిత్వము ఉపసంహరించుకోను నోటీసులను అభ్యర్థి స్వయంగా కానీ, ప్రతిపాదకులచే కాని, ఎన్నికల ఏజెంట్ కానీ అభ్యర్థి చేత రాత పూర్వకంగా ఈ నెల 29 వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటలలో గల అంద చేయవచ్చని తెలిపారు. తుది జాబితా అనంతరం మే 13 వ తేదీ న కూలింగ్ నియమించడం జరుగుతుందని, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ మే 13 వ తేదీ ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలోని 002 చెన్నూర్ (ఎస్ సి)లో 227,003-బెల్లంపల్లి (ఎస్ సి) లో 227 ,004- మంచిర్యాల లోని 288 మొత్తం గా 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, దివ్యాంగులు, వయోవృద్ధులు,గర్భిణీలకు కొరకు ర్యాంపు దిల్ చైర్ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున ప్రభుత్వంచే జారి చేయబడిన గుర్తింపు కార్డుతో ఏదైనా ఉపయోగించుకొని ఓటర్ వేయవచ్చని తెలిపారు.

## ఆపతి కాలం లో సాగు నీరు అందించి ఆదుకున్న

## అపర భగీరథుడు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

### మంచిర్యాల నియోజకవర్గ రైతాంగం





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 : ఎల్లంపల్లి ప్రాజెక్టులో కనిష్ట స్థయికి నీటి మట్టం పడిపోయిన గానీ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ తీసుకుని ఎండిపోతున్న వరి పంటను గూడెం లిఫ్ట్ ద్వారా సాగు నీరు అందించి నియోజక వర్గ రైతాంగం ను ఆదుకున్న అపర భగీరథుడు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అని మంచిర్యాల నియోజక వర్గ రైతాంగం అన్నారు.గురువారం నాడు కడెం కాలువ 30 వ డిస్ట్రిబ్యూటర్ వద్ద సాగు నీటి కాలువలో దిగి ప్రేమ్ సాగర్ రావు చిత్రపటానికి జల అభిషేకం చేశారు.ప్రేమ్ సాగర్ రావు జిందాబాద్ కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ మమ్ములను ఆదుకున్న ఆపత్ బందవుడు ప్రేమ్ సాగర్ రావు.అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ జి పి ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి ఎపిటీసీ ముత్యాల శ్రీనివాస్,నాయకులు మహేందర్,దండేపల్లి, మండలంలోని మామిడిపల్లి, గ్రామంలో నాయకులు వివిధ గ్రామాల ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరప్రధాత షిర్డి సాయి మందిర్ వారి ఆధ్వర్యంలో 50 రోజుల పాటు

## మజ్జిగ వితరణ కార్యక్రమం

### ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజాబలం) ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర వచ్చి పోయే బాటసారల కోసం మజ్జిగ స్టాల్ ను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుమారుడు నిఖిల్ చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం వచ్చిన అతిథిని ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు వారి సతీమణి సామ్రాజ లక్ష్మి మరియు కమిటీ సభ్యులు అందరూ కలిసి శాలువతో సత్కరించి బాబా ప్రతిభను బహుకరించారు . నేటి నుండి 50 రోజులపాటు కొనసాగుతుందని పేర్కొన్నారు ప్రతిరోజు 1200 మందికి మజ్జిగ వితరణ జరుగుతుందని అన్నారు ఈ రోజు దాతలు వేములపల్లి వెంకటేశ్వరరావు - సామ్రాజ లక్ష్మి

## నేడుబీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

## నామినేషన్ దాఖలు

### రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జీ ర్యాలీని

### జయప్రదం చేయండి: బీజేపీ నేతల పిలుపు



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 18 (ప్రజాబలం) ఖమ్మం భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నామినేషన్ ను పురస్కరించుకుని శుక్రవారం నాడు (ఏప్రిల్ 19న) ఖమ్మం పట్టణాని కి వస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ర్యాలీకి అధిక సంఖ్య లో హాజరైజయప్రదం చేయాలని పార్టీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు మోడీ జీని మూడో సారి ప్రధానిగా చేయాలని ఉవ్విళ్ళూరుతున్న ప్రజల ఆకాంక్షకు తగినట్లు ర్యాలీ కోసం భారీ ఏర్పాటుచేసినట్టు పార్టీ అభ్యర్థి వినోద్ రావు ఖమ్మంలో తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఉదయం నామినేషన్ ప్రక్రియ ఉంటుందని, సాయంత్రం 2.30 నుంచి జరిగే ర్యాలీలో పాల్గొందుకు రాజ్ నాథ్ ప్రత్యేక ఛాపర్ లో ఖమ్మం వస్తున్నారని తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియం దగ్గర ప్రారంభమయ్యే ర్యాలీ టూ టౌన్ పోలీస్ స్టేషన్, జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ మీదుగా పెవిలియన్ గ్రౌండ్ కు చేరుకుంటుందని చెప్పారు. ఇందుకోసం రెండు వేల మందితో కళాబృందాలు పాల్గొంటాయని చెప్పారు. జడ్ పీ సెంటర్, మయూరి సెంటర్ లలో రాజ్ నాథ్ సింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని వెల్లడించారు రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల బీజేపీ కో-ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్ మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ ప్రభారీ శ్రీకాంత్, కన్వీనర్ నంబూరి రామ లింగేశ్వర రావు, పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ గారు, భద్రాద్రి-కొత్తగూడెం అధ్యక్షులు రంగా కిరణ్ గారు తదితరులుపాల్గొంటున్నారని తెలిపారు ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నిన్నటి వరకూ తన పర్యటనలు పూర్తయ్యాయని, ప్రజలు బీజేపీకి విస్పష్టంగా నీరాజనం పలుకుతున్నారని వినోద్ రావు చెప్పారు. గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం నరేంద్ర మోడీ గారు మాత్రమే అధినేతగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఆయన ప్రధానమంత్రి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెరిగిన దేశ ప్రతిష్ట, అయిదు వందల సంవత్సరాలనుండి పరిష్కారం కానీ అయోధ్య రామమందిరం నిర్మాణం, ఇతర అన్ని విషయాలను ప్రజలందరూ పరిగణనలోకి తీసుకుని ఒక నిచ్చితాభిప్రాయానికి వచ్చారని అయన తెలిపారు. దేశం రామ రాజ్యంగా ఉండాలన్న , అభివృద్ధిలో ఇంకా ముందుకు సాగాలన్న రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గారి సారధ్యంలోని బీజేపీ కి ఓటు వేయాలని ఖమ్మం ప్రజలు నిర్ణయించుకున్నారని అన్నారు ఈ సారి ఖమ్మంలో కమల వికాసం ఖాయమని ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ చెప్పారు. విద్యావంతుడు, స్వచ్ఛమైన చరిత్ర గలిగిన వినోద్ రావు గారి ప్రజాదరణ రోజురోజుకూ పెరిగిందని అన్నారు. రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ- కాంగ్రెస్ కు ఓటువేస్తే వృధా అవుతుందని చెప్పారు. పదేళ్ల పాలనలో బీ ఆర్ ఎస్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తే, ఇచ్చిన హామీలు తప్పి ప్రజలను కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసిందని అయన అన్నారు పట్టణ నాలుగో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, వీరెల్లి లక్ష్మయ్య, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, బోళ్ల బిక్షపతి పాల్గొన్నారు

## ఎన్నికల ఖర్చుల పరిశీలకులను కలిసిన

## జిల్లా పాలనాధికారి,కలెక్టర్ బదావత్ సంతోష్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో 002 - పెద్దపల్లి (ఎస్.సి) పార్లమెంటు నియోజకవర్గానికి ఎన్నికల ఖర్చుల పరిశీలకులుగా నియమించబడిన సమీర్ నైరంతర ఐ.డి.ఎ.ఎస్ గురువారం పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఎస్.టి.పి.సి లో గల జ్యోతి అతిధి గృహానికి వచ్చినందున జిల్లా పాలనాధికారి కలెక్టర్ బదావత్ సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేసి స్వాగతం ఫలితాలు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజవర్గ పరిధిలో జరుగునున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ప్రచారంలో భాగంగా చేయునున్న ఖర్చుల వివరములను పర్యవేక్షిస్తారని తెలిపారు.

## బాయ్ కాడీ వెంకటేశ్ ఆధ్వర్యంలో హనుమాన్ మాలధరణ స్వాములకు

## భక్తితో అన్న ప్రసాదం.



మెదక్ తూప్రాన్ ప్రజాబలం న్యూస్ :- మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు వీరాంజనేయ స్వామి దీక్ష మాల ధరించి బాయ్ కాడి వెంకటేష్ , భక్తితో పూజలు నిర్వహిస్తూ తన నూతన స్వగృహంలో పండితుల సమక్షంలో హనుమంతుడికి పూజలు నిర్వహించి వీరాంజనేయ స్వామి హనుమాన్ దీక్ష స్వాములకు ఘనంగా మహా అన్నదాన ప్రసాదం నిర్వహించిన వెంకటేష్ కుటుంబ సభ్యులు.

ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com